

శ్రీ పిఠాపురము రాజాగారగు
శ్రీరాజా రావు వేంకటకుమార మహీపతి సూర్యారావు
బహద్దరుగారు.



శ్రీ

విజయేంద్రవిజయము.



అదిపూడి సోమనాథరాయ

ప్రణీతము.

మొదటికూర్పు 500.

కాకినాడ:

సుజనరంజనీముద్రాక్షరశాల.

1911.

Price 12 Annas.

విన్నపము.

అభినవాంధ్రభోజుఁడనందగు శ్రీ పిఠాపురము రాజాగారు నూతనముగా నీసంవత్సరమునుండి యేర్పాటుఁజేసిన యాంధ్రప్రబంధపరీక్షకుఁ బంపునిమిత్తము మిక్కిలి యుత్సాహముతో నీ ప్రబంధమును రచించితిని. నాగృహకృత్యములయందుఁ గొన్ని యనివార్యములు తటస్థించినందున ఆగస్టు 5 వ తేదిని బ్రారంభించి యీ ప్రబంధమును 26 వ తేది రాత్రి 8 ఘంటలకు ముగింపఁగలిగితిని. కాని నియమితదినమునకంటె నొకదిన మాలస్యమైనందున నాయీ ప్రబంధమునకు నాపరీక్షలోఁ జేరు సౌభాగ్యము గలిగినదికాదు. కాఁబట్టి దీనిని నేను స్వతంత్రించి ముద్రింపించితిని. ఏలాగైననేమి శ్రీరాజాగారి ప్రకటనయే నాకీప్రబంధమును రచించుటకుఁ బ్రోత్సాహమును గల్గించినది గనుక నేనెంతయు శ్రీవారికిఁ గృతజ్ఞుఁడనై యున్నాఁడను. దీనిం జదువువారు దీనియందలి గుణములనుమాత్రము గ్రహియించి దోషంబులను బరిత్యజింతురుగాక!

ఇట్లు విన్నవించు
సజ్జనసేవకుఁడు
ఆ. సోమనాథరావు.

పిఠాపురము
1-9-11



శ్రీ

విజయేంద్రవిజయము.

ప్రథమాశ్వాసము.

శ్రీ కరుణా సుధారసముఁ • జిత్తసరోజమరంద ధారగా
శోకనివారకైకపరి • శుద్ధ ప్రసిద్ధ మహౌషధంబుగా
శ్రీకరధర్మసారముగ • శ్రీపురుషార్థ కథీష్టసృష్టిగా
లోకమున న్వ్యాపించినతి • లోకవిభూ! పతిభూ! మహాప్రభూ! 1

చ. అనికరుణా సముద్రమగు • నప్పరమేశ్వరుఁ బట్టభద్రుఁగా
నొనరిచి మానసంబునను • నుంచు[illegible] [illegible]బునన్
ఘనకవితా సుధాలహరి • [illegible]
గనదురు వేగవంతమున • ఖండము[illegible]. 2

ఉ. అందఱుఁ బ్రీతితోఁ జదివి • [illegible]
సుందర కావ్యరత్నముల • [illegible] వాసించినట్టి వా
రందఱి పాద[illegible] • [illegible]
నందముతోఁ బఠింపనా[illegible] • నవ్య[illegible]. 3

ఉ. నీతిఁగ[illegible] • [illegible]
శ్రీతిని గౌరవింతునని • [illegible]
నాత్రితమున [illegible] • [illegible]
చేతమున [illegible] • [illegible]. 4

తే. ఇట్టుపరమేశుకరుణచేఁ • గృతిరచించి
యాంధ్రలోకంబునకునెల్ల • నర్పమిత్తుఁ
డనఁగ నొప్పారుసూర్యరా • యావనీంద్రు
కొల్వుమదిలోనఁగల్పించు • కొనిముదమున. 5

సీ. శ్రీమంగమాంబాశ • చీగర్భకలశర
త్నాకరజనితము • క్తాఫలంబ
రావుగంగాధర • రామరాట్వేంద్రి
పావనదివ్యత • పఃఫలంబ
చిన్నమాంబాసతీ • చిరసముపార్జిత
వరపరమేశసే • వాఫలంబ
పద్మనాయకవంశ • పారిజాతోత్పన్న
శ్రితజనావనసుర • చిరఫలంబ
యమలభక్తిప్రపూతధ • ర్మఫలంబ
గానజనస్తూయమానస • ద్గుణకదంబ
దీనసంతాపశమనమ • హానదంబ
సూర్యరాయా! పిఠాపురీ • శుభఫలంబ. 6

తే. నీకుఁగరుణాసుధాబ్ధి శ్రీ • లోకవిభుఁడు
సర్వశుభములనిడఁగ నా • శీర్వదించి
వింతఁగొల్చెదు విజయేంద్రు • విమలచరిత
వినుతువినుమయ్య విమలవి • వేకవిభవ. 7

క. అనుచు నృపతిపతిసంబో
ధనమున్గావించి పరమ • తాత్పర్యముతోఁ
వినయముదళ కొత్తంగా
వినిపించినయచ్చరిత్ర • విధమెట్లన్నఁ. 8

కథాప్రారంభము.

సీ. శ్వేతకిరీటమై ♦ చెన్నారుచున్నదాని
శీర్షభాగమ్మున ♦ శీతనగము
ఆణిముత్తెమ్ముల ♦ హారమైయున్నదాని
కంఠాననొప్పుగం ♦ గాభవాని
కమనీయతరమైన ♦ కాంచియైయున్నదాని
కటిఁగ్రాలు వింధ్యన ♦ గంపుఁజాలు
చిత్రచేలంబయి ♦ చెల్వొందు దేనిపై
సర్వసస్యాఢ్యయౌ ♦ సారభూమి
దేనికాలూనుపీఠమై ♦ తేజరిల్లు
సింహళంబనుదీవి ద ♦ క్షిణమునందు
వీచికలదేని నిరువంక ♦ వీచువార్ధి
యద్ది భూమండలికిరాణి ♦ యార్యభూమి. 9

క. ఇందుఁగల రాజచంద్రుల
నందఱ బవరాననోర్చి ♦ యార్జించినయా
నందమున మగధ నేలెను
మందారాఖ్యుండు కీర్తి ♦ మందారుండై. 10

తే. ప్రజలపాలికి స్వర్గమై ♦ పరఁగునట్టి
పాటలీపుత్ర మనియెడు ♦ పట్టణంబు
దనకుఁ దగు రాజధానిగాఁ ♦ దనరుచుండ
రహిం వహించెను మహిని నీ ♦ రాజరాజు. 11

చ. అతులపరాక్రమాది సుగు ♦ ణావళి కెంతయు మెచ్చి సాళ్వ
పతిసుత సర్వమంగళ వి ♦ వాహవిధిన్ వరియించె నానృపున్

బతి సతు లిద్దఱుం గలసి ♦ పాయనిమైత్రి మెలంగుచుండ దం
పతు లన నిట్టు లుండవలె ♦ బాపురే యంచువచించి రందఱున్.

ఉ. అంతఁ గృపావతంసుఁ డగు ♦ నప్పరమేశుఁడు వారినెంతయున్
సంతసమందుఁ దేల్చ నాక ♦ చక్రిని కూఁతు నొసంగ దాని ని
తింతనరాని ప్రేమమున ♦ నిర్వురుఁ బెంచుచునుండి రంతలోఁ
గాంతకు సర్వమంగళకుఁ ♦ గల్గెను దీరనిరోగ మక్కటా! 13

తే. అంతకంతకు వ్యాధిదా ♦ నతిశయించి
రాజయక్ష్మగ మాఱిన ♦ రమణి యపుడు
మరణ మాసన్న మగుటను ♦ మది నెఱింగి
చెంతఁ బాయకయుండెడు ♦ కాంతుఁ జూచి. 14

ఉ. కన్నుల నీరునించి కర ♦ కంజములన్మొకుళించి భక్తితో
నన్నుఁ గృతార్థఁ జేసితిరి ♦ నాథ భవచ్చరణాబ్జసేవ నా
కెన్నఁడు గల్గు నింక నని ♦ యేడ్వఁ దొడంగిన భర్త యాత్మఁ దా
నెన్నఁగరాని శోకమున ♦ నెంతయుఁ గుందుచు వ్రాలె నేలపైన్.

ఆ. అంత నచట నున్న ♦ యమ్మహాకాంతుని
చెల్లెలైన భద్ర ♦ చెంతఁ జేరి
వదినె యేమొ చెప్ప ♦ వలెనని యున్నది
వినుము తెమ్మనంగ ♦ విభుఁడు లేచి. 16

క. పలుకవె మద్హృదయేశ్వరి
పలుకవె నాప్రాణమేనిఁ ♦ బడఁతీ యిత్తున్
బలుకవె నీకడ పలుకులు
చిలుకాడతో వినెద నిదిగో ♦ నిర్మలచరితా. 17

తే. అనుచుఁ గన్నీరు రాల్చెడు ♦ నవనివిభునిఁ
జూచి పొడిసెట నున్నట్టి ♦ సుతను జూపి

నాకుమాఱుగ దీనిని ♦ నాథ నీవు
భద్రియనుగూడి పెంచఁగా ♦ వలయుఁజుండు. 18

తే. అనుచు నిల్గుడ్లునెచి యీ ♦ యతివ మిన్న
యసువులఁ దొరంగిపోయిన ♦ యంత నుండి
భద్రిమందారు లిరువుర ♦ బ్బాలఁ గూర్మి
నరయుచుండిరి హర్షల ♦ తాఖ్య నొసఁగి. 19

క. మఱుపెండ్లి యాడఁగోరక
ధరణీపతి తనదు పత్ని ♦ ధర్మగుణములన్
నిరతముఁ దలఁచుచు బాలిక
నరయుచుఁ గాలమ్ము పుచ్చె ♦ నష్టక్రియలన్. 20

క. అన్యోన్యము వరియించిన
ధన్యాత్ముల ప్రేమఁ దెలుపఁ ♦ దరమె యొవరికిన్
మాన్యులు నాగ జగమ్మున
వన్యమృగమ్ములకుఁ బోల్ప ♦ వలయు నితరులన్. 21

తే. తనకు మూఁడవ మాసానఁ ♦ దల్లిపోవ
రేయుఁ బవలును ప్రేమతోఁ ♦ బాయకుండఁ
దండ్రియును మేనయత్తయుఁ ♦ దన్నుఁ బెంప
వర్షములు నిండెఁ బండ్రెండు ♦ హర్షలతకు. 22

ఉ. భద్రసమస్తసద్గుణ సు ♦ భద్రయు రూపవిలాససంపదన్
భద్రయు భద్రజీవనసు ♦ భద్రయు జ్యోతిష వైద్య గాన సా
ముద్రిక శిల్పవిద్యల స ♦ ముద్రయు నై పరిపూర్ణ యౌవనం
బద్రిసమాన ధైర్యము స ♦ మంచితభక్తియుఁ దాల్చి పొల్చుచు

క. అనుపమ సద్గుణగరిమన్
దనకుం బతియగుట కొప్పు • ధర్మవినోదున్
జనవినుత సత్యవాదున్
మనమున వరియించె నంగ • మానవనాథున్. 24

చ. అతఁడు విరోధితండముల • నాహవరంగమునం దెదుర్చుచో
శితతర సాయకం బొకటి • శీర్షము నాటినఁ దత్క్షణంబునన్
నుతులు సెలంగ స్వర్గపురి • నూతనవైభవలక్ష్మిఁ జేకొనన్
ధృతమతి నేగె జీవకళ • దేహము దప్పి ధరిత్రి వ్రాలఁగాన్. 25

ఉ. అంతట భద్ర నాతనికి • నాత్మసమర్పణఁ జేసి వైద్యమున్
సాంతముగాఁ బఠించి తన • యాయువునెల్లఁ బరోపకారమం
దెంతయుఁ బ్రీతితో నునిచి • యీశ్వరుఁ గొల్చుచునుండె భక్తితో
నింతటి బ్రహ్మచారిణి మ • ఱెందును లేదనియార్యులెన్నఁగాన్.

తే. మనము నొకరికి నొసఁగిన • వెనుక దానిఁ
గొనక యీశ్వరుఁ గొల్చు స • ద్గుణగరిష్ఠు
లెంతయును ధన్యు లవ్వార • లెల్లరకును
నిరుపమాదర్శ మూర్తులై • నెగడుచుంద్రు. 27

తే. బ్రహ్మచర్యంబునం దిట్లు • భద్ర దవిలి
హర్షలతకును సుగుణమ్ము • లనుదినమ్ము
విద్యతోఁబాటు కఱపుచు • హృద్యరీతి
నన్నయింట వసించెఁ బ్ర • సన్నమతిని. 28

ఉ. అంతఁ గళింగభూపుఁడు స • మంచిత కీర్తికలాపుఁ డాసతిన్
గాంతగఁ గైకొనందలఁచి • కామితమున్ మగధావనీరమా
కాంతున కేకతమ్మునఁ బ్ర • కాశముఁజేసి యథార్థసత్ప్రతిన్
స్వాంతమునం బ్రహృష్టుఁడయి • చయ్యన నేగెను స్వీయభూమికిన్.

శా. మందారుండట భద్రిరాఁబనిచితా ◆ మన్నించి మత్సోదరీ
సౌందర్యప్రతిభావిశేషములచే ◆ శౌర్యప్రభావంబుచే
మందారప్రతిమాన కీర్తియుతుఁడా ◆ మాన్యుండు నీహస్తమా
నందంబొప్పఁగఁ బట్టఁగోరెవినుమా ◆ నామాటఁ బాటింపుమా. 30

తే. సోదరీమణి నేఁడెల్ల ◆ మేదినీంద్రుఁ
బరిణయంబయి సుస్థాయిం ◆ వరము నందుఁ
బరమ సౌభాగ్యవతివయి ◆ ప్రజ్వరిల్లి
కులమునకుఁ గీర్తిఁ దెమ్మన్న ◆ పలుకు వినుము. 31

తే. పెద్దకాలంబు నీవిట్లు ◆ పెండ్లిలేక
యున్న దూషించుచుందురీ ◆ యుర్విజనులు
నిందలకుఁ బాలుగాకుమ ◆ నింద్యచరిత
కోరి వరియింపు మేఁదెల్పు ◆ వీరవరుని. 32

తే. పెద్దవాఁడను నామాటఁ ◆ జెడ చెవినిడి
యాగ్రహము గల్గఁజేయకు ◆ మమ్మ వినుము
హితులు నాకంటెనెవ్వరైన ◆ నీకుఁగలరె
భద్రనిర్నిద్ర సుగుణస ◆ ముద్రయనిన. 33

తే. భద్రయదివిని మదిభగ ◆ వంతుఁదలఁచి
ధర్మమార్గాను వర్తిని ◆ ధన్యచరిత
గాన నసమానధైర్యంబు ◆ ప్రాణి వలికెఁ
బలుకులను శాంతి వినయము ◆ లొలుకుచుండ. 34

తే. అన్న నామది వలచిన ◆ యట్టివరుఁడు
నాదుజీవనయాత్రకు ◆ నవ్యమైన
దీపముగఁదనసుగుణక ◆ లాపమొసఁగి
స్వర్గమున వెల్గుచున్నాఁడు ◆ భానుపగిది.

తే. కానసే బ్రహ్మచర్యంబు ♦ పూనివిమల
కార్యములచేత లోకోప ♦ కారములను
జలుపుచుండుదు భగవంతు ♦ స్వాంతమందు
నిలిపినిరతంబు నిదినాదు ♦ నిర్ణయంబు. 36

తే. అనినఁ జుఱచుఱఁజూచుచు ♦ నవనివిభుఁడు
కోపవేగమ్ముచే శాంతిఁ ♦ గోలుపోయి
మద్యపానంబు సేసిన ♦ మత్తువోలె
మాటతడఁబడ నిట్లని ♦ మాఱుపలికె. 37

తే. క్రొత్త యాచారములఁ బురి ♦ కొల్పియిట్లు
కులముఁ జెఱచుచునాకు వ్యా ♦ కులమొసంగు
పనులుసేయక యొకమంచి ♦ వరునిఁగాంచి
యిహపరమ్ముల గడియింపు ♦ మింకనైన. 38

తే. అనుచుఁ గటకటఁబడిరొదు ♦ నన్నుఁజూచి
మది విషాదాగ్నిలోఁబడి ♦ మండుచుండఁ
గంటఁ దడిపెట్టియగ్రజు ♦ కాళ్లనాని
మెల్లఁగాలేచి యిట్లను ♦ మెలఁతమిన్న. 39

తే. గార్గి మొదలగువారలీ ♦ ఖండమందు
బ్రహ్మచర్యంబుచేఁ గీర్తిఁ ♦ బడయలేదె
క్రొత్తయే యిదిమనయార్య ♦ కులమునందుఁ
బూత చారిత్రలను గన్న ♦ భూమియందు. 40

తే. ఏక పత్నీవ్రతంబెట్టు ♦ లీ వొనర్తు
వట్టులేక పతివ్రతం ♦ బాచరింతు
ధర్మమందఱ కొకట్లై ♦ తనరుఁగాక
వేరువేరుగనుండునే ♦ విమలచరిత. 41

తే. అనుచుఁ దురపిల్లు చెలియలి ♦ కనులు దుడిచి
చిత్త మొకయింత జాలిచే ♦ మెత్తవడిన
మెల్లఁగా నిట్టు లనియెను ♦ మేదనీశుఁ
డమ్మ కూర్చుండు మనుచుఁ బీ ♦ ఠమ్ముఁ జూపి. 42

తే. ఎవఁడు నీభర్త నీపెండ్లి ♦ యెపుడుజరగె
నందఱును జూడ నేఁ ♦ బెండ్లి ♦ యాడినట్లు
నీవు నాడితివే చెప్పు ♦ నిర్మలాత్మ
యన్న నన్నకు నిట్లనె ♦ నతివమిన్న. 43

తే. అంగనాథుని వలచితి ♦ నంత నతఁడు
గాంచె స్వర్గంబు యుద్ధరం ♦ గంబునందు
నతని వరియించినప్పుడే ♦ యంతరాత్మ
పెండ్లిచేసెను వేరిఁకఁ ♦ బెండ్లి యేల. 44

ఆ. సర్వసాక్షియెదుటఁ ♦ జలిపినదది మేలొ
ధరణిజనుల యెదుటి ♦ తంతు మేలొ
నీవె చెప్పుమన్న ♦ నిర్ణయ మొనరించి
హస్తకంకణమున ♦ కద్దమేల. 45

తే. అనుడు భూపతిచెల్లెలి ♦ నట్టై చూచి
యంగనాథుఁడు నినుఁ బెండ్లి ♦ యాడినాఁడె
యెచటఁ జూచినఁ బెండ్లికి ♦ నిరువురందు
రొక్కరికె పెండ్లి జరగునే ♦ యొకర్తైన. 46

తే. అనిన భద్రి యెలుంగెత్తి ♦ యన్నకనియె
నతఁడు వరియించెనో లేదొ ♦ యతని కెఱుక
నే వరించిన దెంతయు ♦ నిక్కువంబు
తెలియు మిఁక నా ప్రతిజ్ఞను ♦ దీర్చి విడుతు. 47

మ. అనినన్ గోపముచేత మండిపడుచున్ • హాదుష్ట నీకిచ్చుటన్
జనవేనిచ్చుట నింత చేటుగలిగెన్ • సన్న్యాసముల్ దాల్చి వే
నినుం జండాగ్నినిం గాల్చివైచి దెసలన్ • నీభస్మముల్ జల్లెదన్
జను నాముందట నిల్వఁబోకుము నిమే• షంబున్ గులోన్మూలినీ. 48

చ. అనుచుఁ గఠోరభాషణము • లాడెడు నన్నకు సేవగించి త
త్క్షణమున లోనికిం జని వి • చారమునం బడి భద్రి యుండఁగా
దినకరుఁ డోర్వలేక తన • తేజము మాసి విషణ్ణమూర్తి యై
చనియె ననంగఁ దా మునిఁగె • సర్వము చీఁకటిలో మునుంగఁగాన్.

ఉ. అప్పుడు భద్రి యొంటరిగ • నప్పరమేశుని గూర్చి యీశ్వరా!
చెప్పరమైన కష్టమున • దేవ మునింగితి నీవె తెప్పవై
తప్పక నన్నుఁ గావవలెఁ • దప్పిన నెవ్వరు గాచువారు నా
కెప్పుడు నీవె యూఁతవని • యెంచితి నీశరణంబుఁ జొచ్చితిన్.

క. ఈరాజు నాసహోదరుఁ
డేరాజును జేరఁబోదు • నీశ్వర నిన్నే
ఈరాజుగఁ దలఁచుచు నన్
ధారాళంబైన మదిని • దయ సేవఁ జేతున్. 51

తే. అనుచు భగవంతుఁ బ్రార్థింప • నాత్మలోన
మాళవేంద్రుండు భక్తుండు • మహితయశుఁడు
శరణమియ్య సమర్థుండు • శాంతమూర్తి
యతనిఁ జేరినఁ గడు భద్ర • మనుచుఁ దోఁచె. 52

తే. అంతఁ దాఁ బెంచుచుండిన • హర్షలతను
నిద్రవోయెడుదానిని • నిండుప్రేమ
మోము మోమునఁ జేరిచి • ముద్దువెట్టి
చేత శిరమును దాఁకి యా • శీర్వదించి. 5

తే. వదలిపోఁజాల కెంతయు • వంతఁగల్లి
యెట్టకేలకు మనసును • గట్టిచేసి
వెడలిపోయెను నసురేయి • వెలఁదిమిన్న
మాళవపుదారిఁ బట్టి ప్రే • మంబు నెట్టి. 54

ఉ. అక్కడ ధర్మపాలుఁడు స • మంచితశీలుఁడు మాళ్వమేలువాఁ
డొక్క ప్రభాతవేళఁ దన • యుంటను బిల్చియు నాప్తమిత్రులున్
దక్కినవారలుం గలసి • దైవము నెంతయు భక్తిఁ గొల్చుచో
నక్కడి కేగుదెంచెను స • మాహితచిత్తముతోడ భద్రయున్. 55

తే. వచ్చి కూర్చుండి వీణను • బాణిఁ దాల్చి
శ్రుతినిగూర్చి మంగళ • శ్రుతి చెలంగ
రాగమాలాపనముసేసి • రమ్యభణితి
నీశ్వరుని భక్తి వినుతించె • నిట్లు భద్ర. 56

దండకము.

శ్రీమన్మహామంగళాకార భక్తానుసారా కృపాపూర[illegible]
చిత్తాబ్జసంచార సర్వార్థసారా సమస్తప్రభాధార బ్రహ్మాండని
ర్మాణధీరా సుధర్మప్రచారా ప్రపన్నార్తిహారా నిన్నున్ గొల్చు
సర్వంబు నీ జూపు విశ్వంబు నీ చిత్రచాతుర్యమున్ దెల్ప నీ
వాడు బంతుల్వలెన్ బోల్చు లోకంబు లెల్లన్ మహాసూత్రధారుం
డవై పూని యాడించు నీబొమ్మలంబోలి మే మిట్లు క్రీడించుచు
న్నాము నిన్నిట్టివానిన్ దగన్ బట్టి చిత్తంబులోఁ గట్టిపెట్టంగ
భక్తిన్ ప్రసాదింపవే దేవదేవా మహాపాప దావాగ్ని సంతప్తులై
నట్టి మమ్ముద్ధరింపన్ దయాసారమున్ వేగ వర్షింపవే హర్షమున్
బెంపవే సార్వభౌమా మహానందధామా సదాభక్తహృద్వ్యోమ
సంపూర్ణసోమా నమస్తే నమస్తే నమస్తే నమః. 57

చ. అనుపమభక్తి సంభరిత ♦ మైనసుధామయ సూక్తి మివ్విధిన్
వినిచిన భద్రనందనుని ♦ వేయివిధంబుల మెచ్చుచుండె నా
జనపతి ధర్మపాలుఁడు ప్ర ♦ సన్నపుఁజూపుల నామెఁజూచి యో
జనని మదీయమందిరము ♦ సర్వము పావనమయ్యె నీకృపన్. 58

ఉ. ఎందఱిదానవమ్మ యిట ♦ నేమికతమ్మున వచ్చితి వస్త్రనా
ముందట సంశయంబుడిగి ♦ పూర్ణముగా నెఱిఁగింపవమ్మ నీ
విందు నుతించినట్టిపర ♦ మేశుఁడె నిన్గొనివచ్చెన మాత్ర మా
యందఱ మానసంబులన ♦ మంచితభక్తిని నించితమ్మకో. 59

తే. అనినఁదలవంచి చూపుల ♦ నవనివాల్చి
మృదులగంభీరరవముల ♦ మెలఁతపలికె
మగధనాజన్మభూమినా ♦ మంబుభద్ర
పరిభువశంసమ మద్భాగ్యత ♦ రాజరాజు. 60

మ. అనినన్ దిగ్గనలేచి యుచ్చ్రయవృత్తో ♦ నాప్రేఁమదా నిట్లనెన్
జననీ! యుత్తమపీఠముంగొనుము నా ♦ చాలోపమాల్గ్గిలుచుం
డిన మన్నింపుము నీదుసోదరుని కం ♦ టెన్బ్రేమతోఁజూచి ధ
న్యునిఁగా విప్రుము సేవలందిడుమునే ♦ యోగ్యంబుగాఁదోఁచినన్.

క. జననీనీవిఖ్యాతిని
వినియుంటిని వీనులకును ♦ విందుగఁగొంతన్
గనులున్నందుల ఫలముగఁ
గనుఁగొంటిని నిన్ను నేఁడు ♦ కారుణ్యనిధీ. 62

చ. అనుటయుఁగన్నులం బొరఁగు ♦ నశ్రుల బొప్పల నప్పళించుచున్
దనవదనంబు నెత్తి నర ♦ నాథుఁగనుంగొని భద్ర యిట్లనెన్
జననుతకీర్తి నాచరిత ♦ సాంతముగా విని యంత మీఁద నీ
మనమునఁ దోఁచినట్లుగన ♦ మంజసరీతినిఁ జేయుఁ గాఁవగున్. 63

క. అనుటయు మాళ్వమహీపతి
జననీ! మనసారవినెద ♦ జంకక చెపుమా
యనభద్ర మొదలు తుదిగాఁ
దనవృత్తాంతంబు నివ్వి ♦ ధంబునఁ దెలిపెన్. 64

తే. సుగుణమణి గణమూర్తియై ♦ నెగడువాని
నంగనాథుని వలచితి ♦ నంతనతఁడు
కదనతలమున స్వర్గంబుఁ ♦ గాంచెఁగాన
మనసులో నన్యువరియించు ♦ మాటలేక. 65

తే. బ్రహ్మచర్యంబులోపలఁ ♦ బరఁగుచున్నఁ
బరునివరియింపు మనిచాల ♦ బాధపెట్టి
పరుషవాక్యమ్ములను బలికె ♦ భ్రాత్రిగానఁ
దరలివచ్చితినీ లీల ♦ ధర్మపాల. 66

చ. శరణముఁ గోరివచ్చితిని ♦ శస్త్రచికిత్సయు నౌషధక్రియల్
గఱచితిఁ గొంతగాన నుప ♦ కారమునివ్విధి దీనపాళికిన్
గరమనురక్తిఁ జేయుచును ♦ గాలముపుచ్చఁగనుండుదాననీ
కరుణకుఁ బాత్రినా తెలుపు ♦ కాంచిమనంబున మేలుకీడులన్. 67

తే. అనుచు భద్రయెఱింగింప ♦ నాలకించి
భావమునఁ దూఁచిసాధక ♦ బాధకముల
ధర్మపాలుఁడు నిజముగా ♦ ధర్మపాలుఁ
డగుట నామెకునిట్లని ♦ యభయమిచ్చె. 68

ఉ. ధర్మపథంబు నన్నడచు ♦ ధన్యవుమాళవ మెల్ల ధన్యవహా
నిర్మలవృత్తమున్నవిలి ♦ నెమ్మదినుండుము వైద్యశాస్త్రస
న్మర్మములెల్లఁ దెల్పుచును ♦ దారతనిచ్చుట వైద్యులందునీ
ధార్మికభావముంగొలిపి ♦ దైవమునిచ్చలుభక్తిఁ గొల్చుచున్. 69

చ. అని తనపత్ని యా సరళ • నంతఁ గనుంగొని యా సతీమణీ
యనుపమ గౌరవాస్పదము • హా గుణభూషణ యామెగాన నీ
వనుదినముఁ సపర్యలస • మాహితరీతినిఁ దన్పుచుండుమా
ఘనసుకృత ప్రభావమునఁ • గాక మహాత్ముల సేవ కల్గునే. 70


తే. అనుచు శరణం బొసంగిన • యాత్మ నలరి
ధర్మనిష్ఠాగరిష్ఠత • ధర్మపాలు
నొద్దఁ గాలంబుపుచ్చుచు • నుండె భద్ర
సరళ పరమాప్తురాలయి • పరఁగుచుండ. 71


మాలిని.

శ్రితజనపరిపాలా • చిన్నమాంబానుకూలా
చతురవచనలోలా • సాధుసమ్మాన్యశీలా
వితరణ శిబిలీలా • వీతదుర్వైరి మూలా
అతులసుగుణజాలా • ఆత్మ తేజో విశాలా. 72

గద్య.

ఇది శ్రీపరమేశ్వర కరుణాఫలిత లలితకవితాకలిత శ్రీరామలక్ష్మాం
బా బుచ్చివేంకయామాత్యతనూజాత సకలసజ్జన విధేయ ఆది
పూడి సోమనాథ నామధేయ ప్రణీతంబయిన శ్రీ విజ
యేంద్ర విజయంబను సుప్రబంధంబు నందుఁ
బ్రథమాశ్వాసము.





శ్రీ

విజయేంద్రవిజయము.

ద్వితీయాశ్వాసము.

క. శ్రీకరగుణరత్నాకర
నాకగురుప్రోక్తసార • నయసంచారా
ప్రాకటధర్మ విహారా
శోకనివారణవిచార • సూర్యనృపవరా. 1

క. ఆలింపుము మగధధరా
పాలుండటు భద్రి ధర్మ • పాలునిపాలన్
గాలముపుచ్చుట వినితాఁ
దాలిమివిడనాడి మదిఁ • దల్లడపడుచున్. 2

సీ. ఏలనాయెలనాఁగ • యీహార్షలతవీడి
వంతలోననుముంచి • నేచినదియు
నేలనాసోదరి • యెలమితోవలచిన
యంగనాథుఁడు యుద్ధ • మందుమడిసె
నేలకళింగేశుఁ • డేతెంచి భద్రిను
దనకుఁగాంతగనియ్య • మనుచువేఁడె
నేలనేఁజెప్పిన • హితముఁదాపలుకులు
చెలియలిచెవులకు • ములుకులయ్యె

నేలతోఁబుట్టు తాలిమిఁ ♦ దూలిధర్మ
పాలుపాలను జేరి నా ♦ పరువుఁజెఱిచె
నేలద్రోసితివిటు దుఃఖ ♦ జాలమందు
నీవిలాసమ్ము మల్లీశ్వరా! ♦ నీకెఱయొఱుక.

తే. అనుచుఁ జింతిల్లి పలుమాఱు ♦ నత్తకొఱకు
నాఁపుకొనలేక యేడుచు ♦ హర్షలతను
జేరియోదార్చితనవిధి ♦ దూఱిదూఱి
మాళవుని సాహసంబును ♦ మదిఁదలంచి.

తే. ఔర! నన్నొక్క మాటయైన ♦ నడుగకుండఁ
జక్రవర్తికి నాకింత ♦ జంకకుండ
గర్వరోగంబుచేఁ గన్ను ♦ గానకుండ
భద్రఁ దాఁజేరనిచ్చెను ♦ బంపకుండ.

తే. అనుచుఁగోప భరమ్మును ♦ నాఁపలేక
ధర్మపాలుని సుగుణాళిఁ ♦ దలఁపలేక
మనములోపలఁ గరుణయున్ ♦ మాటలేక
లేఖ మాళవపతికి నీ ♦ లీలవ్రాసె.

ఉ. మైత్రికి భంగమౌనటులు ♦ మమ్ము నెదిర్చినయట్టి సోదరిన్
బాత్రగ నెంచి యిట్లభయ ♦ భారము పూనుట భావ్యమౌ
మిత్రుని వెంటఁ దత్క్షణమ ♦ మీరిపుడైనను భద్రఁ బంపి మ
మైత్రికిఁ బాత్రులై మనుఁడు ♦ మానినఁ దత్ఫలమేమి నెః

క. అను నీలేఖను గొనిచనఁ
బనిచెను రణధీరు నటకు ♦ భవ్యవిచారున్
వినయాది సుగుణహారున్
జనవినుతోదారుఁ బరమ ♦ శాంతివిహారున్.

శా. ఆలేఖం గొని యాతఁడేగి కనియెన్ ♦ హర్మ్యాళి సర్వేశునిన్
లీలన్ నూతనగీతజాతముల నో ♦ లిన్ గోమలుల్పాడనే
వేళన్ వీనుల విందుగా విని జనుల్ ♦ విద్యావినోదమ్ములన్
గేళిన్ సల్పెడు మాళవేంద్రు నగరిన్ ♦ గీర్వాణనాట్యస్థలిన్. 9

క. అతులమహోద్యానను గతి
నతిముద మొదవించునట్టి ♦ యప్పురవరమున్
మితపరివారముఁ దోఁగొని
ధృతియుతుఁడై చొచ్చె జనులు ♦ చేరి కనుఁగొనన్. 10

క. అటు నిటు వీక్షించుచు న
కర్పటికముతో బీదలకును ♦ గడు దీనులకున్
దటుకున రూకలఁ జల్లుచుఁ
జటులగతిన్ బోయి పోయి ♦ సంరంభముతోన్. 11

తే. తమ్మిమధ్యమ్మునను గాంతిలు ♦ దిమ్మెవోలెఁ
బురము నడుమను సొగసుగాఁ ♦ బొల్చు నగరు
లోనికిని జని భూపాలు ♦ నానతిఁ గొని
యోలగముఁ జొచ్చి రణధీరుఁ ♦ డుచితరీతి. 12

తే. చేతులను మోడ్చి జనపాలు ♦ సేమ మరసి
కమ్మఁ జదువంగనిచ్చి య ♦ కర్పడను దనకుఁ
గూర్చియున్నట్టి పీఠానఁ ♦ గూరుచుండి
యేమి సెలవని యడుగను ♦ ర్వీశుఁ డనియె. 13

తే. ధర్మమార్గంబు దప్పని ♦ ధన్యచరిత
ప్రబలుఁడైనట్టి యన్నకు ♦ భయముఁ జెంది
శరణు వేఁడిననీకంట ♦ క్షత్రియునకు
న్యాయమే తెల్పు రణధీర ♦ నయవిహార. 14

ఆ. ధర్మపథమునందుఁ ♦ దనరుచుండెడివారు
దైవమునకుఁగూడఁ ♦ దలఁకఁబోరు
ధర్మపథముఁదప్పి ♦ తరలుచుండెడివారు
చీమకైనభయము ♦ చెందుచుండ్రు.

చ. అనరణ ధీరుఁడిట్లనియె ♦ నార్యపథైక విహా
వినమితవైరి వీరుఁడగు ♦ వీరవరేణ్యుఁడు ప
మనమున నీసులన్నిటిని ♦ మానిపరస్పర వై
జనులకు మాకు నందఱకు ♦ సౌఖ్యముగా కిది

చ. దివిభువి దిద్దిరందిరుగు ♦ తీరునధాటిని వైరిక
గవిసిమహోట్ట హాసమునఁ ♦ గాలకృశాను క
బవరమునందు నోరిచిన ♦ భవ్యపరాక్రమ
దవిలియొవండునిల్చును వృ ♦ థాకడుసాహస

ఉ. భద్రకు భ్రాంతభ్రానమును ♦ బట్టిమెలంగఁగ
భద్రపరాక్రముండు నృప ♦ భద్రుఁడు మె
భద్రనుబంపి మీకుఁగల ♦ భవ్యతరంబగుభ
భద్రముగాక నీతిఁగఱ ♦ పంగసమర్థులమే

తే. అనిన రణధీరుఁగూర్చియి ♦ ట్లనియెనృపుఁడు
న్యాయయుతమైన శౌర్యంబు ♦ నరపతులకు
భూరితరమైన శాశ్వత ♦ భూషణంబు
ఘోరకలుషంబు కేవల ♦ పౌరుషంబు.

చ. సుగుణసముద్రులై వెలయు ♦ శుద్ధచరిత్రకు
తగనిపథంబునన్నడచు ♦ దర్పనిమగ్నుని భ
యగునగునిట్లు పల్కుటిది ♦ యర్హమెతుచ్ఛ
జగములనెల్లనేలెడు ప్ర ♦ చండప్రశాసనుక

ఉ. సూర్యుఁడు చూర్ణమై పడినఁ • జుక్కలు జల్లున నేల రాలినన్
ధైర్యము వీడి భద్రనుయ • థార్థము వీడను సార్వభౌముఁడున్
గార్యము మాని చెల్లెలినిఁ • గన్ గరుణాయత దృష్టిఁ జూతునం
చార్యుల ముందటన్ బలుక • హర్షము మీఱఁగ నప్పుడంపెదన్. 21

ఉ. ఎన్నఁగరాని లోకముల • నెవ్వఁడు దాల్చి వెలుంగుచుండునో
యిన్ని చరాచరంబులకు • నాదరువై యెవఁడర్థిఁ బ్రోచునో
సన్నుత శౌర్య మెవ్వఁడిల • సజ్జనచిత్తములందుఁ గూర్చునో
నన్నతఁ డెంతయున్ గరుణ • న్యాయపథంబున నుంచి కాచుతన్.

క. భద్రుని నిచ్చట నెట్టియు
పద్రవమును లేదు భక్తి • భావములోడన్
భద్రుఁడు గాఁ గాపాడెద
భద్రయశా ! తెలుపు సార్వ • భౌముని యెదుటన్. 23

తే. అనిన రణధీరుఁ డాతని • యనుల మతికి
నెంతయును మానసములోపల • సంతసించి
పరమగాంభీర్య హృదయుఁడై • పరఁగు కతన
భావమును గప్పిపుచ్చినఁ • బలికెనిట్లు. 24

తే. మీదు సేమంబు నేకోరి • మిత్రము మీఁతి
చెప్పవలసినదంతయుఁ • జెప్పినాఁడ
ముందు జరగు దానికి • మందు లేదు
పోయి వచ్చెద సెలవిమ్ము • భూమిపాల. 25

చ. అనిరణధీరుఁ డా విభుని • యానతిఁ గైకొని బల్ హుటాహుటిన్
జనిమగ భావసీఁదుఁ గని • సామము దానము భేద మేమియున్
జనవనిధర్మపాలుని వి • చారమునంతను చెల్లదౌనటుల్
వినిచిన సార్వభౌముఁ డువి • వేకము వీడి మహోగ్రరూపుఁడై. 26

చ. ననునిర్వక్రపరాక్రమక్రమచణు ♦ రాజన్యకోటీర సూ
తనరత్నాంశు విరాజమానపదప ♦ ద్మద్వంద్వుఁ దా శేఁపెగా
కనదుగ్రాసిని నీచుకంఠతలముల్ ♦ ఖండించి మచ్ఛాత్రవసం
జనితానందమునందుఁ దేలినఁగదా ♦ జన్మంబుసాఫల్యమా. 27

తే. అనుచు నాడునుగఱచి బా ♦ హప్ఫళించి
మీసమును ద్రిప్పి కత్తిని ♦ దూసిపట్టి
మిత్రుఁ డైనట్టి రణధీరు ♦ మీఁద దృష్టిఁ
బఱపి యిట్లానతి యొసంగెఁ ♦ బ్రభువరుండు. 28

చ. కలనికి సేనలంగొలుపు ♦ కర్ణకఠోర ఢణంఢణార్భటిన్
ఇలయము మాళవంబుగను ♦ వీఁకను విమల నెచ్చరించు ఘో
వలయము కంపమొందుగతి ♦ వారణవాజిరథాళి [illegible]
గలసి చమూపతుల్ నడవఁ ♦ గానియమింపుము పొమ్ము [illegible]ర్

క. అని రణసన్నాహమ్ముల
రణధీరుని నునిచి తాను ♦ రాత్రిందివముల్
దనకా మాళవపాలుం
డొనరించిన దాని నెంచి ♦ యుడుకుచు నుండెన్. 30

ఉ. అక్కడ ధర్మపాలుఁ డిఁక ♦ నాహవమెవ్విధిఁ దప్పదంచుఁ బెం
పెక్కిన వీరులం గలసి ♦ యేతెఱఁ జూపఁగ వేచియుండె తా
నొక్క ప్రభాతమందు సమ ♦ యోచితకార్యముఁ దీర్చి చేర బల్
చక్కని చిత్రసంపదల ♦ సంగతిఁ జెల్వగు రాణివాసముల్. 31

క. అంతన్ సరళారాజ్ఞియు
నెంతయు సంతసముతోడ ♦ నెదురేగి ధరా
కాంతునిఁ గొనివచ్చితమిన్
దంతపుపని పీఠమందుఁ ♦ దగ మన్నించెన్. 32

తే. ఇట్లు సత్కార మొనరించి • యెలమి నించి
చెంతఁ గూర్చుండి వీవనఁ • జేతఁ బట్టి
మెల్లఁగా వీచుచుండెడి • యెలఁతఁ జూచి
పలికె వల్లభుఁ డీలీల • భవ్యసరణి. 33

క. కాంతా యుద్ధము గల్గుట
యెంతయు సత్యంబు విను జ • యేందిర యెవనిన్
గాంతునిగా వరియించునొ
యింతీ! తెలుపంగఁదరమె • యెవ్వరికేనిన్. 34

తే. న్యాయ మన్యాయమునకుఁ దా • నెఱఁగనట్లు
కనఁబడినఁ జిట్టచివరకుఁ • గాంచు జయముఁ
గాన నపజయ మొందినఁ • గలఁగ రెపుడు
ధర్మమార్గానువర్తులౌ • ధరణిధవులు. 35

తే. ధర్మపథమున వర్తింపఁ • దలఁచు నాకు
దైన్యమును మాని ధైర్యమ్ము • దాల్పవలయుఁ
బరమపురుషార్థమును జూపి • ప్రబలవలయు
నీశ్వరునిమీఁద భారంబు • నిడఁగవలయు. 36

తే. కొంతమైనను నాసేన • యించుకైన
భయము నొందక సమరమం • ధైర్యముతోడ
నడరుచున్నది రిపుబల • మడఁచునట్లు
పూతమౌ న్యాయపక్షంబుఁ • బూనుకతన. 37

తే. సమరలంపటులై క్రాలు • శౌర్యధనులు
దండనాథులు గొల్వఁగాఁ • దనరుచుండు
ప్రబలచతురంగసేనాది • భాసురుండు
సార్వభౌముండు చండప్ర • శాసనుండు. 38

చ. బవరమునందు నోటువడు ♦ పాటొకవేళ ఘటిల్లెనేని నీ
ధవుఁ డొనరించినట్టి శప ♦ థంబును దీర్పఁగడంగు మానినీ
వివిధజగంబులన్నపను ♦ వేడుక నేలెడువాఁడు తోడుగన్
ప్రవిమలకీర్తిసంపదకుఁ ♦ బట్టముగట్టును నిన్నుఁ బావనీ. 39

క. అనినన్ భయసంభ్రమములు
పెనఁగొనఁ జిత్తమున సరళ ♦ పేర్చినభక్తిన్
జనపతి వదనాంబుజమును
గనుఁగొని యిట్లనియెఁ దన్నుఁ ♦ గాంతుఁడు మెచ్చన్. 40

చ. వికలుఁడు సార్వభౌముఁడు వి ♦ వేకమునొంది మెలంగునట్లుగా
నకలుష యైన భద్రకు స ♦ మంచితశాంతి పొసంగునట్లుగా
సుకముగ మీరునుం బ్రజలు ♦ శోభిల నేఁగని పొంగునట్లుగ
న్ప్రకటజయంబు మీకుఁ గరు ♦ ణానిధి వేగ ననుగ్రహించుతన్. 41

తే. అనుచు దీవెనపలుకులు ♦ నమ్రభక్తి
సరళ పలుకుచునుండెడు ♦ సమయమందె
దూరమున నుఱిమినట్టులు ♦ తుములమొకటి
ధర్మపాలుని కర్ణరం ♦ ధ్రములు సోఁకె. 42

తే. అప్పుడే చారులరుదెంచి ♦ యవలనిలిచి
చటులతరధాటిలోవచ్చు ♦ సార్వభౌము
ప్రథమసైన్యమ్ము లనతి దూ ♦ రమ్మునందు
వచ్చి విడియంగఁ జొచ్చెను ♦ విచ్చలవిడి. 43

తే. అనుచు వినిపించ సతిని న ♦ క్కునను జేర్చి
ముద్దుఁగొని సాదరమ్మున ♦ మోముఁ జూచి
భద్రి భద్రము మనకుల ♦ భద్రుఁ డగుచు
వెలయు విజయేంద్రు నరయును ♦ వేయికనుల. 44

క. అని రణసన్నాహుం డై
తనసతి యిడినట్టి సేసఁ • దాల్చి శిరమునన్
మనమున నీశ్వరుఁ దలఁచుచుఁ
జని యంతిపురమ్ము దాఁటి • జననాథుఁ డటన్. 45

క. భూషణభూషిత యగుచున్
హేషారవ మొనరఁగ ఖురము • నిలఁ గొట్టుచు సం
తోషమునఁ జెలఁగు హయము ని
మేషంబున నెక్కి పొలిచె • మించి దినేంద్రున్. 46

చ. ఇటులు హయాధిరూఢుఁడయి • యొన్నిక నెక్కిన యచ్చమూపతుల్
పటుతరభక్తిఁ గొల్వఁ బరి • పంథిబలక్షయసూచకంబుగాఁ
బటహహుడుక్కకాహళర • వమ్ములు భవ్యములై చెలంగఁగాఁ
జటులతరోగ్రవాజిఁ జని • సంగరకేళికి సార్వభౌముఁ డెన్. 47

ఉ. అక్కజపు సార్వభౌముఁడను • నాహవధీరుఁ డనంతయుం దమిన్
జక్కని రాతురాయిగల • చాకచిక్యము దాల్చి మేనిపై
నుక్కునఁ జేసినట్టి కవ • చోత్తము నక్కటి నూర్చి దుస్తులన్
దక్కిన భూషలన్ దొడిగి • దర్పము మీఱ గజాధిరూఢుఁ డై. 48

సీ. నిస్సాణధణధణ • నినదంబులును మించి
పటహభాంకారముల్ • పర్వ మంద
గజబృంహితమ్ములుఁ • గడలఁకుఁ దట్టును
హేషారవమ్ములు • నెగడి చెలఁగ
భటసింహనాదముల్ • పాటిగ పకనుదంచ
జయనినిస్వనంబులు • చెవులు ముట్ట
దండనాథులమించి • దళములు ప్రాంగణమునఁ
బ్రతివిమలతరమైన • భక్తిఁ గొల్వ

నాఁడు ధర్మరాజు సేనపై ♦ నడచినట్టి
రాజరాజచమూధాటి ♦ అవ్వసేయు
రాజసమ్మ్రన వెడలెసి ♦ రాజరాజు
ధర్మపాలునిమీఁది ♦ నుద్దండవృత్తి. 49

క. ఇరువుర ప్రథమబలమ్ములు
సరిసరిగాఁ బోరఁదొడఁగె ♦ సమ్రాట్టువెసన్
బురికొల్పఁ గ్రొత్తఫౌజుల
దురము భరంబగుచువచ్చె ♦ దోహళమెచ్చెన్. 50

క. నూతనసేనలమాళవ
భూతలనాథుండు పంచి ♦ పోరుభరించెన్
ఖ్యాతికి నిదిసరికాదని
చాతుర్యముమీఱ రాజ ♦ శార్దూలుండున్. 51

చ. ప్రబల చమూపరంపరల ♦ భండనభూమికిఁ గొల్పి వానికిన్
సుబలుని దండనాథునివి ♦ శుద్ధపరాక్రముఁ జేసెనేతగాన్
సబలుఁడు వాఁడు మాళవపు ♦ సైన్యముపైఁబడి నుగ్గునూచగా
దబదబఁగూల్పఁజొచ్చినను ♦ దంబుననార్చిరి పేర్చిమాగధుల్. 52

చ. అదిగని ధర్మపాలుఁడును ♦ హాగ్రహమున్ వహియించి యుగ్రుఁడై
పదనగువాలుదాల్చి పరి ♦ పంథిబలంబులఁ గూల్చియాఖులన్
గదిసికరాళ ఖడ్గమునఁ ♦ గంఠమువేతెగఁ ద్రుంచిమించినన్
మెదలకజాతిపాఱు క్రియ ♦ మెల్లఁగఁగ్రుంకెను భానుఁడత్తఱిన్

ఉ. రెండవనాఁడు శంబరుఁడు ♦ ఱేఁడుల ఱేని యనుజ్ఞఁబూనితా
దండధరుండు వోలెరిపు ♦ తండములన్దెగటార్ప మాళవా
ఖండలుఁడార్చి వానిఁగడి ♦ కండలుగాఁదఱిగెన్ మహోగ్రతన్
జండకరుండు మింటఁదన ♦ శౌర్యముఁజూచుచు మధ్యనిల్వఁగాన్.

ఉ. మూఁడవనాఁటి సంగరము ♦ మోదము మీఱఁగ వేయికన్నులన్
జూడఁగ వచ్చెనో యనఁగ ♦ సూర్యుఁడు పొల్చె దూర్పుకొండపైఁ
గూడెను రెండుదండులును ♦ ఘోరముగాన నిసేయ సేనకున్
నాఁడు నృపాలపాలుఁడు ధ ♦ నంజయనాముని బెట్టెఁ గాపుగాన్.

చ. అతఁడు ప్రతాపవేగమున ♦ నరికోటిని మించి ముందుమన్
శితతర ఖడ్గధారరిపు ♦ శీర్షములన్ దరిఁ జిమ్మెఁ జెండులన్
జతురత నాడునట్లు తన ♦ శౌర్యముఁ జూపిన వారలందఱున్
వెతకిననిట్టి వీరుఁడుగ ♦ విన్నను జూడము గల్గు సేయునన్. 56

ఉ. అంతట శూరు లందఱును ♦ హాయని మెచ్చఁగ మించుమించి న
న్నెంతయు బాణవేగమున ♦ నేస్తికిఁ జూపుచు సాళ్వావనీ
కాంతుఁడు వచ్చి చొచ్చె రిపు ♦ కాండము బెగ్గల సంగరస్థలిన్
వింతగఁ గ్రిడివట్టి కుడు ♦ వీరుల వ్యూహముఁ జొచ్చినట్లుగాన్. 57

ఉ. చొచ్చిన వెంటఁ జొచ్చి రణ ♦ శూరులు పన్నిర్వురు దండనాయకుల్
చెచ్చెర శత్రుసేనలను ♦ జిత్రవిచిత్రముగా వధించి కా
ర్చిచ్చును బోలి యంటినఁ ♦ బ్రసిద్ధపరాక్రముఁ డద్ధనంజయుం
డెచ్చిన కినుకతో నదరి ♦ రిపువును జూపఁదొడంగె వారిపైన్. 58

ఉ. అప్పుడు సాళ్వాధిపుఁడు ♦ హాసవిశేషుఁడు తప్పమూపరిన్
కొప్పరమైనవేగమునఁ ♦ దెంపుఁ దాఁకెఁ గృపాణధారకున్
జప్పున వానిశీర్షమును ♦ శౌర్యములోఁ బడవెట్టి వైరులన్
గుప్పలుఁ దిప్పలై పడఁగఁ ♦ గూల్చి యదల్చెను శత్రుశేషమున్. 59

తే. అంత నాహస్తగిరి యను ♦ నగముమీఁద
సౌమ్యభావమ్ముఁ బూని యీ ♦ జగములెల్ల
శాంతిపాఠమ్ము సంగాడు ♦ సాధువోలె
భాసిలుచునుండె నాలోక ♦ బాంధవుండు. 60

తే. అప్పుడాలమ్ముఁ జాలించి • యుభయులకును సం
ధర్మపాలుఁడు దర్శనుల • దయను నిచ్చి
నరసి యుత్సాహమును గొల్పి • యుంచె వచ్చి
స్నాన సుఖనాసి కొనవ • గ్రీ ముఖులఁ దాల్చి. 61

తే. స్వచ్ఛశుభ్రసనట్టి భక్ష్యాలో • స్వచ్ఛ పకాంకఁ
గాలిచి భోజన మొనరించి • కొంచ్యుట్ట్యు
మేటిమగలను మన్నించి • నాటుదార్ల
నిర్మలం బైన మనముతో • నిర్ణయించె. 62

క. ఆరేయి సార్వభౌముఁడు
పేరెన్నిక గన్నయట్టి • సిపాలనిపుణుఁ
గూరిమితో రప్పించి వి
చారము శౌర్యమ్ముఁ గొల్చు • సకలింప బల్కెన్. 63

సీ. సమరభీష్ముండని • చాలఁ బేరెన్నిన
పరిబలుండను సుబలుండు • పడుటఁ జూచి
శౌర్యసముద్రుండు • సంగరద్రోణుండు
శంబరుండనిలోన • సమయుఁ జూచి
యరిదర్పభంజనుం • డగు ధనంజయుఁడును
దురమున నసువులు • వోవఁగఁ జూచి
వేనవేల్ వీరులు • వీఁకతోఁ బోరాడి
రణరంగమందున • రాలఁ జూచి
యోర్చియుండెదు నాకు నీ • యుర్విలోన
సార్వభౌమాంక మేల మీ • సఖ్యమేల
యొకఁడు పోరి రిపుతలఁ • జెక్కవాఁడఁ
దక్కనక్క వీరకలోంబు • నెక్కవాఁడ. 64

చ. అనిన నృపేంద్రచంద్రునకు • నారణధీరుఁడు సేలు మోడ్చి యో
జననుతకీర్తి నీవు గను • సన్నయియున్నచిఁజాలు లేఁపు నీ
కనులకుఁ బండువౌనటులు • గన్గొని వేచెఁబట్టి యారిపుల్
గొని యిటు వచ్చినాఁడ నిదె • గోరపక్షంబని యార్చి పేర్చినన్.

క. మణిమయమౌ హారం బా
రణధూర్వహు కంఠమందు • రా రాఁజిడి యో
రణధీరా! కొను జయమున
ధణధణ నిస్సాణరవము • దవదను మ్రోసెన్. ౬౬

తే. ఇట్లు రణధీరు మన్నించి • రాయలని గాంచి
దండనాథులఁజూచి యీ • సైన్యసీమకుఁ
దోడుపడుఁడని శాసించి • పిదప కొలువు
నెమ్మదిగ సార్వభౌముఁడు • సదసి పోయె. ౬7

క. తనఫౌజుల నారేయిని
తనుఁ బతిమెచ్చంగ నడపి • దాయల మట్టున్
వననిధి చుట్టిన తెఱఁగున
నునిచెను రణధీరుఁ డెంత • యును చిత్రముగాన్. ౬8

క. నమ్మము మాళవపాలా
రొమ్మొయి నతీక్ష్ణకర్ణన్నా • రొంచివరించెన్
ఘుమ్మాటికి నిజమిది గ
కొమ్మా యని కొశ్ఛ కొక్కొ • కోయని కూసెన్. ౬9

క. కని రణధీరుని తంత్రము
మునుముందుగఁ దెలుప మాళ్వ • భూపాలునకున్
దినపతి యంపిన సూచన
యన వేగురుఁజుక్క పొడిచె • నమరేంద్రుదిశన్. 70

తే. ఉద్ధతరాగంబుతో లేచి • హృదయమందు
ధర్మపాలుఁడు వరమేశుఁ • దలఁచి యరికి
చాయలయదెంచి మునుముట్టు • శత్రుసేన
ముట్టెనని తెల్ప నాజగ • జెట్టి గాంచె. 71

తే. ప్రాణములు దాల్చి చెవఁ • ... ...
బ్రదుకఁ గనెను ఘోరసం • గ్రామమునను
శత్రులను జీల్చి చెండాడి • స్వర్గమందు
నెమ్మదిగనుంట సత్కీర్తి • మనుష్యగాదె. 72

తే. అనుచు వీరులఁ బురికొల్పి • సాహసము నెక్కి
చండతరఖడ్గమును బూని • సమరభూమి
ధంధణార్భటితోఁ జేరె • వైర్యజలధి
శత్రుసేనాసముద్రంబు • సరకుగొనక. 73

తే. సర్వసేనాధిపత్యంబు • సరగఁ దాల్చి
చటులతర ఘోటకము నెక్కి • సంభ్రమమున
మించి రణధీరుఁ డెలుఁగెత్తి • మిత్రులార
తడవ చేయక నరులనై • నడచుఁ డనెను. 74

క. భేరీ భాంకారమ్ములు
దారుణఘీంకారములును • దస్త్రత ఘటఘుం
కారములు సెలఁగ నిరువెస
వారలు దలపడిరి బాల • భానుఁడు చూడన్. 75

తే. సంద్రమును మించి పొంగెడు • సార్వభౌము
బలములకు ముందు మాళవ • పాలు దళము
చిన్నదీవినిఁబోలియుఁ • జెలఁగిచెలఁగి
చిత్రతరముగ యుద్ధంబు • చేసిపడిసె. 76

ఉ. అత్తఱి ధర్మపాలుఁడు మ ♦ హాగుణశాలుఁడు [illegible] తా
నెత్తినకత్తి యెత్తినటు ♦ [illegible] జూచిన [illegible]
చిత్తమువచ్చినట్టులు వి ♦ చిత్రగతిన్ విహరించి పోరిలో
నెత్తురుటేరులం బఱపి ♦ నిక్కెను [illegible] మూఁకగాన్

తే. నిలిచి యీలీల నలుదెస ♦ నలమికొను న
వచ్చు రిపులను జూచి వి ♦ వ్వ [illegible]
నడరఁజూచియు దేహమ్ము ♦ జడిసియుంట
వశముగాకున్న శిరమును ♦ వాల్చియుండె. 78

ఉ. అంతకుమున్న యుష్ణమున ♦ [illegible] పదాబ్జమాన్నచే
సాంతముగా నశించిన స్వ ♦ సైన్యగతిన్ దలపోసి పోసను
స్వాంతమునందు నాపరము ♦ [illegible] ధ్యానమునన్ను కొంతవి
శ్రాంతినిఁ గాంచ నుండఁగ దె ♦ [illegible] శత్రువాతెనన్.

ఉ. అప్పుడు [illegible] ♦ [illegible] గన్పడన్
యొప్పులకుప్ప యీయవని ♦ యోగ్యునిగా నను నెంచినాఁడు [illegible]
చెప్పఁగరాని చిత్రములఁ ♦ [illegible] దీనిలో ఫలం
దప్పక నీకృపావశము ♦ [illegible] మానవుఁ గాదె [illegible]. 80

తే. అనుచు [illegible] తిములోనున్న ♦ యున్న [illegible]
గౌరవముతోడ నాదిగా ♦ [illegible]
సార్వభౌముని కడఁజేర్చి ♦ సంభ్రమమున
నంతయును భక్త నృపతి ♦ [illegible]. 81

క. మందారసంధా నృపతికి
సుందరపీఠంబొసంగ ♦ [illegible] లన్
బొందుగ [illegible]
మందారసుమంబులట్లు ♦ [illegible]. 82

ఆ. అంతధర్మపాలు • సాదరమునఁ జూచి
మీకురాకప్రియముఁ • మెచ్చినట్టి
మించివెలయునట్టి • మేరుశిఖరానఁ
జూచువేడ్కగలను • శుభచరిత్ర. 83

తే. అనుచు రణభీమఁ గాంచిన • నాఁడెప్పుడె
యనఘ! యంతయుఁ బూర్తిగ • మానుమఁ దెలుపఁ
బరిబలస్థైనట్టి చతురంగ • బలముతోడ
వెడలె మానవనాథుని • వీడువట్టి. 84

ఉ. అక్కడ సూర్యసేనుపుర • మందలి యంతిపురంబులోపలన్
జక్కని మేడపై సరళి • చల్లనిగాలిని గూరుచుండి తా
నక్కడ తా సుఖాస్థియగు • నప్పురమేశునిఁ గొల్చుచుండఁగా
నక్కడికేగుదెంచెను స • మాదరచిత్తముతోడ భద్రయున్. 85

తే. అంత విజయేంద్రుఁడేతెంచి • యమలభక్తి
తల్లికిని భద్రికను మ్రొక్కి • సంప్రీతిఁ దలఁచి
వీనులకు విందు గొలిపెడు • విజయవార్త
లిందుఁగలవేని దెలుపుము • మిగుల జనని. 86

తే. అనినఁ దనయుని వాత్సల్య • మొనరఁ జూచి
పూజ్యుఁడగు నీదు జనకుండు • మొన్న నిన్న
మనకుఁ బంపిన వార్తల • విని యిరిఁగద
నేఁటి వార్తల చేలకో • నిలిచె రాక. 87

తే. సంజగావచ్చె మనములు • సంచలించె
నెట్లుగానున్నదో కదా • యీశ్వరేచ్ఛ
విజయమగుఁగాక నా ప్రాణ • విభున కెపుడు
సుగుణమణిగణ ఖనియగు • సుతున కెపుడు. 88

తే. అని సరళ తత్తఱిలఁ బడ్డ • [illegible]
రాణి నేనంత సౌభాగ్య • [illegible]నస్థ
యుంద జేసిఁ గష్టముల [illegible] • [illegible]క్షమున
బ్రదికియున్నాను చెపన్న • [illegible]. 89

తే. అనుచునుండఁగఁ [illegible] • [illegible]
కొల్లవోయిన [illegible] • [illegible]
భటుఁడొకఁ [illegible] వేగఁ [illegible] గాను
చెఱను బడెనని చెప్పెని • [illegible]. 90

తే. పిడుగుఁ బోలిన యీవార్త • [illegible]
పుడమిపైఁ బడి సరళ దా • [illegible]
నేడ్పుచే భద్రిపత్నిక • [illegible]
బురము దుఃఖాబ్ధిలోఁ బడి • మునిఁగిపోయె. 91

ఉ. ఆవిజయేంద్రుఁ డప్పుడు మ • హాగ్రహ వేగముచేతఁ [illegible]
దావకృశానుఁ [illegible] యుదరి • [illegible]ఖడ్గముఁ జేరి యాభటుఁ
భూవర చంద్రు నాజనకుఁ • [illegible] వెల్వరా
కావరమింక [illegible] • [illegible] గాఁగఁ జెప్పెడిన్.

క. అను [illegible] దనయుండా [illegible]
ఘనవీరాలాపము [illegible] • [illegible]
తనమూర్ఛఁ బోవఁ [illegible]లంచిన
వనితామణి సరళ తేని • వాత్సల్యములోన్. 93

క. ఔరా [illegible]కులభూషణ
యౌరా శౌర్యావతార • [illegible]
యారాణీ బోఁటి సుతుం
డేరాజునకుండు నతఁడె • యులధన్యుఁడురా. 94

క. పదియాఱేఁడుల వాఁడవు
కదనంబొకసారి యైన నీఁ ♦ గనియెఱుఁగవు నే
నదనెఱిఁగి నీకుఁ దెలిపెదఁ
బదపోదము రమ్ము పుత్రి ♦ పవిత్రపాత్రా. 95

తే. అనుచుఁ దనయుని సోదార్చు ♦ జననిఁ జేరి
చెప్పఁగా నంత దుఃఖమ్ము ♦ చేతఁ గలఁగి
కన్నులను నీరు కాల్వలై ♦ కాఱుచుండ
భద్ర వాపోయె నిట్టులా ♦ పదలఁ దలఁచి. 96

సీ. కన్నవారలు నన్నుఁ ♦ జిన్ననాఁడే వీడి
చయ్యన సేగిరి ♦ స్వర్గమునకు
వలచినవరుఁడు నా ♦ వలపుఁ జూడక ముందె
వీరలోకంబును ♦ జూఱఁగొనెనొఁ
పెంచిన నాయన్న ♦ ప్రేమమించుక లేక
క్రిందుమీఁదెఱుఁగక ♦ కినిసియూడె
ననుఁజేరనిచ్చిన ♦ న్యాయస్వభావుండు
వైరిచేఁ జెఱవోయెఁ ♦ బోరిలోన
నాత్మహత్యకు నొప్పదీ ♦ యంతరాత్మ
యేమి సేయుదు నెటఁబోదు ♦ నెవరిపాలఁ
బడుదునో దేవదేవా ! కృ ♦ పాప్రభావ
యేల నావంటి దౌర్భాగ్య ♦ రాలు జగతి. 97

తే. అనుచుఁ బొక్కెడు భద్రన ♦ కుఱనను జేర్చి
చీరచెఱఁగునఁ గన్నుల ♦ నీరు దుడిచి
ప్రేమదొలికెడు చూపుల ♦ మోముఁ జూచి
సరళ యిట్లనిపలికె నా ♦ సాధ్వికపుడు. 98

తే. పతిసతులు సర్వమొక్కటై ♦ పరఁగుకతనఁ
బతిప్రతిజ్ఞను నెఱవేర్ప ♦ సతికి వలయుఁ
గాన నినుఁ గామఘోరంబు ♦ పూనుదాన
స్వామియాజ్ఞను దలఁదాల్చి ♦ ప్రబలుదాన. 99

తే. అనుచు నిద్దఱఁ దోకొని ♦ యరిగి సర్వ
సర్వరక్షకు సర్వాత్ము ♦ సర్వసేవ్యుఁ
దలఁచినకొలంది స్థైర్యంబు ♦ దనరునాత్మ
రేయిఁబవలును నడచుచుఁ ♦ బోయి పోయి. 100

మ. నటదుత్తుంగతరంగమాలికలతో ♦ నానాజలౌకాళితోఁ
దటభాస్వత్పటుపాదపవ్రజముతో ♦ ధావత్ప్రవాహంబులతోఁ
జటులోద్ధూతవరాంబుశీకరలస ♦ చ్ఛాంతాచ్ఛవాతంబుతోఁ
నటరంజిల్లెడు శ్యామలాననఁగనెన్ ♦ హర్షప్రకర్షంబులోన్. 101

ఆ. అంత నా సరిదంబ ♦ చెంత నా ముప్పున
దివ్యదృశ్యములను ♦ దేవదేవు
మహిమఁ జూచి చూచి ♦ మది సంతసిల్లుచుఁ
గొంతకాలముండి ♦ యుంటిమిచట. 102

సీ. అలలపై నెలమి ను ♦ య్యాలలూగుచు మించు
రాజహంసమ్ముల ♦ రహిని మించి
చప్పుడింపయి లేక ♦ యున్నంతలో నడుసీటఁ
దెరలాడు జేపల ♦ దెన్ను మించి
భూరివేగమున గం ♦ భీరజలమ్ములఁ
బారు నక్రమ్ముల ♦ భాతిఁ దెగడి
కడలిలోపల నల్ల ♦ కల్లోల మొనరించు
తిమితిమింగిలముల ♦ తెఱఁగుఁ దనరి

[illegible]మాంతయును జిత్రకీటుల • [illegible]
విమలానది దాఁటి • [illegible]
యుద్ధచరితుల భవముఁ ద • [illegible]
నద్భుతము వారివారి వి • [illegible]. 103

తే. దాఁటి శ్యామలసిరుల • [illegible]
దైవమును నమ్రుఁ డయి యూఁతగాఁ • [illegible]
యుడవులను గుట్టలను బసి • [illegible]
విపిక రాత్రియుఁ బగలును • [illegible]. 104

సీ. కాంచిరి సప్తము[illegible] • [illegible] వీని కెవ్వరుఁ
సంచలనంబు నొందక [illegible] • [illegible] సాత్వవృత్తితో
మించిన భక్తి నీశ్వరున • [illegible]
నించుమునీంద్రుచందమున • [illegible] రాఘవేంద్రముఁ.

క. హారావళియును నాగిరిఁ
జేరంజని సరళసరళ • చిత్తముతో వే-
ఘూరిమహీధ్రముఁ జూపుచు
నారమణికి భద్రికనిరియె • నంచితసరళిన్. 106

సీ. నానాలయంబుల • స్నానపానమ్ముల
నెలమితో నొనరించు • [illegible]ఁ జీర
నాభవ్యతరువుల • శోభిల్లుఫలముల
నాహార మొనరించి • [illegible]ఁ జీర
నాగుహాంతగముల • నాగ[illegible]లీల
భక్తితో ధ్యానించి • పరఁగుఁ జీర
నాపాలిశత్రులఁ • జూపునాలనిలీల
మించుసేవమ్మున • మెలఁగుఁ జీర

లనుచుఁ బల్కెడు వాఁడు ♦ [illegible]
వనకు భగవంతుఁడే యిప్డు ♦ [illegible]
గాన నీమహానీయుని ♦ కడనయుండి
యీవిపత్సాగరముదరి ♦ యింపవలదు. 107

తే. అనుచు నాకొండమీఁదని ♦ నతని [illegible]
జక్కఁగాఁ బొల్చు [illegible] ♦ [illegible]
యందు వసియించు [illegible] ♦ [illegible]
డగు పరాత్పరుఁ [illegible] ♦ న[illegible]. 108

మ. అటమందానుఁడవు [illegible] ♦ [illegible]
తటభవత్రి [illegible] ♦ [illegible] గానమ్
గుటిలాత్ముండని మారీవేందు [illegible] ♦ [illegible]
నటు నాపట్టణమం దయుం [illegible] ♦ [illegible]
[illegible].

మతిజితరిపుసూత్రా ♦ మంగ[illegible]
ప్రతికవినుతిపాత్రా ♦ రా[illegible]
అతులగుణపవిత్రా ♦ అ[illegible]
సతతశుభచరిత్రా ♦ సజ్జనోద్యాన [illegible]త్రా. 110

గద్య.

ఇది శ్రీ పరమేశ్వర కరుణాకలిత కవితాకలిత శ్రీ రామల
క్ష్మాంబా బుచ్చివేంకటాచల నూత్వలనూజాత సకలసజ్జనవిధేయ
ఆదిపూడి సోమనాథనామధేయ ప్రణీతంబయిన శ్రీ
విజయేంద్ర విజయంబను సుప్రబంధంబునందు
ద్వితీయాశ్వాసము.





శ్రీ

విజయేంద్ర విజయము.

తృతీయాశ్వాసము.

క. శ్రీవిశ్వభవ దేవేంద్రా!
కేవల విద్యావిహార • కృష్ణమహేంద్రా!
పావన గుణగణసాంద్రా!
రాజకులక్ష్మీగళలబ్ధి • రాకాచంద్రా!. 1

క. ఆలింపుము మందారం
డాలీల స్వర్ణసాలు • ననుపమశీలుం
జాలిగొనక నాలోనిడి
యేతెఱ్ఱమాళవను సజల • కెల్లనుబలిమై. 2

క. ఆ కేంద్రము లిట్లుగడచిన
నా కేంద్రుల కేనిసుతకు • హర్షలతకుఁ జే
కూరెను యౌవనరాజ్యం
బేరును వర్ణింపఁగాని • యింపునింపెన్. 3

తే. అవయవంబులు స్ఫుటములై • యలరఁదొడఁగ
వింతగా మేనిలోనొక • కాంతిగలిగె
స్వరము హృద్యమ్ముగా మారె • సౌరుమీరె
బాలయీలీల నప్పుడు • కేళిసలిపె. 4

ఉ. చెంగున నెక్కి గద్దియను ◆ దేవుల బంగరు దాళ్ళ [illegible]
మంగళగీత జాతముల ◆ మాటికిఁ బాడుచు [illegible]
ముంగురులెంతయుం గదల ◆ ముద్దుగ [illegible] లూఁగుచుండఁగా
న్బాంగిజలాశయమ్ముల వి ◆ [illegible] 5

మత్తకోకిల.

ఎల్లవిద్దెలఁ బుట్టినిల్లయి ◆ [illegible]
తల్లినిన్నఱపించి [illegible] ◆ [illegible]
యుల్లమందుఁ బరేశ [illegible] ◆ [illegible] భక్తి [illegible]
యెల్లరుం దను [illegible] ◆ [illegible] ధన్య [illegible]. 6

సీ. ఒకనాఁడు కన్న ◆ యుచిత [illegible]
[illegible] ◆ [illegible]
నమ్ము [illegible] ◆ [illegible]
[illegible] ◆ [illegible]
దాని [illegible] ◆ [illegible]
దిన్న [illegible] ◆ [illegible] దాన
ననిన మాయమ్మ [illegible] ◆ [illegible]
దినుము [illegible] గా ◆ [illegible]
యనిన నా [illegible] ◆ [illegible]
భక్తి [illegible] ◆ [illegible]
దలఁచి [illegible] ◆ [illegible] గాఁగఁ
దొరఁగు హర్ష జలమ్ములఁ ◆ [illegible] 7

సీ. బ్రహ్మాండకోటుల ◆ [illegible]
[illegible] ◆ [illegible] వాఁడు
సుందర [illegible] ◆ [illegible]
కామధేను [illegible] కాక ◆ కల్పతరువొ

మనవలరావాసి • యార్యభూమి స్పృశించి
చెలువు కర్ణాటాంధ్రములను • గెలిచినాఁడు
సామ్రాజ్యమునిని స • స్థానముల నాటంగఁ
బౌద్ధులతో భిక్షులఁ • బంపినాఁడు
వాటిలోపలఁ బుణ్యపు • శాంతిపోత
తెలుఁగుమన్నాఁడు బౌద్ధుఁడట • విమలకీర్తి
ధరణినంతను దయచేతఁ • నడుపఁబూని
సర్వమర్పించి వెలఁగిన • శాంతిమూర్తి. 8

తే. అమ్మహాత్ముని బోధామృ • తమ్ము ధరణి
నెలవుఁగానెంచి చెన్నైన • నెమ్మిఁగాంచి
యమ్మ సన్యాసురాలనై • యరులను మంచి
ధర్మమంచిటఁ జాటుచో • నిర్మలాత్మ. 9

తే. అనుమఁ బంపెను బరదేశ • ములకు కీర్తి
సర్వవినుతుఁడశోకుఁడట్ • చక్రవర్తి
శాకమేకాని మాంసమ్ము • చవిగొనఁడు
సాదరంబున నెల్లర • నరయుచుండు. 10

క. అతని శిలాశాసనతతి
యతులితమై వెలయుచుండు • నచటచటఁ బృథ్విన్
వెతకిన నతనిసమానులు
కతలమ్మున నుండఁబోరు • కూర్చిరులు నృపతుల్. 11

ఉ. ఎందఱురాజు లీధరణి • నేలిరిగారు నృపాల కోటిఁబూ
జ్యేంద్రునిమించి వెల్గెమన • యింద్రునశోకునిఁ బోలినారెయా
యందము వేఱుచందము ద • యాగుణకందను దానియందునే
కందును జూపఁజాలమిఁకఁ • గల్పతనంబులు వేఁచి మానినన్. 12

తే. అతఁడు మీ రేలు మగధసే ♦ నుప్పసేనుఁ
గాన మీరమ్మహాత్ముధ ♦ ర్మానుసరణిఁ
జెల్లెలిని నాదరించుచుఁ ♦ జెలఁగవలయు
మాంసభక్షణమును మాని ♦ మనఁగవలయు. 13

తే. పతితపావనభక్తహృ ♦ త్పద్మసదన
సూరులందఱు నభినవా ♦ శోకుఁడనుచు
నాదుజనకునిఁ బొగడంగ ♦ మోదమందు
భాగ్యమది నాకుఁగల్గునే ♦ పరమపురుష. 14

ఆ. అనినహర్షలతను ♦ నాసగన్నునఁ జూచి
యమ్మ! భద్రితేదె ♦ యూపరింప
సేవిసేయువాఁడ ♦ నెకగ్రాఁడఁజనువాఁడ
ననుచునుమ్మలించె ♦ నవనివిభుఁడు. 15

తే. అంతలో నాకగ్రాఁడరుదెంచి ♦ యధిప! యధిప!
క్రూరమృగములు గ్రామముల్ ♦ దూరెఁ దూరె
భూవరులకార్త రక్షణ ♦ భూషణంబు
కానవెడలుము వ్యాఘ్రసం ♦ ఘములఁ దునుము. 16

తే. అనినవానికి సెవెవత్తు ♦ ననుసుఁ దెలిపి
పంచిహర్షలతం జూచి ♦ బాల! చెపుమ
వ్యాఘ్రమును మాంసహారిని ♦ వసుధనేల
దేవుఁడుసృజించి శౌర్యంబు ♦ దీసికొనఁగ. 17

తే. అనినఁ జిఱునవ్వునవ్వి యా ♦ యన్నమిన్న
కన్నతండ్రికి మనమున ♦ నున్నచిన్న
సంశయమ్మును నెగఁజిమ్మ ♦ చతురసరణిఁ
బలికె నిట్టులు వినయమ్ము ♦ దళుకుబొత్త. 18

చ. తమతమ జట్టువీడనివి ◆ ధమ్మ్రలజంతుల నాజ్ఞనెట్టఁగా
సమద మృగోత్కరమ్మ్రలను ◆ సంసృతిలో సృజియించి దేవుఁడ
క్రమముగఁ జేర్చి బొబ్బలమె ◆ కమ్మ్రలుగ్రామములందుఁ జొచ్చినన్
మము సృజియించె వానిఁ దును ◆ మాడఁగ నార్తులయార్తిఁ దీర్పఁగన్

తే. సములనధికులతోఁ బోర ◆ శౌర్యమగును
దీనరైయొంటి దిరిగెడు ◆ దానిమీఁద
కుజికి వ్యాఘ్రంబు చూపెడు ◆ నుగ్రవృత్తి
క్రౌర్యమగుఁగాక కేవల ◆ శౌర్యమగునె. 20

చ. అనిన మహీంద్రుఁ డామెకను ◆ నమ్మ్రరో సృష్టిని జూచికాదె యీ
మనుజుఁడు నేర్చుచుండును స ◆ మస్తగుణంబులు గాన మాంసమున్
దినెడు మృగంబులం గనుచుఁ ◆ దేఁకువఁ బ్రాణులఁ జంపి కూరిమిన్
దనకశనంబు చేసికొను ◆ దప్పనియెంచక మానవుండిలన్. 21

చ. అనినఁ గృపా స్వరూపయగు ◆ నాసుతయిట్లను మీను మీనులన్
దినఁగనుజూచి మానవుఁడు ◆ దెంపున మానవునిన్ భుజించునే
మనకుఁ బరాత్పరుండు పెరి ◆ మన్ దయచేసిన బుద్ధిఁ జూపఁగాఁ
జనదె సమస్తకార్యముల ◆ సర్వమెఱింగిన మీకుఁ దెల్పనే. 22

తే. ప్రాణిప్రాణంబు దీయుట ◆ పాపమంచుఁ
దెలియఁడెవ్వఁడు జిహ్వను ◆ ద్రిప్పలేక
నరకమార్గంబులోఁ బడి ◆ నరకుగొనక
వంచనము సేయఁ బూను నీ ◆ శ్వరునిగూడ 23

తే. అనుచుఁ జిత్తంబు వరకృపా ◆ యత్తమగుడు
నమ్మ్ర! నమ్మ్రము నేనుమాం ◆ సమ్మ్రదినను
గాని వేఁటను రణమునఁ ◆ గడఁగినపుడు
ప్రాణులను జంపకుండఁగాఁ ◆ బరఁగు టెట్లు. 24

తే. అనిన ధర్మమ్ములన్నియు ♦ నరసినట్టి
పరమకోవిదయగుట వా ♦ భవ్యచరిత
హర్షలత సెప్పె నివ్విధి ♦ నవనిపతికిఁ
జక్కఁగాఁ దెలియునట్లు ని ♦ స్సంశయముగ. 25

తే. క్రూరమృగములఁ బైరులఁ ♦ గూల్చుటరయఁ
బ్రజల రక్షించుటకుఁ గాన ♦ రాజులకును
ధర్మమైయొప్పు దీనిని ♦ దప్పువార
లిందునందును సౌఖ్యమ్ము ♦ లందలేరు. 26

మహాస్రగ్ధర.

జనకా నీవెంట వత్తున్ ♦ సరసరపులులన్ ♦ జంపిచెండాడితెత్తున్
వనమున్ వేవేగఁజొత్తున్ ♦ వనమృగతతులన్ ♦ వాలునన్ జీల్చివైతున్
నను నేఁ జెప్పంగఁజాలన్ ♦ నవనవవిధులన్ ♦ న్సంచరింతున్ గలంతున్
గనమీరల్ నాదుశక్తిన్ ♦ గడఁగెడుసుగతిన్ ♦ గాఢశౌర్యప్రసక్తిన్. 27

తే. అనుచుఁ జేలమ్ము నెగఁగట్టి ♦ యాడుచుండు
కొంగుఁ జక్కఁగ దోఁపి ముం ♦ గురులదువ్వి
వేణిఁ జొల్లెముగాఁ జుట్టి ♦ వీరరసముఁ
గ్రమ్మరించుచు వేషమునఁ ♦ గొమ్మనిలిచె. 2

తే. చూచి భూవిభుఁ డామెను ♦ జోద్యమంది
యమ్మ నా చిన్నిముద్దుల ♦ గుమ్మ రమ్మ
వేఁటలోనీవు విహరించు ♦ విధముఁ గాంచి
ధన్యుఁడయ్యెద మత్ప్రియ ♦ తనయ! యనియె. 29

ఉ. అంతట వారలిర్వురుహ ♦ యంబుల నెక్కి కృపాణపాణులై
వింతగ నందమొంగ నఁగ ♦ వేఁటకు వెళ్ళిరి ధంధణార్భటిన్

బంతములాడుచుఁ జనక ◆ వర్గముఁ దోఁగాని సాధనాలతోఁ
జెంతలముందు వెనుకలఁబరి ◆ సిద్ధులు బోయలు గొల్చుచుండఁగాఁ
తే. జనకుఁడును శిష్యయీరీతిఁ ◆ జనివనమ్ముఁ
జొచ్చివిడిసిరి యింతటఁ ◆ జుట్టునుట్టు
హర్షలత చూచి యానంద ◆ మందు మునిఁగి
తండ్రికిట్టులు పలికెను ◆ ధామసూక్తి. 31
తే. విశ్వపతి మందిరమ్మున ◆ వేడ్క మీఱ
గుండ్రిమైపొల్చు బల్లయీ ◆ క్షోణితలము
లీలగా నావసంతుఁడిక్క ◆ నాటియిడిన
చారుతరపుష్ప గుచ్ఛమ్ము ◆ భూరివనము. 32
సీ. పలురకమ్ములపూల ◆ పరిమళమ్ములఁగూర్చి
నాసకు నొడగూర్చు ◆ నవ్యసుఖము
పలువెఱంగుల పక్షి ◆ కలరవంబులఁగూర్చి
వీనులకును గొల్చు ◆ విందుసతము
వివిధవృక్షమ్ముల ◆ వింతగా జతఁగూర్చి
యొదిగించు నిదె నయ ◆ నోత్సవమ్ము
సుమరసమ్ములనెల్లఁ ◆ జోద్యమ్ముగాఁగూర్చి
జిహ్వకుఁ దేనెచేఁ ◆ జెలువునొదవు
వెలఁది యిట్టులు చిత్రివి ◆ చిత్రగతులఁ
బరమపూరుషుమహిమా ప్ర ◆ భావిభవముఁ
దెల్లముగఁ నందఱెఱిఁగెడు ◆ తెన్ను నందుఁ
జాటుచున్నది చూడుఁడీ ◆ చారువనము. 33
సీ. ఒడలికినెంతయు ◆ వడగాలిసోఁకుచు
దుమ్ముపైఁ గ్రమ్మఁగ్రి ◆ ష్మమ్మునందుఁ

గాన నభ్యంగన • స్నానమ్ము నొనరించె
వనలక్ష్మి చక్కఁగా • వర్షమందు
నెమ్మితోఁ గూర్చుండి • నీరెండఁ జాఁపలఁ
దడియార్చుకొనె శర • త్సమయమందు
గమగమ వాసనల్ • గ్రమ్ముచుండెడునట్లు
హిమకాలమందుఁ దా • పమును బట్టెఁ
దలను నంటిన పొట్టును • దులిపి దులిపి
చిక్కు లెడలించుకొనియెను • శిశిరమందు
నెల్లనగలను దాల్చె స • ర్వోపకరణ
నెంత మెఱసెనో కనుఁగొనవ • సంతమందు. 34

తే. అడవి నొరమహద్దశ • యందుఁ బెట్టి
దానిచేఁ దన్నుఁ దనచేత • దాని నెలమిఁ
గాచుచుండును వ్యాఘ్రిసం • ఘంబు జగతి
నీశ్వరుని సృష్టివైచిత్ర్య • మేమి చెప్పుదు. 35

తే. అనెడు నంతలోన • నావలనొక వంక
భయముచేత గుండె • బ్రద్దలగుచుఁ
జెట్లమీఁద నుండి • చిన్నపిల్లలతోడఁ
గోఁతు లఱచికొనుచుఁ • గూలె నవని. 36

తే. అంత వ్యాఘ్రి మొగ మెత్తి • యుప్పతిల్లి కరుదెంచె
బోయ లదిగోఁ గొట్టుఁడు • పులిపులియని
బల్లెములను జేతఁ • బట్టి కేకలు వేయు
నపుడు హర్షలత మ • హాగ్రహమున. 37

క. పలకను వాలుం జేకొని
పులికెదుటను నిల్చె నదియుఁ • బొంచి పయిఁకిఁ దా

నలుక మెయి నెగురఁ బలకేఁ
జులుకనగా నడ్డమిడియె ♦ సూటి మెఱయఁగా

ఆ. ఇట్లు డాలు నడ్డ ♦ మిడి తన కత్తితోఁ
బోఁట్ట జీల్చనైన ♦ బొబ్బపెట్టి
భూమిమీఁద డొల్లి ♦ పుత్రప్రాణములవిడ
హర్షలతను బొగడి ♦ రందఱపుడు.

క. వీరమణీ ! రావేయని
కూరిమితో వెన్నుదట్టి ♦ కూఁతు శిరముఁ బా
మూరుకొనె మనుజనాథుఁడు
సారెకుఁగనులందు హర్ష ♦ జలములు రాలన్.

తే. అంతరాకన్న తండ్రికి ♦ నమల భక్తి
మ్రొక్కి యిట్లనెఁ బరమేశుఁ ♦ డక్క జనుఁగ
బులికి మృదుతరమైనట్టి ♦ పొట్ట నిడియెఁ
గాన నేఁ జీల్చఁగల్గితిఁ ♦ గంటి వినుతి.

తే. అనెడులోపల బోయలు ♦ వనముఁ దిరిగి
భక్తి కొలఁదిగఁ బండులు ♦ పలురకములు
పూవుఁదేనియతోఁ దెచ్చి ♦ మ్రొక్కి నిల్చి
యంత భూకాంతుఁ డెంతయు ♦ నలయనప్పు.

సీ. పనసపండులఁ గోసి ♦ తొనలుగా విడఁదీసి
యుంచె నాకునచాని ♦ నొక్క
మంచిమామిడిపండ్ల ♦ మించు కత్తినిగోసి
ముక్కలుగాఁ బెట్టె ♦ నొక్క
వెలఁగపండులయందుఁ ♦ గల గుజ్జుఁదగఁదీసి
యొక్కచో నిడియె మ ♦

పువ్వుతేనియో వంచి • పొలుపగుదొన్నెలఁ
జక్కఁగా నించెఁ దా • నొక్కఁ బోయి
యొకఁడు వీచుచు నిలఁబడె • నొక్క వంక
నొక్కఁ డేలల వినిపించె • నొక్క వంక
నొకఁడు పలురవములు పల్కె • నొక్క వంక
నొకఁడు విలువిద్దెలను జూపె • నొక్కవంక. 43

ఉ. అప్పుడు తండ్రియుఁ సుతయు • నా ఫలముల్ భుజియించుచుండఁగాఁ
జప్పున నొక్క కాకెనుము • చక్కఁగ వారలపైకి దూకినన్
గొప్పనవారిఁ గూర్చి యొక • కూరతరంబగు బాణరాజ మా
యొప్పులకుప్ప నాటెను మ • హోగ్రత దాని లలాటముచ్చిపోన్.

కం. గిరగిరఁ దిరుగుచు నిలఁబడి
తొలఁగెను ప్రాణంబులంత • దుష్టమృగంబున్
బొరిగొనిన తనసుపుత్రినిఁ
బరమాదర దృష్టిఁ జూచి • [illegible]. 45

తే. హర్షలత తల వ్రైఁదన • హస్తముంచి
యమ్మ నా కొండ్లు బ్రతుకవే • యనుచు బిడ్డ
కొండవలె వచ్చి గండమ్ము • కొనక మంచు
వలెను దాఁ దేలిపోయెను • బాలనేఁడు. 46

తే. అనిన జూచి తిరా తండ్రి • యాకులలము
తినెడు వీనికి నెంతటి • తెగువ గలదొ
యొకొక్కఁ కప్పుడు పులినేని • నుక్కడంచు
నిలను కొర్యంబు మాంసహా • రులకె కాదు. 47

జ. ప్రబలమైన బలము • పశువులకున్నను
జగతినిండ శత్రు • చయము లున్న

బుద్ధిబలముచేత ♦ భువిలోన మనుజుండు
వీనినన్నిఁ నోర్చి ♦ వెలయుచుండు. 48

తే. ఎంతబలమున్న శౌర్యమ ♦ దెంతయున్న
నొక్కజ్ఞానమ్మ చేనిది ♦ యొక్కఁడంగె
నెట్టిబుద్ధిని మనకడె ♦ నీశ్వరుండు
గాంచి సుఖముల నాతనిఁ ♦ గాంచుకొనుఁడు. 49

క. అనుచు సుఖాలాపమ్ములు
జనకునితోఁ దనయయాడు ♦ సమయమునఘ నా
ఘనముఉరిమినట్లు రవములు
మనములు సంచలనమందు ♦ మాఱ్ఱవినఁబడెన్. 50

కవిరాజవిరాజితము.

పులులిరువంకల ♦ బొబ్బలువెట్టుచు ♦ భూరిభయంకర రూపములన్
దలఁకకవచ్చెను ♦ ధైర్యవినోదులు ♦ దంష్ట్రియు బిడ్డయుదర్పముతోన్
దలరొకవంకకుఁ ♦ దర్లిరి కత్తులు ♦ దాల్చిహయమ్ముల నెక్కివ
డిన్
జెలఁగుచు బోయలు ♦ సింహనినాదము ♦ సేయుచు వెంటనుగొల్చి
చనన్. 51

ఉ. అక్కడఁ బర్వతంబుపయి ♦ నావిజయేంద్రుఁడు మాతశిక్షచేఁ
జక్కఁగ నేర్చువిద్దెల వి ♦ శారదుఁడై సమరాంగణంబునం
దక్కజమైనపాండితిని ♦ నప్పనువించి ప్రతాపభీష్ముఁడై
యక్కరుణాళునీశ్వరుని ♦ యాదరదృష్టిఁ బవిత్రమానుఁడై. 52

సీ. వీరలక్ష్మి వసించు ♦ విపుల వక్షస్స్థలం
బన వక్షము విశాల ♦ మగుచుఁ జెలఁగ
బ్రహ్మతేజంబును ♦ బ్రహ్మరంజిల్లెడు
పద్మపీఠంబయి ♦ వదనమొప్ప

నయనాబ్జములు దయా • నాట్యరంగంబులై
యొనలేని కాంతుల • నీనుచుండ
శౌర్యసాగర జన్య • సముదగ్ర వీచికా
ద్వయమున బాహువుల్ • దనరుచుండ
నూరలేమని చెప్పను • వీనులలరి
యారయని తలంపఁజేయు • నట్లు మెఱయు
భవ్యయౌవన సామ్రాజ్య • పట్టభద్రుఁ
డనుచు వెలుఁగొందె మధ్యంపు • నారురావోలె. 53
తే. ఇట్లువిలసిల్లు నావిజ • యేందుఁ డెపుడుఁ
దనకుఁ దల్లియౌ గురువయి • తనరుచుండి
యన్నివిధముల నరసెడు • నమలమతికి
నరళకరిభక్తి సేవలు • సలుపుచుండు. 53
తే. మఱియు భగవంతు సద్గుణ • మహిమఁదలఁచి
మేనఁబులకాంకురమ్ములు • మించుచుండఁ
గనులహర్ష జలమ్ములు • గాఱుచుండ
నద్భుతానంద వరవశుఁ • డగుచునుండు. 55
సీ. ఒకసారి వరమేశు • నుత్సంగ మబ్బిన
యట్లైన నెంతయు • నలరుచుండు
నొకసారి భగవంతు • నకలంక వాక్యముల్
వినఁబడినట్లైన • వీనులొగ్గు
నొకసారి తను దేవుఁ • డుద్ధరింపఁగ నెంచి
నట్లైన హస్తమ్ము • లట్టెచాఁపు
నొకసారి తనలోటు • లకు స్వామికినిసిన
యట్లైన దుఃఖాగ్ని • యందుఁగాఁగు

నిట్లునిర్మల భక్తిచే • నెనఁగుచుండి
న్యాయమార్గమ్ము లోపల • నడచుచుండుఁ
గరుణయును న్యాయ మెచ్చటఁ • గాంచునచట
సర్వమయుఁగాంచి నట్లులు • సంతసిల్లు. 56

తే. ఇట్లు తల్లినిఁ బరమేశు • నెలమితోడఁ
గొలుచుచుండియుఁ దండ్రికిఁ • గలిగినట్టి
దుర్దశఁదలంచి వైరిపై • దూఁకమెంచు
మాతయాజ్ఞ నిరీక్షించి • మసలుచుండు. 57

క. ఇటులుండఁగ నొకదినమునఁ
దటుకున నరుదెంచి సరళ • తననేత్రములన్
బొటపొట నీరుంగార్చుచు
నటమటతో నిట్టులనియె • నాపుత్త్రునకున్. 58

చ. తుదిమొదలంట విద్దెలను • దోరపుఁగూరిమి నేర్పినాను నన్
ముదమునఁ దేల్పఁగాఁదగదె • పోయిభవజ్జనకున్ మహాత్మునిన్
మదమునఁబట్టినట్టి కృప • మాలిన యాఖలునోర్చిరాఁగ నే
యిదిచను నీకుఁగాదె విజ • యేంద్ర! కుమార! వివేకసాగరా!.

తే. తల్లిదండ్రుల వెతఁ దీర్పఁ • దలఁపఁడేని
దైవభక్తిని జిత్తమ్ముఁ • దడవఁడేని
నరులనాజినిఁజీల్చి చెం • డాడఁడేనిఁ
గలుగనేటికి క్షత్త్రియ • కులమునందు. 60

సీ. ఈవిజయేంద్రుఁడే • యెల్లవిద్దెలఁ దేటి
ఖ్యాతి నర్ధికులఁ • గాంచునంచు
నీ విజయేంద్రుఁడే • యెంతయు శౌర్యంబుఁ
జూపివైరులఁ దెగఁ • జూచునంచు

నీవిజయేంద్రుఁడే ♦ యెలమిలో వీనులఁ
ఘోషించినసత్కీర్తిఁ ♦ బొందునంచు
నీవిజయేంద్రుఁడే ♦ యీశ్వర భక్తిలో
నిరతుఁడై ధర్మాన ♦ నెగడునంచుఁ
జెప్పుచుండిన నీతండ్రి ♦ చెఱనుబడిన
నతని విడిపించి తెచ్చుట ♦ యర్హమయ్యె
పూతచారిత్రమును జాటఁ ♦ బోఁగనయ్యె
యిద్ధగుణసాంద్ర! నావిజ ♦ యేంద్ర! చంద్ర! 61

క. అనినన్ జేతులు మోడిచి
జననీ నీయాజ్ఞనిట్టి ♦ జాలకయుంటిన్
గొనకీనాఁటికిఁ గలిగెను
జననము సఫలమ్ము నొందు ♦ సమయము నాకున్. 62

ఉ. మజ్జనకుం గృపామయుని ♦ మాన్యచరిత్రునిఁ బట్టినట్టియా
సజ్జనవైరిపై నడరి ♦ సంగరమందు జయించి తండ్రినీ
పజ్జకుఁ దెచ్చి మ్రొక్కెదను ♦ పాపములోఁ బరమేశు నెంచుచున్
మజ్జననీ కృపామతిని ♦ మాకిఁక దీవనలిచ్చి పంపుమా. 63

తే. అనుచు హర్షభరమ్మును ♦ నాఁపలేక
కనుల సంతోషబాష్పముల్ ♦ గ్రమ్మ ~~[illegible]~~ సుతుఁడు
జనని పాదాబ్జములవ్రాలి ♦ సన్నుతించె ~~[illegible]~~ [illegible]
దీవనలొసంగను చిత్తము ♦ దేవకిత్రై 64

క. తెమ్మా విజయేంద్ర వడిన్
దెమ్మా నిజజనకునిటకు ♦ దీవనలందై
కొమ్మా నాప్రియతనయా
పొమ్మా దేవుండునిన్నుఁ ♦ బ్రోచుననతమున్. 65

తే. వంగనేలుచునుండుము • ద్రాక్షతశౌరి
సంగరాంగణభీముండు • సరగ నతనిఁ
జేరి పోరికిఁ బురికొల్పి • భూరిజయము
గొమ్ము నాపుత్త్రరత్నమ • పొమ్ము పొమ్ము. 66

తే. అనిన దట్టినిఁగట్టి చే • హమ్ము నంటఁ
కవచమ్ము నెత్తి తలపాగ • గట్టి బాహు
పురులఁ దగిలించుకొని పాద • ములను వంచి
రక్షలను గూర్చి పరమేశు • రక్ష వేఁడి. 67

తే. ఒక్క భుజమునఁ జాపంబుఁ • జక్కఁ దాల్చి
బాణములపొది మఱియొక • ప్రక్కఁ గట్టి
యొక్క చేతను గత్తి మ • ఱొక్క చేత
డాలు గీలించి వెడలెను • బ్బాలుఁ దార్చి. 68

తే. వెడలి యివ్విధి గిరిదిగు • వీరవరుఁడు
ధరణిపయి కాల్లు మదగజేం • ద్రమ్ముఁ బోలి
యేచి మేరువు డిగ్గు మృ • గేంద్రుకరణి
భూరిశౌర్యావతారమై • పొల్చుచుండె. 69

సీ. అటహాష్లలతతాను • హయమెక్కి వేఁటాను
తఱిఁబులింగని తేజి • కరను బెదరి
భట్టునను ఱికెను • బాణవేగమ్మునఁ
బట్టనెవ్వరికేని • వశము గాక
రాళ్ళు అప్పలఁగాని • ముళ్ళగుండ్లను గాని
సరకుసేయక పాఱె • సరభసమునఁ
బరువెత్తి యిట్టులు • భట్టునఁబడఁదోసె
నామెను నంతట • నదియుఁగూలె

నంతలోపల వ్యాఘ్రంబ • దక్కైవచ్చి
యొకఁడు వెట్టిన దానిపై • కుత్తికపట్టి
గోళ్ళతోఁజీల్చి రక్తంబుఁ • గ్రోలుచుండె
మూర్ఛలోపల నకఁడన్య • మునిఁగియుండె. 70

క. అత్తెరువున విజయేంద్రుం
డత్తఱిఁ బోవుటనుబట్టి • యుప్పులినెనకన్
దుత్తముఁడై యిలఁగూలఁగ
నిత్తెఱఁగుననుండుఁ గాదె • యీశ్వరుమహిమల్. 71

ఉ. అవ్విజయేంద్రుఁ డంతఁగని • నావలఁ బోరలఁ బడ్డదానికా
పెవ్వరులేని దానిఁబర • మేశ్వరుఁ డగతి యెంచుమూర్ఛలో
నవ్విధినుండుదానిఁ దన • హస్తమునందిడి ఖడ్గమప్పుడున్
నివ్వెఱఁగొల్పుదానిఁ గడు • నెత్తుటఁదోఁగుచునుండుదానిఁదాన్

ఆ. చూచియోర్వలేక • సువ్వతెఱఁగున
నొకఁడు పరుగులోన • నెకిఁడు కొండఁ
దల్లిభద్రిలకును • దానిట్టులనియెను
జాలిపొంది యపుడె • చనెనన్నట్లు. 73

తే. అమ్మ! యొకకొమ్మ చెప్పంగ • నలవికాదు
మూర్ఛమునిఁగిన వకఁడటా! • బోరలఁబడి
గుత్తమునుబట్టి యొకపులి • గొఱుకుచుండఁ
జంపితిని మీరునామెర • క్షమింపవలయు. 74

తే. అనిన నాతని మెచ్చుచు • నాక్షణంబ
కొంతజలమును వస్త్రముల్ • గొన్నిగొంచు
సరళయును భద్రిలావీరు • సరణిఁజనిరి
హర్షలతయున్న చోటికి • నతిరయమున. 75

తే. అంత విజయేంద్రుఁడవ్వారి • యనుమతిఁగొని
తండ్రివిడిపించు కోరిక • తన్నుఁ దఱుమ
నీశ్వరునిభక్తిఁ దలఁచుచు • హృదయసీమ
వంగదేశపు మార్గంబు • వట్టిచనియె. 76

తే. అంత భద్రయుసరళయు • హర్షలతను
జేరిమెల్లఁగ నక్కన్య • చేతనున్న
ఖడ్గమునుదీసివైచిరి • గాలిపీల్వ
వెలికలఁబకుండఁ బట్టిరి • విసరిరపుడు. 77

తే. భద్ర తడిబట్టచేనామె • వదనమెల్ల
దుడిచెఁజక్కఁగ రక్తమ్ము • వొరఁగినట్టి
చోటుతెల్లను గడిగెను • శుభ్రముగను
దెల్లముగ హర్షలతయని • తేటపడియె. 78

తే. అప్పుడాశ్చర్యమగ్నయై • హర్షలతను
జూచుభద్ర మొగమ్మునఁ • జూడ్కినిలిపి
సరళపల్కెను నోభద్ర • సరగఁదెల్పు
మీమెయెవ్వరో వినెదనే • నెలమిమీఱ. 79

తే. అనినసరళకు నిట్లనె • నమ్మ! వినుము
ఈమె నామేనగోడలే • నేమిచెపుదు
దీనిమూఁడవ మాసానఁ • దీఱెఁదల్లి
పెట్టి నాయొడిలోపల • బిడ్డదీని. 80

తే. ఏనువిడనాడివచ్చిన • నీశ్వరుండు
మరల నాయొద్దకేతెచ్చి • మహిమఁజూపె
నదిగొఁగన్నులు దెఱచెనా • యాసపడుచు
నున్నదొక యింతత్రాగింతు • నుదకమిపుడు. 81

తే. అనుచు నీరను ద్రాగింప • హర్షలతయుఁ
దెల్వి చక్కఁగ వచ్చినఁ • దేజిమాలి
భద్రి నత్తాయనుచుఁ బిల్చి • పడెను మీఁద
నత్తయును గౌఁగిలించెను • హర్షలతను. 82

తే. అప్పుడన్యోన్యమును వార • లగపఱచిన
యచ్ఛమౌ ప్రేమఁ గనుఁగొని • యమల సరళ
ప్రేమసాగరుఁ బరిపూర్ణు • విమలచరితు
సర్వసాక్షిని సర్వేశు • సంస్మరించె. 83

ఆ. అంత భద్రి నడిగె • నా హర్షలత యవ్వ
డత్తయెవ్వరికి మ • హాస్మరాలు
చెప్పవమ్మ యీవి • చిత్రిస్మరిల్లను
విశ్వవిభుని మహిమ • విశదపడఁగ. 84

చ. అనుటయు భద్రి యిట్లనియె • హర్షలతా వినుమీమె ధర్మపా
లుని వరపత్ని యాపె సరళ • లోకములోపల నీమెఁబోలు సా
ధ్విని గనలేము నిన్నటను • [illegible]గనుండిన యీపులిన్ వడిన్
దునిమిన వీరుఁడీ సరిసు • చండసమానపరాక్రముం డిలన్. 85

క. అనుమాట వినినలోడనె
ఘనభక్తిని సరళపాద • కంజాతములన్
దనశిరమిడి మందారుని
తనయామణి హర్షలతకుఁ • [illegible]ఁ దెలిపెన్. 86

ఆ. అపుడు హర్షలతను • ననుపమప్రీతితో
నత్తియమ్మ వచ్చె • తేలయుడవు
ననుచు సరళ యడుగ • నబ్బాల వినిపించె
జరగినట్టి కతను • సంగ్రహముగ. 87


తే. అంత నాముప్ప్యసనుగూడి ♦ యుదగ్రిమీఁది
కరిగి సుఖముండిరిచ్చటఁ ♦ గానలోన
సార్వభౌముఁడు వేఁటాడి ♦ సరగవచ్చి
యెంత వెతకిన సుతజాడ ♦ యింతగనమి. 88

ఉ. ఆసనిరాశఁ జేసికొని ♦ హాయని వంతమునింగి యీశ్వరా!
యీసుననేను జల్పిన వె ♦ యిద్విధినన్ను దురంతచింతలోఁ
ద్రోసెనుగాని హాసకలత ♦ దోసమెఱుంగదు దాని నేలొకో
గాసిలి యార్వవ్యాఘ్రిపుము ♦ ఖంబునఁ ద్రోసితివక్కటా విధీ.

తే. అనుచుఁ జింతాఘరమ్మున ♦ నడలియడలి
చేరియాదార్చు వారలె ♦ వ్వారులేమి
సార్వభౌముండు గర్వమ్ము ♦ సర్వముడిగి
వచ్చి చేరెను మాళవ ♦ పాలుపురము. 90

మాలినీ. సరసవినుతిరక్తా ♦ సాధురక్షానుసక్తా!
దురితతతివిముక్తా ♦ దుఃఖశాంతిప్రసక్తా!
పురజన హితసూక్తా ♦ పూతసంతోషభోక్తా!
పరమపురుషభక్తా ♦ పావనాచారయుక్తా! 91

గద్య. ఇది శ్రీపరమేశ్వర కరుణాఫలిత లలిత కవితాకలిత శ్రీ రా
మలక్ష్మాంబాబుచ్చివేంక యామాత్య తనూజాత సకల
సజ్జనవిధేయ ఆదిపూడి సోమనాథ నామధేయ
ప్రణీతంబయిన శ్రీ విజయేంద్రవిజయం
బను సుప్రబంధంబునందుఁ
దృతీయాశ్వాసము.





విజయేంద్ర విజయము.

ఇష్టదేవతా ప్రార్థనము.

క. శ్రీయుత సుగుణాకారా
వ్యాయామాదిక వినోద • విద్యాధారా
న్యాయాచరణ నిపుణా
నాయక నిలచిన సూక్తి • నామోక్తిదే.

తే. అవధరింపుము విజయేంద్ర • దవ్యాధిజని
వంగ దేశపు మధ్యాన • వరలుచుండ
రంగపురి పేరుబరగిన • రాజధాని
మోదమునఁ బ్రొద్దువనవీథిఁ • బోవుచుండ.

సీ. ఎవ్వఁడో యువ్వీరుఁ • డుద్యానికరు వెంట
విద్వేష్టుఁ దలఁపించు • విధము వాఁడు
రాజపుత్రునిబోలె • రంజిల్లుచున్నాఁడు
ఎక్కె నశ్వంబేల • చిక్కదొక్కొ
బుగ్గలమీఁదను • బొల్చెడును కాంతి
బ్రహ్మచర్య ప్రభా • వమును దెలిపె
మోమున మనరాజు • పోలికయున్నది
దగ్గఱిచుట్టమై • తనరునేమొ

యనుచుజనులాడు కొనుచుండ ♦ నరిగియరిగి
నగరుఁజేరెడు సరికినా ♦ నగరవిభుఁడు
హార్మ్యమందుండి యవ్వీరు ♦ నట్టెచూచి
తోడితెమ్మని తనమంత్రి ♦ తోడఁదెలిపె. 3

తే. అంతసచివుఁడు పఱతెంచి ♦ యర్హమైన
గౌరవమొసంగి యతని భూ ♦ కాంతుకడకుఁ
దేఁగనరపతి గద్దియ ♦ దిగ్గనడిగెఁ
జేతులను మోడ్చి యల్లుఁడు ♦ చెంతనిలిచె. 4

తే. అంతనరపతి యాతని ♦ నల్లుఁడనుచుఁ
దెలిసియుండని కతమునఁ ♦ దలఁకితలఁకి
యయ్యమీరెవ్వరని పర ♦ మాదరమున
నడుగ విజయేంద్రుఁడెలమితో ♦ ననియెనిట్లు. 5

తే. మాళవముజన్మభూమినా ♦ మాతసరళ
నన్నువిజయేంద్రుఁడందురు ♦ విన్నవింతు
ధర్మపాలనరేంద్రుండు ♦ తండ్రియనిన
గట్టిగామామయల్లునిఁ ♦ గౌఁగిలించె. 6

తే. ఇట్టులాలింగనమొనర్చి ♦ యెలమితోడ
నల్లునకుఁబీఠమొసఁగియ ♦ నంతరమున
దొర్లివచ్చెడుదుఃఖమ్ము ♦ తోడనృపతి
చెలియలెక్కడనున్నది ♦ తెలుపుమనిన. 7

తే. విభుఁడుచెఱవోయెభ్రాతదాఁ ♦ బేడియయ్యె
నెచటనుండిననేమయ్యె ♦ యీశ్వరుండె
తనకుగతియనియొకయద్రిఁ ♦ తలమునందుఁ
జలుపుచున్నదియజ్ఞాత ♦ చర్యనేఁడు. 8

చ. చెలియలిభర్తకి ట్లెపుడుఁ ♦ జేసిరెఱుంగని భూమిభర్తలో
పలఁబరమేశు నిందలఁచి ♦ పాఁడిదొఱంగ నిన్యాయభర్తదా
యలచెఱలోనఁ బడ్డవల ♦ దావిడిపింపఁగఁ జెప్పుమయ్య భూ
తలమున నేమి శాశ్వతము ♦ ధర్మముఁ బాసియడంగియుంటకున్. 9

చ. అనువిజయేంద్రుపలుకులకు ♦ నాత్మను నొచ్చి నృపాలుఁడిట్లనెన్
విను తగరాధరాధరము ♦ వీఁకను దాకిఁ జయంబు గాంచునే
యనలము మీఁద నామిడుత ♦ యట్టుకడంగినఁ గ్రుందకుండునే
మనమన నెంత యారిపున ♦ మానుషతేజము ముందు నల్లుఁడా. 10

క. రారాజు పేరుఁ జెప్పిన
నేరాజును మనకుఁ దోడు ♦ నీయఁగడఁగునే
యూరక తెగియించినచో
ఘోరమ్ములు గల్గుఁగాక ♦ కొనముట్టుదుమే. 11

తే. అనిన విజయేంద్రుఁ డాగ్రహా ♦ యత్తుఁడగుచుఁ
బ్రళయచండాగ్ని వలెమండి ♦ పడుచుఁ బలికె
నాత్మగౌరవమొకయింత ♦ యైనలేదె
యకటా! క్షాత్ర మడుగంటె ♦ నవనియందు.

చ. బలములసిమ్ము సేనదరి ♦ భవ్యపరాక్రమ రేఖశోభిలన్
బ్రళయకృశానుకైవడిఁ బ్రి ♦ భావిభవంబున సార్వభౌము సే
నలమడియించినాజనకు ♦ నర్మిలిఁ దెచ్చెదఁ జూడు లీలగా
బలెబలెయంచు నందఱు స ♦ భాస్థలులన్ గొనియాడునట్లు గాన్.

తే. అనిన నల్లుని యుత్సాహ ♦ మునకు మెచ్చి
యౌర! విజయేంద్ర నీబోఁటి ♦ వీరుఁ జూచి
విజయలక్ష్మి వరింపదే ♦ విమల చరిత
కాని సామమ్మునకు మొదల్ ♦ గడఁగవలయు. 14

తే. అనుచు విజయేంద్రుఁ డిట్లనె ♦ నవనిపతికి
బలములకు శిక్ష నేర్పుచు ♦ భవ్యసరణిఁ
గొంత కాలము గడపుడు ♦ నంతలోన
నరిమనోగత మెఱుఁగనా ♦ ననిన శౌరి. 15

మత్తకోకిల.

న్యాయశీలుని ధర్మపాలుని ♦ న్యాయమే చెఱఁబెట్టఁగాన్
హేయమైతమ స్వచ్ఛకీర్తికి ♦ సిద్ధిగూర్చెఁ గళంకమున్
న్యాయమార్గము దప్పువారల ♦ కాపదల్ ఘటియిల్లెడున్
నాయనుంగు మఱందిఁ జేయుము ♦ నాఫబంధ విముక్తుఁగాన్. 16

ఆ. ఇట్లుసార్వభౌము ♦ నెచ్చరించెడు నట్లు
కమ్మవ్రాసి పంపి ♦ కడఁకఁ జూప
సైన్యచయము నెల్ల ♦ సంశిక్షితము సేయ
నల్లువశము సేసి ♦ యలరుచుండె. 17

సీ. అటఁ జక్రవర్తి దా ♦ నంతఃపురములోన
నొంటిగానుండుచు ♦ నోర్వలేని
దుఃఖాగ్నిలోఁబడి ♦ దొలుఁచు నటునిటు
వాపోయె నిట్టులు ♦ వసుమతీశ
సర్వమంగళవాసె ♦ సర్వమంగళములు
నామెతోనే పోసె ♦ నాకునవని
భద్రినస్విడ నాపె ♦ భద్రిమ్ము లెల్లను
నాఁటితోనే వీడె ♦ నాకు ధరణి
హర్షలత యోగ నాకున్న ♦ హర్షమెల్ల
యూడ్చుకొనియెగ నయ్యయో! ♦ యొంటినైతి
సార్వభౌమాంక మేల నా ♦ శౌర్యమేల
యుర్వి నాబోఁటి దౌర్భాగ్యుఁ ♦ డున్నవాఁడె. 18

క. అనివ్యాసల పడుచుఁ దేడు
జనపతిపతికి డకొవంగ ♦ జననాథుని క
మ్మను దెచ్చి యిచ్చె నొకఁడు
మనమటు హరించి చదివె ♦ సుందారుండున్. 19

తే. చదివియుంచిలి సత్యంబు ♦ చక్రినరసి
ధర్మపాలుని శీలంబుఁ ♦ దలఁచి తలఁచి
యితని నిప్పుడు వదలన ♦ రేఁపు సెల్లఁ
జులకనగఁ జూతురనుచుఁ దా ♦ నులికి యులికి. 20

తే. శౌరిలోకము కొందునే ♦ స్వర్గసుఖము
నంతలో వెతలన్నియు ♦ నంతరించు
ననుచు నిశ్చయమును జేసి ♦ కొని విభుండు
లేఖయొకటి శౌరికి ♦ లీలవ్రాసె. 21

తే. ధర్మపాలునిఁ బణముగా ♦ ధరణినొడ్డి
తొడరుచున్నాను సంగర ♦ ద్యూతమునకు
నీకు నీక్రీడలోపల ♦ నేరుపున్న
గెలిచికొనిపొమ్ము మాఱుదినిఁ ♦ బలుకులేల. 22

తే. అనుచు వ్రాసిన కమ్మను ♦ నతిరయమున
శౌరికిడఁ బంపె రణాక్షితిఁ ♦ జేరఁ బిలిచి
యాతనిని సేనలను గొల్వ ♦ నాజ్ఞయొసఁగి
యరిపురిలోన నుచితకృ ♦ త్యములనుండె. 23

తే. అచట నొకనాఁడు సరళదా ♦ నదిమీఁద
హర్షలత భద్రిలను గూడి ♦ యలరుచుండి
సుఖుఁడు దలఁపునకును రాఁగ ♦ శుద్ధచరిత
యుల్లపలుకంగఁ దొడఁగెను ♦ నెంతయుఁదమి. 24

ఉ. "నీతులఁదూఁగు మజ్జనకు • నిన్ విడిపింపఁగ రామఁ జేసిన
మాతరొ పారిసేనలన • మానుషరీతినిఁ బెంచి వైరులన్
జేతులతీఁటఁబోఁ జమరి • చెచ్చెర గెల్చెదఁ దండ్రిగారితో
నీతఱిఁ జేరి పొల్చెదను • నిర్మలభక్తిని దేవుఁ గొల్చెదన్." 25

చ. అనుచుఁ బరితాపముల్ వలికి • యాసుతుఁడేగను నేఁటి దాఁక నా
తని తెలిఁగేమియున్ గనము • తాలిమిదూలఁగఁ జొచ్చె దేవుఁడే
తనకరుణా సువృష్టిని స • దా తనభక్తులఁ బ్రోచుచుండు నా
తనిపయి భారమెల్లనిడి • ధైర్యము పూనుట యుక్తమెమ్మెయిన్.

తే. అనుచుఁ గనులను మూసి తా • నతులభక్తి
విశ్వసాక్షిని హృదయాబ్జ • వీథియందుఁ
గాంచి సంతోషమగ్నుఁడై • క్రాలుచుండె
హర్షలత యప్పుడొంటిగా • నవలికరిగి. 27

సీ. ఒకరావృక్షముక్రింద • నొంటిగాఁగూర్చుండి
తండ్రిదుర్దశలను • దలఁచి తలఁచి
ననుఁబాసి నాతండ్రి • ఘనశోకవహ్నిలోఁ
గ్రాఁగుచుండఁగ నాకుఁ • బ్రాణమిడిన
రాకొమారుఁడుపోయి • రణమునకై పిల్వఁ
గోపశోకమ్ములు • గొలఁదిమీఱ
నెట్టుదా నడరునో • యీవిజయేంద్రుండు
ఖండనమ్మున నెట్లు • ప్రజ్వరిలునో
యీశ్వరా! వీరికిద్దఱ • కెవ్విధమున
హాని రాకుండ రక్షింపు • మమితతోష
సర్వసజ్జన పరితోష • శాంతిభూష
దండములొనర్తు నీకిదె • ధర్మవేష. 28

ఆ. అనుచు హస్తలతయు • నాసరశాదేవి
వేఱువేఱు చోట్ల • విశ్వవిభునిఁ
గొల్చుచుండ భవ్య • కుంత్రుఁదానొకవంక
విమలభక్తిఁ దేవు • వేఁడెనిట్లు. 29

తే. హస్తలత విజయేందున్న • ధ్వాంగియగుచు
నలరుచుండఁగఁ జూచుభా • గ్యమ్ముమాకుఁ
ద్వరఁగఁ దయచేయవే దేవ • ధర్మభావ
శుభ్రకీర్తిరమాధవ • సుప్రభావ. 30

క. ఇవ్విధి నాముప్వురుఁగడు
మవ్యభిభక్తిం బరేశు • మదిఁగొల్చుచుఁ దా
నవ్యగ వగలం బొందక
యవ్విభు కరుణాసువృష్టి • నలరిరిగిరిపైన్. 31

ఆ. అంతవంగఁ బొల్చు • నారంగపురమున
సార్వభౌము కమ్ర • శౌరిఁ జేర
నతఁడు దానిఁ జదవి • యతికుపితుండయి
యుల్లునవేను జూప • నాతఁడార్చి. 32

చ. విరవిరభూమి తాఁ దిరుగ • తీసన ఘోటకధాటిఁ గొల్పెదన్
సరసర వైరి శీర్షణముల • సంగరభూమిని డొల్లనేసెదన్
చిఱుచిర శత్రుమధ్యమున • భీష్ముని మాడ్కి కలంచి మించెదన్
బొరిఁబొరి హాషణనీరముల • పూరము నీకనులందుఁ గొల్పెదన్.

తే. అనుచు వీరావతారమై • యదరునట్టి
యుల్లివెన్నును దట్టియో • యార్యవినుత
సనలను రెండు భాగముల్ • సేసియిడుము.
ఇట్టులుఁ జెలంగినడపుద • మిద్ధగతుల. 34

తే. అనుచు మామయెఱిఁగింప • నల్లుఁ డరిగి
సకలసైన్యంబులను రెండు • సమములైన
వ్యూహములుగాను దీర్చి • యోధవరుల
కెచ్చరిక దెల్పి శౌరిని • హెచ్చరించె. 35

ఉ. అప్పుడు శౌరి శౌరికిఁ బ్రియ • నద్భుతరీతి నలంకృతాంగుఁడై
చప్పనహేషతోఁ జెలఁగు • చారుహయంబును నెక్కి కాంతితో
నొప్పెడు చంద్రహాసమును • యోధులు మెచ్చఁగఁ జేతఁ దాల్చి తా
నప్పనఁ గోరుసేనలకు • నాజ్ఞయొసంగెను ఘాటితోఁ జనన్. 36

తే. అపుడు భేరీవిరావముల్ • హర్షమొసఁగెఁ
బటహకాహళరవములు • పర్వమిడియె
వీరభట సింహనాదముల్ • వేడ్కఁ గొలిపెఁ
జటులతరఘాటితో నేగె • సైన్యచయము. 37

క. ఆ[illegible]న్విజయేంద్రుఁడు దా
నెంతయుఁ బ్రవిమలభుజశక్తి • సిశ్వరుమదిలోఁ
జింతించి యుద్ధమునకై
స్వాంతమ్ముడరంగ నపుడు • సన్నాహుండై. 38

ఉ. చెంగున నెక్కి గుఱ్ఱమును • జేత ఖడ్గము దాల్చి సేనలన్
సంగరఘాటికిం గొలిపి • చాతుతరంబగు ధంధణార్భటిన్
బొంగుచు వెంట నంటి చనె • భూరిపరాక్రమ రేఖశోభిలన్
సింగము హస్తిపైఁ జనెడు • సెన్నున వీపుల నెచ్చరించుచున్. 39

తే. శౌరివిజయేంద్రులిద్విధి • సమరమునకు
వచ్చువిధమును వినిసార్వ • భౌముఁ డంత
వీరరణధీరు విజయేంద్రు • పైకినుఱుకఁ
బంచి శౌరినిఁ దాఁ దాఁక • నెంచి యపుడు. 40

ఉ. తెల్లనితేజి నెక్కి ప్రకటముఁ ♦ దెల్లని దుస్తులఁ దాల్చి మేనిపైఁ
దెల్లని కాంతు లీనునాక ♦ దివ్యతరంబగు ఖడ్గమూనితన్
గొల్లఁగ సేన తాంతయును ♦ గొల్వఁగ నేగెను ఢంఢమార్భటిన్
జల్లన వైరిసంఘ మెల్లువ ♦ సన్ బగులంగను శౌర్యమూర్తియై. 41

క. తనవెంటను ప్రణాక్షిరుఁడు
గొనివేలకొలంది బలముఁ ♦ గుపితుండగుచున్
ఘనుఁడగు విజయేంద్రునిపైఁ
జనియెను క్షోణీతలంబు ♦ చలియించుగతిన్. 42

ఆ. శత్రువర్తి సేన. ♦ చనుదెంచెనో లేదో
శౌరియెదురుఁడనుచు ♦ సైన్యములకు
నాజ్ఞ సేసి తాను ♦ నత్యంత శౌర్యంబుఁ
జూపఁదొడఁగె రిపుల ♦ యేపుదఱఁగ. 43

చ. నిముసములోన శీర్షములు ♦ నిండెరణాంగణమందు నెత్తురో
యనితముగాఁ బ్రవాహమయి ♦ యంతటఁ బాఱఁగఁజొచ్చె నేలపై
సమదగజంబులుం దొరలెఁ ♦ జప్పునఁ గూలెను ఘోటకావళుల్
ప్రమదమునొందె శౌరిగన ♦ భవ్యబలంబును మెచ్చెనార్చుచున్. 44

చ. జగతిని సార్వభౌముఁడను ♦ హాగరిహమున్ వహియించియద్దిరా
మదమున నిట్టార్చి ఘోరముగ ♦ మారొఁడని తానులుమాడఁజొచ్చినన్
జెదరెను వైరి సైన్యములు ♦ చెచ్చెర శౌరినిఁ బట్టె నాతఁడున్
మెదలక వ్రాల్చి శీర్షమును ♦ మేదినిఁ జూచుచుఁ బోయె దాయతోన్.

తే. ఇట్లు శౌరినిఁ జెఱఁగొని ♦ యొసక మొసఁగ
సార్వభౌముఁడు రణధీరు ♦ సలుపుదురముఁ
గనెడు వేడుక నావంకఁ ♦ జనియె నౌర!
జయము చింతల మఱపింపఁ ♦ జాలునుగద. 46

చ. అటు రణధీరుఁ డుగ్రుఁడయి ♦ యవ్విజయేంద్రుని దాఁకనాతఁడున్
బటుతర బాహుశక్తియును ♦ భవ్యపరాక్రమ లీలఁ జూపినన్
బటిమను వీడి చేవచెడి ♦ పాఱెను ఫౌజులు దండనాథుఁడున్
గటకట ! యెట్టిపాటనుచుఁ ♦ గ్రిచ్చఱి సేన మరల్చె నాజికిన్.

తే. మేఘములఁబోలెఁ గ్రమ్ముచు ♦ మీఁదకెగసి
వచ్చువైరులకును జండ ♦ వాయువట్లు
లేచి పోఁద్రోసి యవ్విజ ♦ యేంద్రుఁ డార్చె
మాతుఁ డొకింత చింతిల్లి ♦ మరలఁ ద్రోసె. 48

తే. కొండవలె మీఁదఁ బడుశత్రు ♦ కోటి కెల్లఁ
దాను శతకోటివలె నిల్చి ♦ తఱిమివైచి
పొల్చె నవ్విజయేంద్రుఁడు ♦ భూరియశుఁడు
మరగియును వైరిదండుల ♦ మఱలఁ గొలిపె. 49

తే. చీఁకటులు గ్రమ్మినట్టులు ♦ చిత్రకీర్తి
నన్ని దెసలను శత్రువు ♦ లలమికొనినఁ
బ్రబలతేజంబు చేవానిఁ ♦ బాఱఁద్రోలి
వఱలె విజయేంద్రుఁ డా గ్రీష్మ ♦ భానువగిది. 50

తే. ఎన్ని మాఱులు ద్రోసిన ♦ నన్ని మాఱుల్
తఱుముచుండెడు విజయేంద్రు ♦ ధాటిఁ జూచి
జగ్గిలిన రణధీరుని ♦ భీతి మాన్పి
సార్వభౌముఁడు శౌర్యంబుఁ ♦ జక్కఁ గొల్పె. 51

ఉ. ఆరణధీరుఁ డప్పుడు మ ♦ హాహవదోహలుఁడై చెలంగుచున్
జేరి రణాంగణంబు తన ♦ చేతికొలందిగ వైరిసేనలన్
దారుణరీతిఁ గూల్చియుఁ గ ♦ దన్ విజయేంద్రుఁడు పూని తాఁకినన్
బాఱెను నొక్కటే పరుగు ♦ నన్ రణధీరుఁడు భీరుఁడై వడిన్. 52

తే. అంతనసహాయ శూరుఁడై • యలరువాని
వీరు నవ్విజయేంద్రుని • విజయసముని
శౌర్యమును మెచ్చి నృపపతి • సత్కరింప
నెంచి యాతనికడకుఁ దాఁ • బంచెనాకని. 53

తే. పంప నవ్విజయేంద్రుఁడు • భవ్యయశుఁడు
దాను గోరినవెల్లను • దారమతిని
నిచ్చుకోరిక గలదేని • వచ్చెదనని
చెప్పిపంపిన మందారుఁ • డొప్పియంత. 54

తే. అతనిఁగొనిరాఁగ రణశూరు • నంపెనాతఁ
డెంతయును వైభవంబున • నిభముమీఁద
సంతసము మీఱఁగాఁ దెచ్చి • చక్రవర్తి
కడకుఁ జేర్చిన నాతఁడు • గడుఁబ్రియమున. 55

తే. చారుతర కీర్తి మొసఁగియో • శౌర్యజలధి
నిన్నుఁబోలినవీరునే • నెన్నఁడుఁగనఁ
గోరు నీకోర్కెల్లను • గూర్తునిత్తు
ననిన విజయేంద్రుఁడెంతయు • హర్షమంద. 56

క. నెఱనున్న మాన్యపాలుని
ధరణీధవచంద్రు వదలి • దయచూపుమనన్
సరగున నశౌరిని నాతని
సరసన్ రప్పించియుంచె • సముపీఠమునన్. 57

ఆ. అంతసార్వభౌముఁ • డవ్విజయేంద్రుని
నెలమితోడఁగని మ • [illegible]మికోర్కె
కలదొ తెలుపుమన్నఁ • గరకంజములు మోడ్చి
నను ననుగ్రహింపు • జనపనాసఁగె. 58

తే. అనిన నాశ్చర్యమగ్నుఁడై ♦ యన్నరేంద్రుఁ
డన్న! నీవంటిశూరునిఁ ♦ గన్నవానిఁ
దెలుపుమన విజయేంద్రుఁడు ♦ దేవవినుము
ధర్మపాలుఁడు నాతండ్రి ♦ ధర్మమూర్తి. 59

తే. అనినహర్షంబు నాఁపంగ ♦ నలవిగాక
గద్దియనుడిగ్గి విజయేంద్రుఁ ♦ గౌఁగిలించి
సింహమున కెప్పుడును భువి ♦ సింహమేకద
పుట్టుననియుబ్బి పలుకుచు ♦ భూవరుండు. 60

తే. తత్క్షణంబున రప్పించి ♦ ధర్మపాలు
నచటి విజయేంద్రునింజూపి ♦ యార్యవినుము
నిన్నుఁజెఱనుండి విడిపింప ♦ నెన్నఁగాని
భూరిశౌర్యంబుఁ జూపిన ♦ పుత్రుఁడితఁడొ. 61

తే. అనిన జనకునివరపాద ♦ వనజములను
వ్రాలి విజయేంద్రుఁడానంద ♦ వార్ధిమున్గి
మత్తరోలంబరాజంబు ♦ మాడ్కినున్నఁ
బలికె జనకుండు తనయులే ♦ వంగనత్తు. 62

ఉ. వింతగ శౌర్యమున్నెఱపి ♦ వీరవరేణ్యులు మెచ్చఁబోవయ
త్యంతముదావహంబగు మ ♦ హాయశముంగడియించి మించినట్
శాంతమహాసముద్రమున ♦ సారెకుఁ దేలఁగఁజేసి తౌరనీ
వెంతటివాఁడవైతి విజ ♦ యేంద్రకుమార వివేకసాగరా! 63

తే. అనుచుఁగౌఁగిటఁజేర్చియో ♦ యనుఁగుబిడ్డ
భద్రభద్రమ సరళకు ♦ భవ్యయశకు
సేమమాయన వినిసార్వ ♦ భౌముఁడపుడు
వగచుచును ధర్మపాలుని ♦ మొగముఁజూచి. 64

తే. భద్రనడిగెద నీవు నా ♦ భవ్యచరిత
జాడ దెలిసినఁ జెప్పవే ♦ సాధువినుత
యనిన నేనే మెఱుంగను ♦ దనయుఁ డితఁడు
దెలిసియుండఁగ నోపును ♦ దేవ యనిన. 65

తే. సార్వభౌముఁడు విజయేంద్రు ♦ సరగఁ జూచి
భద్రజాడ నెఱుంగవే ♦ భవ్యకీర్తి
యనిన భూపాలు రిర్వురు ♦ నలరి నిట్లు
తెలిపె విజయేంద్రుఁ డంతయుఁ ♦ దేటపడఁగ. 66

క. మీరలు జనకునిఁ జెఱఁగొన
హారావళిఁ జేరియుంటి ♦ మప్పటి నేనున్
జారుమతి మాత సరళయుఁ
గారుణ్యాంబునిధి భద్ర ♦ గడప్రసదనముల్. 67

క. మాతను శిక్షను జెఱఁగితి
నా తల్లి యనుజ్ఞఁ గాంచి ♦ యటరంగపురిన్
నేతను శౌరినిఁ జేరితి
నీతీరునఁ గార్యజాత ♦ మెల్లనడిపితిన్. 68

క. ఇంతకు భగవంతునిదయ
యెంతయుఁ గారణముగాన ♦ నెచ్చినభక్తిన్
జింతింతము మనమనముల
నింతింతనరాని యట్టి ♦ యీశ్వరుమహిమల్. 69

తే. అనిన నుర్వీశులిర్వురా ♦ యనఘు మెచ్చి
శౌరి కెంతయు సత్కృతి ♦ సలిపిరంత
సరళ భద్రిలఁ గొనిరాఁగ ♦ సంభ్రమమునఁ
బైఁడి యందలముల సార్వ ♦ భౌముఁ డంపె. 70

ఆ. అంతఁ జక్రవర్తి ♦ యా ధర్మపాలునిఁ
జూచి యిట్టులనియె ♦ శుద్ధచరిత
పెట్టరాని పాట్లఁ ♦ బెట్టిన వాఁడను
అంతకుఁడను ఘోర ♦ హంతకుఁడను. 71

తే. సరళ నా కారణమ్మున ♦ జాలిఁ బడియె
భద్ర నాకతమునఁ జాల ♦ బాధపడియె
శౌరి ననుఁ బట్టి యింతక ♦ ష్టమ్ము పడియె
నక్కటా! యిన్నిటికి మూల ♦ మైతి నేను. 72

ఆ. అనుచుఁ బరితపించు ♦ నా సార్వభౌముని
వంతఁ జూచి ధర్మ ♦ పాలుఁ డంతఁ
గిడులోన మేలు ♦ గీలించు పరమేశు
మఱచి యిట్లు మీరు ♦ మఱుఁగఁ దగునె. 73

తే. అనుచు నోదార్చె నంతట ♦ నందఱరిగి
మాళవేంద్రుని నగరాన ♦ మానవతుల
సరళ భద్రల రాకకై ♦ చాలఁ దమిని
నెదురు చూచుచు నుండి రు ♦ ర్వీశతిలక. 74

సీ. అక్కడఁ గొండ్సై ♦ నొక్కదినమ్మునఁ
పురుషుఁ డొక్కఁడు వచ్చి ♦ సరళఁ జూచి
యమ్మ! చొక్కపుపైఁడి ♦ యంచలమ్ములు రెండు
సార్వభౌముఁడు పంపె ♦ సరగ మీకు
ననినలోఁ గలఁగియు ♦ నామె ధైర్యము నూని
కమ్మ యేదైనను ♦ గలదె యనిన
విజయేంద్రుఁ డన్నహా ♦ వీరుఁ డిచ్చెను దీని
ననుచుఁ జేతను బెట్టె ♦ నతఁడు లేఖ

నంతహర్షలతయు • నాభద్రిలగని చెంచి
కమ్మ యెవరునాతి • యమ్మ యనుచుఁ
దన్నుఁజేరి మిగులఁ • దమితోడ నడిగిన
సరళ విగ్రహగను • జనివెనిట్లు. 75

తే. అమ్మ! సర్వేశు కరుణచే • నమరెజయము
సార్వభౌముఁడు జనకుని • సత్కరించె
నెల్లరము మీదురాక కై • యెదురుచూచు
చున్నవారము. ఇదిపుత్రి • విన్నవమ్మ. 76

కవిరాజవిరాజితము.

అనివినిపించిన • నందఱు నీశ్వరు • నప్పుడుచిత్తసరోజములన్
గనికొనియాడిరి • గానముచేసిరి • కాలమువుచ్చిరి ప్రార్థనలన్
ననలనుదాల్చిరి • నవ్వులఁజేసిరి • నవ్యఫలాళి భుజించిరెసన్
మనములరంగను • మాళవభూమికి • మానినులేగఁ దొడంగిరటన్.

ఆ. భద్రహర్షలతలు • భాగ్యనాకయందు
లమ్మనెక్కె సరళ • నెమ్మిమీఱ
నొక్కయందలమ్ము • నెక్కెను బోయలు
ననలఁబోత మోచి • కొనుచుఁజనిరి. 78

ఆ. కొంతసేపు భద్రఁ • గూడి హర్షలతయును
గొంతసేపు సరళఁ • గూడియుండు
నిట్లు హర్షలతయు • నిద్దఱను హర్షన్
మిగుమనుంటెఁ గూర్మి • నెడపడదప. 79

తే. హర్షలత తన్నుఁ జేరిన • యప్పుడుభద్ర
బాల! చూడవె యిదినీవు • పట్టుచోటు
అదిగో విజయేంద్రుఁ దప్పులి • నట్టిచంపి
యూర్మిళానిన్ను రక్షించి • నట్టిచోటు. 80

ఆ. అనిన హంసగాలతయు ♦ నామె వంకను జూచి
నాదు జనకుకడను ♦ నన్నుఁ గూర్చి
యదియాకరుండు ♦ హంసగాంబు మీఱఁగాఁ
జెప్పియుండు నేమొ ♦ చిత్రచరిత. 81

తే. అనిన నాభద్ర కోడలి ♦ నలరఁ జూచి
యమ్మ నినుఁ గూర్చి యేమియు ♦ నతఁ డెఱుఁగఁడు
గాన నెట్టులు దెలుపంగఁ ♦ గలఁడు చెప్పుము
కాక యాతఁడు నిస్పృహుఁడు ♦ కార్యపరుఁడు. 82

తే. అమ్మ హామ్మని సుగుణగ ♦ ణమ్ము తెన్న
నలవిగా దానికి సాటి ♦ యితఁడె జగతి
నన్న దెఱుఁగఁడు నీవిట ♦ నున్నమాట
యందలమ్మల రెంటిసే ♦ యుంపియుంట. 83

ఆ. అనిన హంసగాలతకు ♦ నవ్విజయేంద్రుని
యందుఁ జెప్పఁగాని ♦ యింత ప్రేమ
మనసునందుఁ గలిగె ♦ మఱియది పొంగెనాఁ
గనులనుండి జాఱెఁ ♦ గంకణములు. 84

తే. అంతఁ దాహంసగాలతనోయి ♦ యాసరళను
సరస సల్లాపములఁ దేల్చి ♦ చారుఫణితి
మాళవము చేరువగుటను ♦ మరలివచ్చి
పట్టరానట్టి తమితోడ ♦ భద్రఁజేరె. 85

తే. అన్న తన్నెట్లు చూచునో ♦ యనెడుభీతి
భద్రవెలవెలఁ బోయిన ♦ బాలచూచి
యత్తనినుఁ గూర్చి మాతండ్రి ♦ యడలుచుండు
నీవు భయపడకమ్మ ని ♦ న్నెమ్మిఁ గాంచు. 86

తే. అనుచునోదార్చుచుండఁ బూ ♦ ర్వాదిశ్రి కడకు
నేఁడువింతలలో వింత ♦ నెగడునంచుఁ
జూచువేడ్క్రను జనుదెంచె ♦ సూర్యుఁడంతఁ
బల్లకులు రెండు పురములో ♦ పలికివచ్చె. 87

తే. సరళయుండిన పల్లకి ♦ సత్వరముగ
ధర్మపాలుని మేడకుఁ ♦ దరలిపోయె
హేమలత భద్రిలుండిన ♦ యందలమ్ము
నార్యభామిని సౌధరా ♦ జమును జేరె. 88

తే. ధర్మపాలుఁడు శౌరితోఁ ♦ దనయుతోడ
సరళరాక నిరీక్షించి ♦ సంభ్రమమున
మెట్లదరినిల్చి యుండ నా ♦ మెలఁతమిన్న
పల్లకినిడిగ్గి యొలమితో ♦ భర్తఁగాంచి. 89

తే. కాళ్ళఁ దానాశ్రిలి కన్నీటఁ ♦ గడుగుచుండ
ధర్మపాలుఁడు హర్షాశ్రు ♦ ధారచేత
నామె కభిషేక మొనరించి ♦ యలరుచుండి
యాంతయును బ్రీతితోనెత్తి ♦ యిట్లుపలికె. 90

చ. పరమపతివ్రతాసరళ ♦ భవ్యచరిత్రవు నీవుపుత్రునిన్
నిరుపమ శౌర్యవంతునిగ ♦ నిర్మలధర్మ పథానువర్తిగాఁ
గరమనురక్తిఁజేసితివి ♦ కష్టములన్నిటి కోర్చిభర్తదా
శరణమొసంగి నట్టిసతి ♦ సర్వవిధంబులఁ బ్రోచిమించితౌ. 91

తే. అనినఁ బతిఁ జూచిసరళయో ♦ యమలచరిత
యినునికిరణాళి యెంతయు ♦ నిందునందుఁ
బ్రతిఫలించెడు కరణిస్వ ♦ భావముగను
బతిగుణమ్ములె సతియందుఁ ♦ బ్రతిఫలించు. 92

తే. అనియనంతరమునఁ దన ♦ యన్న కెరఁగి
యుచితరీతిని నుపకృతి ♦ నుగ్గడించెఁ
వినయుఁ డెంతయు భక్తితోఁ ♦ దనకు మ్రొక్కఁ
బ్రకట కరుణాకటాక్షమా ♦ లికలఁ దనిపె. 93

తే. అంతనందఱు భర్మహ ♦ ర్మ్యాగ్రమునందుఁ
జేరి భగవంతు ననుపమ ♦ చిత్రమహిమ
లెంచి యెంతయు నెలమితో ♦ నెసఁగుచుండి
రచట రారాజు భద్రకీర్తి ♦ యెంతయుఁ దమి. 94

తే. మోసలను వేచియుండఁగా ♦ మునుమీఱి
నందలముఁ దెచ్చి దించిరి ♦ యందునుండి
మించు మించినయట్టులు ♦ మెలఁత యొకతె
వచ్చి తనమీఁదఁ బడుచువి ♦ భ్రమముఁ గొలిపె. 95

తే. ఇంతలో భద్రవనకాళ్ళ ♦ కెరఁగి నిలిచె
నట్లు తనమీఁదఁ బడినయా ♦ యున్నమిన్న
నతఁడు చక్కఁగ నీక్షింప ♦ హర్షలతగ
నగపడిన మగఁడయ్యెను ♦ హృద్భ్రాంతి. 96

తే. మాటిమాటికిఁ జూచును ♦ మాటలుడుగు
సత్యమో లేక యిది నాకు ♦ స్వప్నమో యను
వ్యాఘ్రముఖమునఁ బడినట్టి ♦ బాలయెడ
బ్రదికి వచ్చుట యిది యేమొ ♦ భ్రాంతియనును. 97

తే. ఇట్లుకొంత వితర్కించి ♦ యెదుటనున్న
హర్షలతఁ జూచి నిజముగా ♦ హర్షలతవె
యనిన నా హర్షలతయనె ♦ జనకుఁ గాంచి
యంతకంతకు నాశ్చర్య ♦ మతిశయిల్ల. 98

తే. హర్షలత నేను నాఁడు ని ♦ న్నడవిలోన
వదలి హాయిమెక్కి పోవుచో ♦ వ్యాఘ్రముఁ గని
బెదరి గుఱ్ఱము నను గడు ♦ వేగముగను
దూరముగఁ దీసికొనిపోయి ♦ త్రోసె నవని. 99

తే. మూర్ఛవోయితి నంతలోఁ ♦ బులి మహోగ్ర
గతిని గుఱ్ఱంబుపై దూఁకి ♦ గండుమీఱి
చంపి భక్షించుచుండెను ♦ జనక వినుము
మీఁదికత యత్త తెలుపును ♦ మీరు వినుఁడు. 100

తే. అనిన మందారుఁ డో భద్రి ♦ యాగ్రహంబు
నెల్ల విడనాడి మన్నించి ♦ యెలమితోడ
నింతయును వీనికంతయు ♦ నెఱుకసేసి
మోదవార్ధిలోపల ♦ ముంపవమ్మ. 101

తే. అనిన సాదరమున భద్రి ♦ యున్న వినుము
నీవు కినిసిన కతమున ♦ దేవదేవు
మహిమ యింతయుఁ జూపెను ♦ మహిమ నాకుఁ
దక్కెఁగావున మీకుఁ గృ ♦ తజ్ఞురాల. 102

సీ. మీరలు ధర్మాత్ములు నటు ♦ మించి చెలఁగఁగొన నేను నా విధిఁ
మూలమునఁ బొక్కుచున్న నను ♦ దుఃఖమునుండి తరింపఁ జేయఁగాఁ
గారిమి మాళవేంద్రసతి ♦ గోర్చ్చిన నాకభయంబు నిచ్చి తా
ధీరతఁ బుత్రితోడ నను ♦ దీనను దోడ్కొనిపోయి కానలోఁ. 103

క. హారావళి నరిపై దాము
ఘోరాత్మంబైన కరుణఁ ♦ దద్దయుఁ బ్రోచెన్
నీరుగ రణశూరునిగను
దారునిగా జేసెఁ దనయు ♦ ధర్మాత్మునిగాన్. 104

క. తనయున్న శౌరిసాయకముఁ
గని మిన్నైఁ గవిసి జయముఁ ♦ గాంచి తన పతిన్
గొనిరమ్మని విజయేంద్రునిఁ
దన తనయుని నంపె నపుడు ♦ ధైర్యోద్ధతుఁడై. 105

క. చని గిరి దిగి కాననమునఁ
గని సత్త్వముఁ దినెడు పులిని ♦ ఖండించి వడిన్
గనుఁగొనె నచ్చేరువందున
మనమున మూర్ఛిల్లినట్టి ♦ మును హర్షలతన్. 106

ఆ. అంత మరలి జనని ♦ కంతయుఁ దెల్పిన
నతనివెంట వచ్చి ♦ హర్షలతను
సరళ దేర్చి కాచె ♦ సాధ్వీశిరోమణి
యామె సుగుణగణము ♦ లేమి చెప్పుదు. 107

తే. మీఁదివృత్తాంత మెల్లను ♦ మీకు దెలుప
యనుచుఁ జెప్పిన మందారుఁ ♦ డలరి యలరి
యమలభద్రిను దాఁగొని ♦ యాడియాడి
నెమ్మితో హర్షలత తల ♦ నిమిరి నిమిరి. 108

చ. తనపరువేమి చూడక యు ♦ దారత నూళ్లనపాలు పాలికిన్
జని సరళాసతీమణికిఁ ♦ జక్కఁగఁ జాఁగిలి మ్రొక్కి సాధ్విరో
నిను నుతియింప నేరను నె ♦ నేరము లెల్ల క్షమింపవమ్మ నా
యనుజతనూజలన్ మనిచి ♦ నట్టి కృపామృతవార్ధి వమ్మరో.

క. అను సార్వభౌముఁ గనుఁగొని
యనఘా నీ విట్లు మమ్ము ♦ నగ్గింపంగాఁ
జనునే పరమేశ్వరు కృప
మనయందఱపైనఁ గురియ ♦ మనుదుముగాదే. 110

క. అని సరళపలుకు నాతఁడు
గనుఁగొని విజయేంద్రు వంకఁ • గారుణ్యనిధీ
నిను నేమని పొగడుదు నా
తనయుకుఁ బ్రాణంబు నిడిన • దాత విధాతా. 111

ఆ. అనినఁ జెల్లపోయి • యవ్విజయేంద్రుఁడు
సార్వభౌముఁ జూచి • సత్యముగను
నేను గావలేదు • నీపుత్రి చెప్పుడు
మూరకేల నన్ను • నుగ్గడింప. 112

ఆ. అనినఁ దనయుఁ జూచి • యాసరళాదేవి
నాఁడు పులినిఁ జంపి • నాకు నీవు
మూర్ఖుఁడన్న నట్టి • పొలఁతిఁ జూపితిగద
యామె యితని సుతర • హర్షలతర. 113

ఆ. అనినఁ దల్లిపలుకు • లాలించి విజయేంద్రుఁ
డూరకుండెనంత • నుచితరీతి
ధర్మపాలుసరసి • దయ శౌరిఁగన్గొని
చక్రవర్తి మరలె • సౌధమునకు. 114

ఆ. అంతభద్రవచ్చ • యున్నను దాఁ జూడ
నెంతచిత్రమమ్మ • యీశుమహిమ
మనుచు దేవుఁదలఁచి • యాసార్వభౌముండు
భద్రకీర్తులనియె • భవ్యఫణితి. 115

ఆ. తల్లిభూజ్యారాలు • తండ్రియు ధన్యుండు
ఎల్లసుగుణములకు • నిల్లుఁబోలి
యలరుచుండు పుత్రిఁ • డవ్విజయేంద్రుఁడు
వీరి చుట్టరికము • విజయకరము. 116

తే. హర్షలత విజయేంద్రుని ♦ హర్షమూని
వనశఁ బ్రాణంబొసంగిన ♦ ధన్యయితని
దేవియగుటకు నొప్పనే ♦ తెలుపుమనిన
నన్న! యతఁడన్నఁ బ్రాణమ్ము ♦ హర్షలతకు. 117

తే. అనుచు భద్రి రోజింగింప ♦ నాత్మనలరి
సచివురణాధిరుఁ బిలిచి యో ♦ సఖుఁడ పోయి
కనుఁగొనుము ధర్మపాలునిఁ ♦ గలసి మెలసి
వేడ్కఁ గలదేమొ నాలోడ ♦ వియ్యమంద. 118

తే. అనుచు మందారుఁ డంపిన ♦ నయ్యమాత్యుఁ
డేగి మాళవభూపతి ♦ నేకతమునఁ
గలసి సంగతులన్నియుఁ ♦ దెలుప నతఁడు
సతిసుతులఁ గాంచి యోజించి ♦ సమ్మతించె. 119

సీ. ఆవార్త విని సోఁకి ♦ నాసార్వభౌముండు
హర్షమ్ముతోఁ బొంగి ♦ యతులగతుల
నగరంబుఁ గైసేసి ♦ నరనారు లందఱ
రప్పించి విందుల ♦ నొప్పనుంచి
శృంగారలక్ష్మి వ ♦ సించు మందిరమునఁ
గాంచ్లమంటపమును ♦ వింతఁగూర్చి
వివిధవాద్యమ్ములు ♦ వివుల స్వనమ్ముల
వీనులవిందు గా ♦ వింపఁజేసి
హర్షలత హర్షలతయైన ♦ నలరునట్లు
మణిమయాభరణమ్ముల ♦ మహిమగూర్చి
భద్రితనకెంతయును సాయ ♦ పడుచునుండె
జనులనందఱ నానంద ♦ జలధిఁ దేల్చె. 120

తే. అంతయును సిద్ధమని తెల్పు • నదురువేట్లు
పేర్మిల భేరీరవంబులు • లీల మ్రోయ
సర్వభూషణములఁ దాల్చి • సంభ్రమించి
ప్రీతిఁ దలిదండ్రులకు మ్రొక్కి • పెండ్లికొడుకు. 121

సీ. కుంజరమ్ముల నెక్కి • కూర్మితో నిరువంకఁ
దండ్రియు శౌరియుఁ • దరలిరాఁగఁ
బైఁడియందల మెక్కి • పరమసంతోషానఁ
బూజ్యురాలౌ మాత • పొల్చిరాఁగ
నాశ్వికుల్ వెనుముందు • నత్యంత భక్తితో
సంగరక్షకులయి • యలరిరాఁగఁ
బూర్ణచంద్రుఁడు నింగిఁ • బొంగితఁ జూడఁగా
బ్రజలు వేడుక తోడ • బలసిరాఁగ
భద్రకరిమీఁద మణిమయ • ప్రభలనీను
పసిఁడియంబారి పైనుత్స • వమున వెడలి
వైభవమ్మున శ్రీసార్వ • భౌము గృహము
వచ్చిచేరెను మంగళ • వాద్యమొలయ. 122

ఆ. అంతఁ జక్రవర్తి • యవ్విజయేంద్రుని
సంభ్రమమునఁ దెచ్చి • చారుమండ
పమునఁ జేర్చె నంత • భవ్యతేజముతోడ
హాషణలతయు వచ్చి • యమలభక్తి. 123

తే. కరుణఁ గాంచిన విజయేంద్రు • చరణములను
జారువీక్షణపుష్ప మం • జరుల చేతఁ
బూజలొనరించి యొనరించి • పూర్ణమైన
తనకృతజ్ఞతఁ జూపుచుఁ • దనరుచుండె. 124

సీ. అప్పుడాచార్యుఁడ • య్యందఱి హృదయానఁ
బరమేశ్వరుని భక్తిఁ • బాదుకొల్ప
ధ్రువతారఁ బోలుచు • ధ్రువముగా గార్హస్థ్య
ధర్మమ్ము లోపలఁ • దనరుఁడంచు
నావసిష్ఠుని తోడి • యా యురుంధతిమించి
యన్యోన్యమును బ్రీతి • నలరుఁడనుచు
నెల్లరుదీవించి • యెలమితోఁ బువ్వులు
జల్లునఁ దమమీఁదఁ • జల్లుచుండఁ
వధువరుఁడును భగవంతు • భక్తిఁదలఁచి
దృఢతరంబగుమతినిఁ బ్రతిజ్ఞ సలిపి
పాణిపీడనమును సప్త • పదిని జరపి
పెద్దలకు మ్రొక్కి పొల్చిరి • పీఠములను.

ఉ. అప్పుడు రాజులందఱును • హర్షముతోఁదను జూచుచుం
డప్పునరాజరాజుతన • చారుకిరీటముఁ దీసి ప్రీతితో
నొప్పుగనల్లుశీర్షమున • నూర్జితరీతినిఁ జక్రవర్తివై
యొప్పుమటంచుఁ బెట్టెఁదనఁ • యోగ్యతనందఱు మెచ్చఁ

ఆ. అంతఁగుసుమవర్ష • మంతటఁగురిసెను
విజయభేరిమ్రోసి • వేడ్కఁగొలిపె
జనులుసలుపునట్టి • జయజయనాదముల్
కొలఁదిమీఱెభద్ర • కోర్కిదీరె.

తే. హర్షలతవిజయేంద్రుల • హర్నిశంబు
నేకహృదయంబుతోఁబర • మేశుఁగొల్చి
ప్రజలసౌఖ్యాబ్ధిఁ దేల్చుచుఁ • బ్రబలుచుండి
శుభములెల్లనుబడసిరి • సూర్యభూప.

తే. ధర్మపాలుఁడవీవునీ ♦ ధర్మపత్ని
యెన్నసరళయె యవ్విజ ♦ యేంద్రుఁడనఁగ
నీసుపుత్రుండు గావున ♦ నిఖిలశుభము
లిచ్చి ప్రోచుత మిముఁబర ♦ మేశ్వరుండు. 129

మాలిని.

సురుచిరగుణమూర్తీ ♦ శుద్ధమార్గప్రవర్తీ
విరతపరిజనార్తీ ♦ విద్వదానందమూర్తీ
అరితతిసమవర్తీ ♦ హర్షరాజానువర్తీ
పరమధవళకీర్తీ ♦ భక్తిసౌధాగ్రవర్తీ. 130

గద్య.

ఇది శ్రీ పరమేశ్వరకరుణాఫలితలలితకవితాకలిత శ్రీ రామలక్ష్మాంబా బుచ్చివేంకయామాత్యతనూజాత సకలసజ్జనవిధేయ ఆదిపూడి సోమనాథనామధేయ ప్రణీతంబయిన శ్రీ విజయేంద్ర విజయంబను సుప్రబంధంబునందు సర్వంబును జతుర్థాశ్వాసము సంపూర్ణము.




Sujanaranjani Printing Works, Cocanada.

శ్రీ

సతీకథామఞ్జరి

ఇది

శ్రీ గుండు అచ్చమాంబికాప్రణీతము.



ఏతద్గ్రంథకర్త్రి
మేనమామయు గోదావరిజిల్లా రిజిష్ట్రారు
నయిన
గుండు వాసుదేవశాస్త్రిచే

టీకతోఁ

[illegible]బ చరిత్రము.



1 సంపుటము.



కాకినాడ

1907

[వెల [illegible] లు.

శ్రీరస్తు

విషయసూచిక.

శ్రీపరబ్రహ్మణే నమః.

పీఠిక.



శ్రీ పరమేశ్వరావతారములును, సత్పురుషుల చరిత్రంబులును, సాధ్వీమణుల కథలును, గల 'శ్రీసత్కథామఞ్జరి' యను నీగ్రంథము, చిరంజీవినియు, నా మేనఁగోడలు నగు గుండు అచ్చమాంబికచే నా కేండ్ల క్రిందటనే విరచిత మయ్యెను; గాని, యింత దనుకఁ గారణాంతరముచే ముద్రాయితము కాలేదు. అందు నియ్యది మొదటిసంపుటము. ఇందుఁ గథకు నిరువది యేడు పద్యములు గలతొమ్మిది కథలు గలవు.

పండితాగ్రేసరులగు మహనీయుల కేతద్గ్రంథకర్త్రి యొనరించు పద్యరూపక మగు విజ్ఞాపన:—

చ. ఇలఁ గలసత్కవి ప్రకర * మెంతయు లక్షణవేత్తలై సభా
స్థలులఁ జెలంగు పండితవి * తానము లుందమకూర్మిపుత్త్రి యుం
జెలియలుఁ గాఁ దలంచి ననుఁ * జిత్తముల న్గరుణించి తప్పుల
న్గలిగినఁ జూచి దిద్దుదురు * గాత క్షమింతురు గాత నిచ్చలున్ !!

కాకినాడ,
10-4-07.

ఇట్లు
గుండు వాసుదేవశాస్త్రి.

శ్రీ సత్కథామఞ్జరి.

శ్రీ రామకృష్ణులచరిత్ర.

క. శ్రీరామకృష్ణు లఘుజా
డ్యారిసురభిషక్సుయోధు లై దేవకికిన్
శూరవసుదేవునకు యదు
వీరులు పుట్టిరల శేష విష్ణ్వంశములన్.

ఉ. ఖ్యాతిని రోహిణీజనని గర్భము ప్రోచెను రాము నయ్యశో
దాతనయ న్మహాప్రకృతిఁ దాఁ గొని కృష్ణుని డించి వచ్చి ప్రా
ణాతురుఁ డైనశత్రునిభయంబున రక్షణ జేసెఁ దండ్రి క్రో
ధాతిశయోగ్రరూపధరుఁ డై కనెఁ గంసుఁడు తత్కుమారికన్. 2

చ. పొగిలెడి దేవకీవనిత పొత్తిటిబిడ్డను ఱాతిపైఁ దలం
బగులఁగ నీడ్చి కొట్టిన నభంబున వెల్గుచు నిల్చి మాతులుం
దెగడుచు యోగమాయ తనదివ్యశరీరము దాల్చి సద్విమా
నగమన యయ్యెఁ గృష్ణుఁ డిట నందయశోదలబిడ్డఁ డై మనెన్. 3

చ. కలఁక జనించు నెమ్మదిని గంసుఁడు పూతనపేరిరక్కసిం
బిలిచి మహీస్థలిం బురిటిబిడ్డలఁ జంప విధించి యంపినం
జలమున దానిరక్తము విషంబును బ్రాణములున్ హరించెఁ గ
న్నులయిన విప్పలేని తఱి నోరు నెఱుంగని కృష్ణుఁ డత్తఱిన్. 4

సీ. మూఁడవనెల నిండువేడుక యగునాఁడె
బండిరక్కసుఁ దన్నఁ గండడంచెఁ

బదిరెండునెలలు నేర్పడునాఁడె సుడిగాలి
రక్కసు జటాకృతి నుక్కడంచెఁ
దల్లికి నావులిం తను మన్ను దినునాఁడె
విశ్వరూపము జూపి వింత గొల్పె
గర్గునిచే నామకరణాదుల గ్రహించి
యగ్రజుతో నాట లాడఁ జొచ్చె
గీ. నమరముని శాప యక్షవృక్షములఁ గూల్చెఁ
బండ్లు గొని యిచ్చు వెల మణిపఙ్క్తిఁ జేసె
జడుపు దీర్చిన తల్లికిం జనవు చూపె
ఘనుఁడు బాలకృష్ణుఁడు బృహద్వనమునందు. 5
ఉ. వేవురురక్కసు ల్పరిభవింపఁ దలంచుటఁ జూచి భీతిచే
గోవులు గోపసంతతులు గొల్వఁగ నందుఁడు పల్లెనుండి బృం
దావనసీమఁ జేరె యమునానది చెంగట నాటలాడుచుం
దీవిగ రామకృష్ణులు నటించిరి బాలురఁ గూడి వేడుకన్. 6
సీ. వత్సాసురునిఁ జిత్ర వధ జేసి బకదైత్యుఁ
జెండి యఘాసురుం జీల్చి వైచె
బ్రహ్మమనోగర్వ భంగంబు గావించి
ధేనుకాసురబలోద్దీప్తి నాపె
మాయాప్రలంబదుర్మద నాశన మొనర్చి
గోగోపకప్రాణకోటిఁ బ్రోచె
కాళీయఫణిదర్పఖండనం బొనరించి
కార్చిచ్చుమ్రింగి సంకటము దీర్చె

ధర్మవిధిఁ గన్యకావస్త్రతతి నొసంగ
మునిసతీదత్త సత్రాన్నమును భుజించె
యమరతతి మెచ్చ గోవర్ధనాద్రి యెత్తె
కృష్ణుఁ డింద్రశక్తి హసించి కీర్తికెక్కె. 7

వరుణునిదూత నందుని నవారణఁ గైకొని పోవఁ దత్పురం
బరుదుగఁ జొచ్చి కృష్ణుఁడు తదర్హసమర్చన లంది తండ్రి సం
బరమునఁ దోడి తెచ్చి మహిమాస్పదమై తగువిశ్వరూపముం
గరుణను జూపి గోపకుల గౌరవసంపద గాంచె దక్షుఁడై. 8

కిన్నరసిద్ధసాధ్యసురఖేచరగానతిరస్కృతిస్థితిన్
వెన్నుని వేణునాదము నవీనగతి న్వెలసిల్ల గోపికల్
మన్ననఁ జూపవారల సమస్తవిధంబుల గారవించె న
వ్వెన్నెలదొంగ లోకముల వెల్గఁ గఁజేసెడి వెల్గుమూర్తితోన్. 9

ఘనమౌ సర్పమునందుఁ బట్టి దిగమ్రింగన్ భీతులై గోపకుల్
వనటం జెందిరి కృష్ణపాదహతి శాపప్రాప్తి వాయ న్సుద
ర్శనవిద్యాధరుఁడై హరిం బొగడె నాశ్చర్యంబుగా నందుఁడు
న్మనియె న్గోపికలెల్లరు న్మదిని బ్రహ్మానందముం బొందఁగన్. 10

శంఖచూడుని వృషభరాక్షసు వధించి
కేశిఁ బడ నేసి నారదోక్తిని గ్రహించి
క్రూరు యమపుత్రుఁ ద్రుంచి యక్రూరుఁ గాంచి
యగ్రజునితో మధురఁ గృష్ణుఁ డరుగఁ దలఁచె. 11

వేగమె నందముఖ్యులు వివేకధను ప్రభునాజ్ఞ నర్థను
ర్యాగము చూచువేడుకఁ బ్రయాణము లై శకటంబులందుఁ బా

ల్మీఁగడ పెర్గు నేయి మిసిమిం దగు వెన్నయు జున్ను పాల్మీఁద
ల్గాఁ గలభాండము ల్తగినకానుకలుం గొనివచ్చి రన్నతిన్. 12

శా. అక్రూరుం గని రామకృష్ణులు తదీయస్యందనం బెక్కఁ జో
నాక్రోశించిరి తద్వియోగజనితవ్యామోహలై గోపిక
ల్శక్రస్తుత్యులు వేగ వత్తు మనుచున్ స్వాదూక్తులం బోవున
య్యక్రూరుండట విశ్వరూపము ప్రభూతాశ్చర్యుఁడై గన్గొనెన్. 13

చ. ఘనమథురాపురోపవనకంఠమునం జిగి రాద్దుకూలము
ల్గొని రజకు న్వధించి హరి కూరిమి గోరుచు వస్త్రమాల్యగం
ధనికర మిచ్చునాయకసుదామత్రివక్రల గౌరవించుచున్
ధనువు పెళుక్కున న్విఱిచెఁ దత్పురిపాలురఁ గూల్చె రాముఁడున్.

సీ. రాముతమ్ముఁడు మల్లరంగమార్గనిరోధ
కువలయాపీడంబు గూలనేసి,
బలుఁడు తోడ్పడ నిల్చి బాహుయుద్ధ మొనర్చి
మల్లపంచకముదోర్మదము బాపి,
తముకట్టఁ జూచి బాంధవులఁ జంపఁ గడంగు
కంసాధముని దీవ్రగతి వధించి
జననీజనకముఖ్య సద్బంధుజనుల సం
కెల లూడ్చి సద్భక్తిఁ గేలుగొల్చి

గీ. యుగ్రసేనుని రాజుగా నుద్ధరించి
శక్రదత్తసుధర్మ సత్సభ నొసంగి
ప్రేమమీఱ నందాదుల న్వీటి కనిపి
యగ్రజుఁడుఁ దాను దలిదండ్రు లలర మనిరి. 15

చ. హరియును రాముఁడు న్వటువులై వ్రతదీక్షను స్వీకరించి స
ద్గురుకులవాసులై కళలఁ గోవిదులై గురుదక్షిణార్థమై
యరుదుగ సాగరోదరము నందలి పంచజను న్వధించి య
బ్బురముగ ధర్ముఁ గాంచి గురుపుత్త్రుని దెచ్చి రుదాత్తవిక్రముల్. 16

ఉ. వారలరాకఁ గాంచి యదువర్గము మేలనఁ గృష్ణుఁ డుద్ధవుం
గూరిమి నంపి నందుఁడును గోపికలు న్ముద మందఁజేసి కు
బ్జారుచిరాంగిసేవఁ గొని చక్కఁగ నక్రూరరాజుచేత ల
క్రూరునిచేత గుర్తెఱిఁగి గుంతిని బ్రోవఁ దలంచె నెమ్మదిన్. 17

శా. జామాత న్గలుఁ గంసుఁ జంపిన జరాసంధుం డెదుర్ప న్సుర
ల్మిీఱ న్రథయుగ్మ మంప బలుఁడున్ శ్రీకృష్ణుఁడు న్వీరసం
గ్రామక్రీడ నొనర్చి గెల్చిరి కడంక న్వాఁడు సైన్యంబుతో
సామర్థ్యంబునఁ బోరుచుం జనుచు మాత్సర్యంబుమైఁ ద్రిమ్మరెన్.

సీ. కలహాశనునిబోధ గలకాలయవనుండు
దండెత్తి వచ్చె నుద్దండలీల
నక్షౌహిణులతోడ నలజరాసంధుండు
దాడిగాఁ జనుదెంచు నేఁడో రేపొ
యని సముద్రస్థలిన్ ఘన పురి ద్వారకం
గట్టించి యాదవాగ్రణుల నిలిపి
తఱిమి శత్త్రువు వెంటఁ దగుల నమ్ముచికుందు
చే వానిఁ జంపించి సేన నొంచి

గీ. యగ్రజునితోఁ బలాయితుఁడైనకృష్ణుఁ
గని ప్రవర్షణాద్రిని దాహ మొనరఁ జేసి

యోగ నలజరాసంధుఁ డయ్యోగమూర్తి
లిలకు లంఘించి పురిఁ జేరి రెలమితోడ. 19

ఉ. రైవతకుంచు పుత్త్రికను రామున కిచ్చెను కృష్ణుఁ డష్టభా
ర్యావరుఁడై చెలంగి నరకాసురునిం బరిమార్చి యాపదా
ర్త్వేవురరావకన్నియలఁ బెండిలియై సురభూరుహంబు న
త్యావననాటి నాటె దివిజావళిఁ గెల్చె త్రిలోకపూజ్యుఁడై. 20

సీ. సతికిఁ బదోండ్రుగా సుతు లుద్భవిల్లిరి
శ్రీకృష్ణుఁడును ముద్దుచేసి పెంచె
ననిరుద్ధునివివాహ మొనరించి బలునితో
నెత్తమాడుచు రుక్మి నేలఁ గూలెఁ
గరములు నఱికి ముష్కరబాణదైత్యుచే
మనుమనిభార్యతో మనిచెఁ జక్రి
బలుఁడు వ్రేపల్లెబంధులతో జలక్రీడ
నై పిల్వఁ గాళింది కదలకుండె

గీ. హల మతఁడు బూని నూఱు కాల్వలుగ నీడ్చె
శరణ మని యామె వస్త్రభూషణము లిచ్చె
శాంతి గొనె సీరి కృష్ణుఁ డాచెంతఁ బౌండ్రు
గాశిరాజుతోఁ బరిమార్చె ఘనభుజుండు. 21

మ. కురురాజాత్మజఁ గొంచు సాంబుఁ డరుగం గోపంబుతో నాతనిం
జెఱలోఁ బెట్టినరాముఁ డల్గి హలముం జేపట్టి యాహాస్తినా
పుర మెల్లం బెకలించుచున్నతఱి నాపుం డోచు రారాజుకూ
తురు నల్లుం డని వారిఁ దెచ్చి యిడె సంతోషించె నవ్వీరుఁడుం. 22

సీ. ఘనశమంతకపంచుకమున సూర్యోపరా
గస్నాన మాడి యగ్రజుఁడు దాను
ధారుణీశ్వరుల నందయశోదలను గోపి
కాస్త్రీల మౌనిసంఘములఁ గాంచి
యర్ఘ్యోవిధులవారి నలరించి వసుదేవు
నధ్వరరక్షణం బాచరించి
నందాదులును బంధుబృందమ్ములును దాము
నెమ్మి నచ్చట మూఁడునెలలు నిల్చి
గీ. దేవకీదేవికోరికఁ దీర్పఁ దలఁచి
సుతలమున కేగి తెచ్చిరి సోదరులను
క్రతుసహస్ర మొనర్చి రప్రతిముల యిన
రామకృష్ణులఁ బొగడఁ దరంబె జగతి. 23

ఉ. సాళ్వని దంతవక్త్రముఖశత్రుల గూల్చెను జక్రి రాముఁడున్
బల్వురు బాంధవుల్వొలియ పాండవయుద్ధమురోసి తీర్థయా
త్రల్వడిఁ జేయుచు న్ముని హితంబుగ యాగవిరోధిరక్కసున్
వల్వలుఁ ద్రుంచె మున్ద్వివిదవానరుఁ బట్టివధించుచాడ్పునన్. 24

చ. విజయుని గూడి విష్ణుఁ గని విప్రతనూజులఁ దెచ్చి యిచ్చె న
ద్ద్విజుఁ డగునాసుదేవుఁడు విదేహుఁడు సల్పెడుపూజ లందె న
క్కజముగ నాక్కమాఱె భువిఁ గాచెను రాక్షసశిక్షణంబునన్
నిజ మగుయోగశాస్త్రమును నిర్మితిచేసెను గృష్ణుఁ డిద్ధరన్. 25

సీ. రాజసూయము ధర్మరాజు సల్పెడినాఁడు
శిశుపాలుఁ దెగటార్చి శ్రీయ యొసఁగ
ఖాండవదహనాది కార్యంబులకుఁ దోడు
పడి యర్జునునకు సుభద్ర నిచ్చె
శౌర్యోన్నతుని జరాసంధు భీముని బంపి
బాహుయుద్ధమునందు భంగపుచ్చె
గౌరవఘోరసంగ్రామజయం బిచ్చి
ధర్మజు రాజుఁగాఁ దనరఁ జేసె
గీ. వస్త్రదాన మొసంగి ద్రౌపదిని బ్రోచె
జీవము నొసంగి యాపరీక్షితుని గాచె
పాండుసూనుల పాలికల్పద్రుమంబు
కృష్ణుఁడాదిమవిష్ణుండు కేవలుండె. 26

క. ధీరు లసమానవిద్యా
పారగులు సమస్తసుగుణభాసితులు మహా
వీరులు వారలఁ బొగడఁగ
నేరికిఁ దరమౌను భక్తి యే ముఖ్య మగున్. 27



శ్రీసత్కథామఞ్జరి.

శ్రీ రుక్మాంగద చరిత్రము.

క. శ్రీరుక్మాంగదుఁడు యనూ
ద్యానూనాష్టాంగసిద్ధుఁడై స్వప్రజతోఁ
గూరిమి హరివాసర దీ
క్షారంభుం డయ్యె దేవతాళి నుతింపన్. 1

శా. ఆపుణ్యవ్రత మాచరించుఫలమో యన్నట్టు లెవ్వేళల
న్బ్రీపై మేఘుఁడు వర్షము న్గురియుచు న్భాసిల్లు ముక్తాఫలుల
న్గూపట్టు న్వసుధాస్థలి న్భరిత మూచు న్బంట పైరెల్లెడ
న్బ్రాపింపం బని లేకయుండె శమనప్రాగ్ద్వార మెవ్వారికిన్. 2

క. అప్పుడు సమవర్తిని గని
చెప్పెను నారదుఁడు నృపతిశీలము నతఁడా
చొప్పెఱిఁగి భారతీపతి
కప్పగిది వచింప నేగి యవనతుఁడైనన్. 3

ఉ. అత్తఱిఁ బద్మసంభవుఁ డహర్పతిపుత్త్రుని దేఱిచూచి నీ
చిత్తము ఖిన్నతం బొరసి చేడ్వడుకారణ మేమి? నాఁగ, మ
త్పత్తన మెల్లఁ బాడువడెఁ బాపులు స్వర్గనివాసు లైరి యీ
క్రొత్త జనించు టెట్లు తమకు న్విశదం బది కాకయుండునే? 4

క. పంచమహాపాతకులును
మించి విమానముల నెక్కి మెఱసి వికుంఠం

బంచితగతిఁ జనుచుండిరి
మంచి చెడుగు లింక నెవ్వి మదిఁ జర్చింపన్. 5

ఉ. దండుగ చిత్రగుప్తులు వృథా దినచర్య లిఖించు నేల, నా
దండము తుప్పుపట్టె, యమదండన స్వప్నపునాటక మయ్యె, ను
ద్దండ దురాత్ములు న్హరిపదంబున కేగెడుపుణ్య మెరిగ్రె
క్కొండిన; పాశదండములకు న్బలి ద్రొబ్బి నటంచుఁ బల్కెనన్. 6

చ. కలకల నవ్వి నాలుగు మొగంబుల నాహరినాసవిత్రం
బలఘుతరప్రభావ మగు నైనను విష్ణు మొనర్పఁ జూచెద
న్గలఁగకు మంచుఁ దత్పురికిఁ గాలుని బంచి సుహాసహాసనో
జ్జ్వల యగు మోహినీసతిని సారసగర్భుఁ డొనర్చి యిట్లనున్. 7

క. లలనా! రుక్మాంగదభూ
వలయాధిపుఁ డాచరించువ్రత ముడిగింప
న్వలయు నని చెప్పి చెలుల
న్బలుమృగముల సృష్టిజేసి పద్మజుఁ డనిపెన్. 8

ఉ. తప్పక నేల యీగినవిధంబున బెబ్బులిపిండు సింగము
ల్దుప్పులు నేదుపందులును దొడ్డసివంగులు పట్టినంబునం
దెప్పలుఁ గుప్పలైనటుల దీమసమొప్ప జనంబు నొంపఁ జేఁ
డప్పలు కాలకించి మృగయావ్యసనోన్ముఖుఁడై చనె న్వనిన్. 9

ఉ. మంచి కరాళవక్త్రశితమార్గణపంక్తుల సింహశాళ్వము
లాకంచనబాణజాలముల ఖడ్గవరాహములాను కోటుల
న్గొంచక త్రుంచిత్రుంచి మదకుంజరయూథము నుగ్గుచేసి ప్రా
పించెను వామదేవునటవీస్థలి రాజవరుండు సేనతోన్. 10

సీ. ఇష్టకామేశ్వరు నిమ్మంధరాద్రిపై
సేవింపు మని మాని చెప్పి యంపె
సేనల నట నిల్పి శీఘ్రము మచ్చటి కేగ
నమ్మోహినీరూప మరయనయ్యె
వీణియ మొరయించి వివిధరాగాలాప
ములఁ జేసి యలరించె ముద్దుగుమ్మ
యజు నాజ్ఞచే మారుఁ డలరుములుకులు వింట
సంధించి బెగడింప సాహసించె
నిష్టకామేశ్వరుని మ్రోల నెన్ని యేని
బాస లొనరించి మోహినీభార్యతోడ
రాజశేఖరుఁ గొనియాడి రాజ్యమునకు
సేనతో వచ్చె నారాజశేఖరుండు. 11

శా. మాతల్సంతసమందఁ దండ్రి కెదురై మర్యాద ధర్మాంగదుం
డే తేర న్వరపుత్ర రమ్మనుచు నుర్వీజాని తన్మోహినిన్
బ్రీతిం జూపి త్వదీయమాత యనుడు న్వీక్షించి యాయిద్దరిన్
జేతు ల్మోడ్చి భజించి వేడ్క నగరుం జేర్చె న్సుతుం డత్తరిన్ 12

సీ. సంధ్యావళీదేవి సదనంబునకు నేగి
జరిగినకథఁ జెప్పె ధరణిభర్త
తద్వార్త నాలించి తలిరుబోణి యొకర్తు
శతసతీనివహావిశ్రుతము చేసె
ననలంబు తలిరాకు నాచినయట్లైనఁ
బెడగువార్తకు గుండె లడలఁజొచ్చెఁ

దాళఁజాలక హర్మ్యతలముల విడనాడి
విలపించి రట నిల్చి వెలఁదు లెల్ల
నపుడు పట్టపుదేవి ధైర్యాద్రి యగుచు
వారి నూరార్చి పతి భక్తి గౌరవించి
వస్త్ర వర భూషణోజ్జ్వల భాసితాంగుఁ
గ్రొత్తసవతి కర్పణ చేసెఁ జిత్తమలర. 13

క. ధారుణిఁ గుమారుఁ డేలఁగఁ
గోరిమి భార్యాశతంబుఁ గోరక వేదా
చారంబు విడిచి హరిచిం
తారతియు న్మఱచి ఱేఁడు ధాత్రునియుక్తిన్.

శా. ఇచ్చ న్నందియ మొందుచుం జననిమో మీక్షించి ధర్మాంగదుం
డిచ్చో నేమియుపాయమో తెలుపుమీ యీసద్వ్రతోల్లంఘన
న్వచ్చుం దోషము రాజునాజ్ఞఁ గడవ న్భావ్యంబుగా దమ్మహా
న్వచ్చె న్గార్తికశుక్లపక్ష మనుచు న్వాక్రుచ్చె భీతాత్ముఁడై. 15

గీ. అత్తలోదరి చిఱునగ వాఁప్పినైచి
తలవరులఁ బిల్చి నాల్గువీథులను జాట
నాజ్ఞ యొనరింపు మవల శ్రీహరియు లేఁడె
యనుచు వచియించె నాత్మజుం డట్లొనర్చ. 16

సీ. ఓహో! మహీధవుం డుగ్రశాసనుఁ డాట
శ్రద్ధాళు రగుడు భూజనములార!
కార్తికైకాదశీ ఘనపుణ్యదివసంబు
హరివాసరశ్రేష్ఠ మయ్యలార!

క్షీరాబ్ధి మేలాగించి శ్రీలక్ష్మి విష్ణుండుఁ
బడమికి నేతెంచుఁ బుణ్యులార!
దశమి వ్రతాది ద్వాదశీ వ్రతాంతం బార్య
సమ్మతాచారంబు సాధులార!
యనుచు భేరులు మొరయించి యఖిల దిశల
భద్ర దంతావళంబులో బయలు దేఱి
నిల్చి నిల్చి వాక్యార్థంబు నిర్ణయించి
చాటి రప్పుడు యువరాజుశాసనంబు. 17

మ. జయభేరీనినదంబు వీనులకు గర్జారావమ ట్లైన భూ
దయితుం డించుక యాలకించి వినుటన్ దైత్యారినామావళీ
మయమై తోఁప మహోక్రమా ర్ధ్వనిన సన్మాన్యవ్రతారంభని
ర్ణయకాలంబు వచింపఁ బాన్పు డిగియె న్నారాయణధ్యానుఁడై. 18

మ. చెఱఁగు ల్చక్కఁగఁ జెక్కు నిల్వఁబడి నిశ్చేష్టత్వముం జెంది ముం
గురు లొక్కించుక గీఱి కొప్పిడి నృపుం గోపించి నిట్టూర్పుతోఁ
దిరుగం జూచి వచింపఁ బోయి మరల న్దీనత్వముం జూపి ని
ష్ఠురత న్బలెక్కెడు మోహినీయువతికి న్సూర్యాన్వయుం డిట్లనున్ 19

ఉ. వారిజపత్ర నేత్ర! హరివాసరసద్వ్రత మాచరింతు, నీ
దారుణ భంగి మాని విను తద్విధ మీతిథి నేకభుక్త
న్వారక చేసి రేపు నుపవాసము జాగరణంబు ద్వాదశీ
పారణయున్ వ్రతాచరణ పద్ధతియై విధియుక్తమై తగున్. 20

క. అని తలుపు తీయుసతనిం
గనుంగొనుచు నగ్రభార్య కౌతుక మొంద

న్పని మించు ననుచు నమ్మా
హిసీవనిత యిట్టు లను మహీవిభుతోడన్.

చ. నిను విడనాడ నెన్నటికి నిక్కము నిక్కము నమ్ము నమ్ము
వనితలఁ దేఱిచూడ నొకపల్కును కేనియు మాఱుపల్క న
వనజదళాయతాక్షి యని బాస లొనర్చి నరేశ్వరా యు
శుని శిరమందుఁ జే యిడినసూనృతవాక్యము కిత్తువు త్తువే!

చ. హరిహరి యంచుఁ గర్ణముల నాచికొనం దగనంత పాప
పురుసున సంభవించె హరివాసర మన్నలు కైనఁ బల్కితే!
పురుషుల నమ్మఁగాఁ దగునె మోసమొనర్చెద వీవటంచుఁ
చ్చరణములాన నే నెఱుఁగఁ జాల నటంచు నెలంద పల్కి

సీ. అపకీర్తిపాల్సేయ నరుదెంచె సతి యంచు
మది నిర్ణయించె ధర్మాంగదుండు
సాధ్వివిహితధర్మసరణిని బోధించు
నట్టిబుద్ధులు చెప్పె నగ్రభార్య
చిరపరిచిత మైన శ్రీవిష్ణుపదభక్తి
సమయింతె యని పల్కె సవతిపింపు
సత్యవాక్యద్రోహసరణికిఁ గొంకని
వ్రత మెట్టి దని పల్కె బ్రహ్మపుత్రి
లలనరో! పుత్రమిత్రకళత్రములను
సకలసామ్రాజ్యమును బాయు సాహసింతు
నాఱు నూఱైన నూఱాఱు లైనఁ గాని
వ్రతము విడఁజాల నని మహీపతి వచించె.

శా. ఈవేదాంతముఁ దెల్పు పత్ని బెదు రై యీక్షించుచు న్నిల్వఁగ
నీవే సూనృతవాది వైన సుతుని న్నిర్జించి యేకాదశిన్
శ్రీవిష్ణు న్భజియింపు మప్పనికి నీ చేయాడిన న్గైన నే
నీవైరాగ్యము చూతుఁ గాక యని యయ్యేణాక్షి వాక్రుచ్చినన్ 25

మ. తగు నేకాదశి నిట్టికార్య మనుచున్ ధర్మాంగదుం డాడిన
న్జగతీనాయక తెంపు సేయు మనుచు న్సంధ్యావళీదేవి స్వాన్
వగ లోలోన నడంచి సత్యనిరతి న్వజ్రాయుధం బుగ్రభం
గిగ రాజన్యుఁడు తాల్చి నిల్చె తనయగ్రీవంబు ఖండింపగన్. 26

ఉ. తాళుము తాళు మంచు హరి తామరసాలయ కొల్వ వచ్చి కెం
గేల నదల్చి పట్టె సురకీర్తనము ల్చెలరేఁగ భూవిభుం
డోలి నుతించె, శ్రీపతి మహోన్నత సౌఖ్య మొసంగుచు న్సుతుం
బాలన చేసె మోహిని నెపంబున నానృపకీర్తి మించఁగన్. 27

శ్రీ సత్రధామఞ్జరి.

శ్రీ ధ్రువచరిత్రము.





క. శ్రీరమ్యారాజ్యగరిమన్
ధారుణి నుత్తానపాదధరణీపతి కె
న్నారు సునీతి సురుచి దే
వేరులుగా నగ్నిదీప్తి విలసితుఁ డగుచున్.

శా. ఆరాజన్యున కగ్రజాతుఁడు ధ్రువుం డై యేండ్లఁబాలుండు సిం
గారం బొలరఁ బసిండిమే నలయ నిక్కం బౌమనోధైర్యముం
దోరం బై కనుపట్టఁ జిన్నినడలం దోతెంచి లేనవ్వులో
గారా మొప్పఁగఁ దండ్రి పెందొడల నెక్కం బోవుచున్నంతలో

క. చూపోపక సురుచి మదిని
కోపము జనియింప సవతికొమరున కను నో
పాపఁడ! నిలు మెట కేగెదు
నాపతితోడ నెక్క నీకు న్యాయమె చెపుమా.

ఉ. పుట్టితె నాదుగర్భమున! భూనుత సద్వ్రతకోటి సల్పితే
మెట్టితె సర్వతీర్థములు మేను కృశింపఁ దపం బొనర్చితే
పుట్టెఁడు కోరిక ల్గదురఁ బొంగుచు వచ్చుచునుంటి వార నీ
కెట్టు లభింపనోపు ధరణీశ్వరునూరుగతోరుసంపదల్.

క. ఈచెనఁటిబుద్ధి నీకుం
దోఁచెనొ యటు కాక గర్వదూషితమతి నా
లోచించి సవతి తెలిపెనొ
నాచిఱుతనిసొత్తు సొమ్ము నగరికి వెలిద్రా.

మ. అని పిన్నమ్మ యదల్చి పల్కె జనకుం డమ్మాట లాలించియు న్
విననట్లూరక యుండె బాలకుఁడు నిర్వేదంబు రెట్టింప నె
న్వెనుకం దగ్గి గిరాలున న్మరలి పెన్భీతి న్విలోకింపుచుం
జని తల్లిం గని మోము వంచుటయు నాసాధ్వీలలామం బనున్. 6

క. ఆతల్లి యేమి యనెరా
నాతండ్రీ కంటినీరున న్వచ్చితివే
నీతండ్రి చూచుచుండెనె
యీతలవంపు లగుచేఁత లెట్లు భరింతున్. 7

గీ. అని కవుంగలించి యాననం బొత్తిన
యమ్మమోముఁ గాంచి యూవు రనుచు
నేడ్చుచున్న బాలు నెల్లరు నీక్షింప
నాలగోలు బాలగోలు నయ్యె. 8

ఉ. అప్పుడు కంటినీ ర్దుడిచి యల్లన బాలుని బుజ్జగించుచు
న్జెప్పుము నాయనా! సవతి చిన్నతనం బొనరించి యంపెనో
యెప్పటియట్ల మీజనకుఁ డిచ్చ మెయి న్నిను గారవింపఁడో
యొప్పులకుప్ప యన్న ధ్రువుఁ డొయ్యనఁ దల్లిని జూచి యిట్లనున్.

క. అమ్మా! తప మన నెయ్యది?
యెవ్వడికై నొనర్ప దేవుఁ డిచ్చ నలరువాఁ
డమ్మేటి నామరూపము
లెమ్మాదిరి బోధచేయు మెఱిఁగితివేనిన్. 10

చ. అన విని బాష్పము ల్దొరఁగ నక్కునఁ జేరిచి తల్లి పుత్త్రకా
నినుఁ గని మాఱుతల్లి యిటు నిష్ఠురకష్టము లోర్చుచుంటి నా

కనులకు నీవునుం గఱవు గావలె నంచును బోధచేసి యి
ట్లనియెను తండ్రి చూడ నకటా! విధి నాదెస నెంతక్రూరుఁడో! 11

క. చూడ ముకుఁబచ్చ లాఱని
నాఁడవు నీవేడ వేదవాఙ్మయతత్త్వం
బేడఁ దప మేలరా యీ
యీడున కీబ్రహ్మహత్యయే యనురీతిన్. 12

మ. అనుచుం బెక్కుతెఱంగులం దెలిపి ధైర్యాలంకృతోద్భాసియై
వినకుంట న్బరమేశరూపగుణము ల్వేమాఱు వర్ణించి భ
క్తిని నెక్కొల్పెడువాక్యబోధ ననురక్తిం జెప్ప నబ్బాలుఁడు
జ్జననీ! వచ్చెద నంచు మ్రొక్కి తపము న్సాధింప నేగె న్వెసన్.

క. చనిచని వనమున నారద
మునీశ్వరుని గాంచి వినయమున మ్రొక్కుటయు
న్మనమున ననుకంప గదుర
జననాథతనూజుఁ జూచి సంయమి పలికెన్. 14

ఉ. ఒంటిఁ జరించుచుంట తగదోయి కుమారక మోము వంచెదే
కంటికి నీర దేమి మది గాసిలఁబోకుము యోగదృష్టిఁ గ
న్గొంటిని సర్వము న్వినుము ముకుందుఁడు ప్రోచును గాత రమ్ము మీ
యింటికి నంపి వత్తు ననె నీశ్వరునిం గనఁ గోరె బాలుఁడున్. 15

శా. శ్రీలక్ష్మీపతిద్వాదశాక్షరి మునిశ్రేష్ఠుండు బోధించుచు
న్మేలం బొప్పఁ బఠింపుమీ యనుచు నిచ్చె న్యోగలక్ష్యాదులన్
బాలుం బంప్తుఁ దెలంగు నమ్మధువనమ్ముం జేరి బాలుం డెద
న్నెలంచు న్యమునానదీతటము నెమ్మిం గాంచి సంప్రీతుఁడై. 16

ఉ. అప్పుడు రాచపట్టి పరమాత్ముఁ దలంచుచుఁ జెక్కు నేమముల్
దప్పక తాల్చుచు న్దప ముదగ్రతఁ జేయఁ దొడంగె నిద్రయున్
దప్పియు నాఁకలి న్మఱచెఁ దాపసు లచ్చెరు వొంద లోకము
ల్చుప్పిరి గొన్న వేండ్రమున మువ్వురు వేల్పులతోఁ జలింపఁగన్. 17

క. ఈగతి నొప్పెడు ధ్రువునిన్
భోగివలయుఁ డౌ ననంగ ఋషులు నుతింప
న్వేగఁ గనవచ్చె శ్రీహరి
లేఁగను గనవచ్చు నావులీల దనర్పన్. 18

క. ఒకచెంపఁ గొట్టఁ బాలు మ
ఱొకచెంప న్గొట్ట నియ్యనో హో బాలుం
డకలంక తపశ్శక్తిని
సకలేశ్వరుఁ గాంచె నంచుఁ జాటిరి దివిజుల్ 19

ఉ. మేటి కిరీటము న్సిరియు మేలిమిరత్నము వైజయంతియున్
హాటకచేలము న్నిడుద యైనకనుంగవ నాల్గుచేతులుం
జాటి పరాత్పరుం దెలుపఁ జాగిలి మ్రొక్కెను బాలుఁ డాజగ
న్నాటకసూత్రధారి కరుణన్ దరముం గొని దువ్వెఁ జెక్కులన్.

సీ. వేదాత్మకం బైనవిష్ణుశంఖస్పర్శ
చే శక్తిగల్గి దేవేశ సర్వ
మయుఁడవు నీవె చిన్మయపరబ్రహ్మంబ
వీవె వేదాంతార్థ మీవె కావ
సత్వసత్వం బీవె షడ్గుణాతీతుఁడ
వీవె దివ్యజ్యోతి వీవె కావె

నిరతిశయుఁడ వీవె నిత్యమూర్తివి నీవె
లో వెలి వెలిఁగెద వీవె కావె
యని వినుతిసల్ప బాలకుఁ డభిమతార్థ
మనుచు హరి యిర్వదాఱ్వేల నొసఁగ నేండ్లు
వసుధఁ బాలించి సప్తర్షివరప్రదక్షి
ణార్హమండలం బేలు స్తుత్యర్హముగను. 21

చ. అది యుగముల్నశించుతఱి నైనఁ జలింపనిమండలంబు నీ
యదిగ నొసంగ్వాఁడఁ జనుమయ్య పురంబునఁ దల్లిదండ్రుల
న్మదమునఁ దేల్పుమయ్య యని మ్రొక్కులనంది భవిష్యదర్థము
ల్పదిలముగా వచించి చనె భక్తజనావనుఁ డాదరంబునన్. 22

శా. సాయుజ్యంబును వేఁడనైతిని గదా సంసారచక్రంబున
న్మాయాబద్ధుఁడనై భ్రమించుటకు సామ్రాజ్యంబు ప్రాపించునో
హాయం బస్థిర మంచు నొచ్చుకొని లోకస్తుత్యు సాక్షిన్ స్మరిం
డాయ న్బాలకుఁ డేఁగెఁ; నారదుఁడు మింట న్వచ్చి రాజేంద్రుతోన్.

ఉ. ఏ మది చిన్నవోయెదు మహీశ్వర! మీసుతుఁ డింద్రువక్త్రికు
న్నేమమె యామెపుత్త్రకుఁడు శ్రీయుతుఁడై మనుచున్న వాఁ డతం
డో మునివర్య యగ్రసుతు నుల్లమునం దలపోయుచుంటి న
య్యో మనియున్న వాఁ డని శుభోక్తి వచించి చనె న్మునీంద్రుఁడున్.

సీ. ఆరాజవరుఁ డప్పు డగ్రభార్యను జేరఁ
బిలిచి పుత్త్రునివార్తఁ దెలియఁజెప్పి
పట్టణాలంకారపద్ధతి నియమించి
చాటింపఁజేసి యమ్మేటిరాక

కదుమగాఁ బల్లకు నెక్కి దేవులతోడఁ
గదలి యాధ్రువుఁ గ్రుచ్చి కౌఁగిలించి
యతని నమస్కృతు లంది దీవన లిచ్చి
పట్టంబు గట్టి సంబర మొనర్చె
శింశుమారప్రజాపతి శిఖిగురుండు
మామలుగఁ బ్రమియు నీలయు భామినులుగఁ
గల్పవత్సరోత్కరు లనఁగల తనయులఁ
బుత్రి నొకర్తుఁ బడసె నిద్ధాత్రి ధ్రువుఁడు. 25

క. తనయుని సుగుణోజ్జ్వలు శ్రీ
జనార్దనాసక్తచిత్తు సంతానయుతున్
జననీజనకాదరుఁ గని
సునీతి సంతసము నొందుచు న్విలసిల్లెన్. 26

శా. పాలించె న్వరసేతుశీతమహీభృత్ప్రాంతోరు భూభాగముల్
మాలించె న్రిపుధైర్యమేరుశిఖరిన్ దోర్దర్ప మేపారఁగన్
జాలించెం ఘనదేశవీరరణముల్ స్వాయంభువప్రీతికి
న్మేలెంచె న్హరియాజ్ఞ సత్క్రతువుల న్మించెన్ ధ్రువుం డిద్ధరన్. 27



శ్రీసత్కథామఞ్జరి.

శ్రీరామచరిత్ర-



క. శ్రీదశరథరాజు సుపు
త్రోదయ మర్థించి యాగ మొనరించుతఱిన్
శ్రీదయితుని వేడిరి బ్ర
హ్మాదులు రావణవధార్థ మై జనియింపన్. 1

మ. అభయం బిచ్చి తదుక్తిఁ దెల్పి హరి దేవానీకముం బంచెఁ ద
చ్ఛుభలగ్నంబున హవ్యవాహనుఁడు నిచ్చో బాయసం బిచ్చెఁ బ్రే
మ భరం బౌటను నైక కగ్రమహిషీమర్యాదఁ గౌసల్యకు
న్విభుఁ డర్పించె సుమిత్ర కిచ్చి సవతుల్ స్వేచ్ఛన్ భక్షించుచున్.

మ. పొలఁతు ల్మువ్వురు గర్భచిహ్నములలోఁ బొల్పొంద సీమంతముల్
సలిపె న్వైభవ యుక్తుఁ డై దశరథక్ష్మాపాలుఁ డంతం దలం
పులు మాసంబులు నిండ షోడశకళాస్ఫూర్తి న్రమాభర్త కో
సలరాజాత్మజ కుద్భవించె జనరక్షాధాముఁ డై రాముఁ డై.

క. రణభీకర మగు నారా
యణ శంఖ మ్మొదవె భరతుఁ డనఁ గైకకు నా
ఫణి చక్రాంశంబుల ల
క్ష్మణశత్రుఘ్నులు సుమిత్రకా న్వైరి ధరన్.

ఉ. బాలుర తల్లిదండ్రులకుఁ బండువు సేయుచు నాటపాటలం
దేలుచు వేదశాస్త్రముల ధీనిధు లై విలువిద్య నేర్చుచో

మే లని గాధిజుండు పుడమిం గ్రతురక్షణ కర్థివచ్చి, భూ
పాల! మహోగ్రరాక్షసవిఘాతుని రాముని బంపు నావుడున్. 5

మ. పసిబాలుండు మహోగ్రదానవులఁ బాపం జాలఁ డోతండ్రి నే
నసి చాపాదులతోడ వత్తు ననఁగా నమ్మౌని యల్ల న్వసి
ష్ఠసుబోధ న్నృపుఁ డంప లక్ష్మణునితోడ న్రాముఁ డేతేరఁ దా
పసి శస్త్రాస్త్రము లిచ్చె వింటిపసఁ బోల్పన్రాక వా రున్నచోన్.

శా. ఘోరంబై చనుదెంచు తాటకికి నుగ్రుండై గురూక్తిన్ యమా
గారాతిథ్య మొసంగి తత్సుతుల వీఁకం దాకెఁ బాణద్వయి
న్మారీచుం డలదక్షిణాబ్ధిఁ బడియె న్మ్రందె న్సుబాహుండు నా
శ్రీరాముం డసమానుఁ డై యజనమున్ జేయించె నమ్మౌని చేన్.

మ. హరచాపోక్తిఁ దలంచి వేడ్క మిథిలాధ్యక్షుం గనం గోరి య
వ్వరమౌనీంద్రుఁడు రామలక్ష్మణులు గొల్వ న్వచ్చుచో రామపా
దరజస్స్పర్శనమాత్ర నొక్క శిల కాంతారూపముం గాంచె న
వ్వారి కమ్మువ్వురు నేగిన న్జనకుఁడు న్బూజించి విల్చూపినన్. 8

ఉ. గాధిజుకన్న సన్నఁ బురభుస్మరు విల్విఱుగంగఁ జేసి ధా
త్రీధవుగౌరవంబుఁ గను శ్రీరఘురాముఁడు పెండ్లిపెద్దరై
భూధరమంతవాఁ డగుచుఁ బొంగుచుఁ బంక్తిరథుండు వచ్చె న
న్మైథిలి నూర్మిళాసతిని మాండవి నాశ్రుతకీర్తిఁ గన్యలన్. 9

శా. కల్యాణంబు లొనర్చె నప్డు జనకక్ష్మాభర్త వేర్వేఱఁ గా
సల్యాపుత్త్రుని లక్ష్మణు న్భరతుని న్శత్రుఘ్నుఁ బూజించి త్వ
త్తుల్య న్బాణిఁ బరిగ్రహింపు మని సంతోషంబుతోఁ బ్రేమతో
మాల్యాదు ల్మధుపర్కము ల్జరపి సన్మంత్రోక్త మారీతిగన్. 20

మ. అరణంబు ల్చతురంగవాహినులుఁ దా నల్లుండ్రకర్పించి భా
సురవస్త్రాభరణాదులన్ దశరథక్ష్మాధీశుఁ బూజించి సో
దరుఁడై కూఁతుల సారె వెట్టి యనిచెన్ దాసీజనం బిచ్చి సో
దరుఁడు న్గాంతలు వంత నొంద మిథిలాధ్యక్షుండు దీనాత్ముఁడై.

మ. జనకు న్మెచ్చి ప్రయాణమై దశరథక్ష్మాభర్త యేతెంచుచోఁ
గని శ్రీరాముని భార్గవుండు హరువి ల్ఖండించి గర్వింతె నా
ఘనచాపం బిదె వంపుమన్న నతఁ డుగ్రస్ఫూర్తి నీపుణ్యలో
కనికాయంబో పదంబో తున్మ నికఁ నిక్కం బీశరాగ్రం బనెన్.

మ. మది గుర్తించి నుతించి భార్గవుఁడు రామా కశ్యపాజ్ఞ న్భువి
న్బద మానం జన దద్రి కేగవలెఁ దద్బాణాగ్ని మత్పుణ్యసం
పదకాఁ నావుడు నట్లొనర్చెఁ దపము న్బ్రాపించె నాతండు స
ర్వదిశ ల్బ్రోవ రనఁగా నయోధ్య విడిసె న్రాజేంద్రుఁ డత్యుద్ధతిన్.

ఉ. భూవిభుఁ డగ్రసూనునకుఁ బొంగుచుఁ బట్టము గట్టనెంచుచోఁ
భావి నెఱింగి లగ్న మొకభంగి వసిష్ఠుఁడు పెట్టె నంత నా
గ్దేవియు మంథరారసన దేవహితార్థము నిల్చె దాని బో
ధావశ యైన కైక తనతాలిమి తూలఁగ భర్త కిట్లనున్. 14

ఉ. ఆహవభూమిఁ దేర్నడిపినప్పుడు రెండువరంబు లిచ్చి తీ
వీహిత మాచరింపుము మహీపతి మత్సుతుఁ జేసి రాము ని
ర్మోహుఁడవై యరణ్యమున ముచ్చటగాఁ బదునాలుగేండ్లిడ
న్సాహస మొప్పఁ గోరితిని సత్యవచోనిధి వైన నిమ్మనెన్. 15

మ. వికటంబై హృదయంబు వ్రీలు పలుకు లుర్వీనాథు నొప్పించె మా
టకు మార్మాట వచింపలేక యతఁ డుండ న్రామచంద్రుండు జా

నకితో లక్ష్మణుతోఁ జనం దలఁచె భూనాథుండు సద్భూషణ
ప్రకరంబు ల్వనముద్దుఁ గోడలికిఁ బంప న్భక్తితోఁ గైకొనెన్. 16

మ. అన్నయుఁ దమ్ముఁడు న్మునులయట్టుల నారలు గట్టి విండ్లతో
మన్నన సీతతో నడవిమార్గముఁ బట్టిరి నావ దాటిఁ పే
రెన్నికఁ గన్న సన్మునుల నెల్లరఁ గాంచుచుఁ జిత్రకూటముం
గన్నతెఱం గెఱింగి కనఁగా వడి నాభరతుండు వచ్చినన్ 17

చ. దశరథుచందము న్వినుచు ధర్మవిధు ల్నెఱవేర్చి పాదుక
ల్వశమొనరింపఁ గైకొని తపంబునకై భరతుండు నేగ ది
గ్విశదయశుండు రాఘవుఁడు వేడుకఁ గట్టిన పర్ణశాలలో
శశిముఖి సేవ చేయ ననుజన్ముఁడు గొల్వఁగ నుండి వెండియున్ 18

సీ. కాకాసురుని గాచి కామించు శూర్పణ
ఖను దమ్ముచే భంగ మొనరిపించి
ఖరదూషణాది రాక్షసులను బదునాల్గు
వేల నొక్కఁడ నిల్చి లీలఁ దున్మి
మాయామృగముఁ ద్రుంచి మైథిలి న్వెదకుచు
నలజటాయువునకు నగ్నియిచ్చి
త్రోవ నడ్డినకబంధుని మోక్షమొందించి
కూరిమి శబరివిం దారగించి
సీతసొమ్ములు పొడఁగాంచి చింతనొంద
ద్యుమణిసుతుఁ గాంచి సప్తతాళములఁ గూల్చి
వాలిఁ గూల్చి సుగ్రీవు భూపాలుఁ జేసి
భూమిసుత జాడ వినఁగోరె రామభర్త. 19

శా. సుగ్రీవాజ్ఞ వనేచరుల్వెదకి రాక్షోణీసుతార్థంబు స
ర్వాగ్రామంబు లరణ్యముల్గిరిగుహాప్రాంతంబులు న్వారిలో
జాగ్రన్మంగళవిగ్రహుండు హనుమజ్జంఘాలుఁ డబ్ధిం ద్రున
త్వ్యంగ్రం దాఁటుచు నతిక్రమించి కనె దైత్యోదగ్రలంకాపురిన్. 20

ఉ. నెమ్మది రామ రామ యని నెవ్వగ నొందెడి సీత కెంతయు
న్నమ్మిక యొప్పఁ బల్కి రఘునాథునిముద్రిక నిచ్చి మ్రొక్కి ర
త్నమ్ముఁ బరిగ్రహించి వరదానవనాథుని గాంచి లంక పెం
దు మ్మొనరించి దాశరథితోఁ బవమానసుతుండు తెల్పినన్. 21

మ. రవిపుత్రాదులు గొల్వ రాఘవుఁడు సంగ్రామార్థమై వచ్చి యు
న్నవిధం బెంచి విభీషణుండు శరణన్న న్వాయుసూనుండు కా
వలె నా నైకొని వానరప్రభులచేవన్ వార్ధిఁ గట్టించి దా
నవలంకాపురిఁ జొచ్చి సంధి నడిపెన్ న్యాయంబు దీపింపఁగన్.

ఉ. రాక్షసవర్యు లట్టితఱి రాఘవవీరులఁ దాఁకి యాజగ
ద్రిక్షకు లేయునాశుగపరంపరచే హతులైరి వానరు
ల్లక్షలుఁ గోటులై బ్రిబలి లగ్గల కెక్కిరి కుంభకర్ణధూ
మ్రాక్షనికుంభముఖ్యులు సమగ్రబలంబుల తోడఁ ద్రెళ్ళినన్. 23

ఉ. ఇంద్రజిదాదివీరుల నహీనబలాఢ్యుల లక్ష్మణుండు ని
స్తంద్రయశుండు కూల్చుటయు దారుణరోష విషాదవేదనన్
సాంద్రవిభూతి రావణుఁడు సంగరరంగము నందు నిల్చె దే
వేంద్రవిమాన మెక్కి మనుజేశ్వరుఁ డత్తఱిఁ బోరె వీరుడై. 24

చ. నెఱవక బాహువుల్తలలు విండ్లు శరమ్ములు సాగెసారెకు
న్నరకుచుఁ గ్రమ్మర న్మొలచిన న్వగ దొంది విభీషణోక్తి

ర్తెఱిఁగి పితామహాస్త్రము మహీతనయాధిపుఁ డేసె సుగ్రతన్
నెఱకులు గాఁడి పాఱ నవనిం బడె రావణుఁ డద్రిపోలికన్. 25

మ. జయరామప్రభుఁ డవ్విభీషణుని రాజ్యప్రాప్తుఁ గావించి ని
ర్భయ చూప న్నిఖిఁ జంద్రుఁగా నెఱపె సీతాకాంత ముల్లోకము
ప్రియముం జెందఁ గుబేరపుష్పకము దీని న్దేవితో నెక్కి స
ద్భయభక్తు ల్గలదానవు ల్గపులుఁ గొల్వ న్లక్ష్మణోపేతుఁడై. 26

సీ. రావణవైరి భారద్వాజు విందొంది
హనుమ నందిగ్రామ మనుగమించెఁ
బురము శృంగారింప భరతుఁ డుత్తరువిచ్చె
శత్రుఘ్నుఁ డలరుచు సంఘటించెఁ
పౌరబాంధవులు భూపాలుఁ దోడ్తెచ్చిరి
తల్లులు దీవించి ధన్యలైరి
సీతఁ గౌఁగిటఁ జేర్చి చెల్లెండ్రు చెలఁగిరి
పట్టణోత్సవ మంతఁ బ్రబలమయ్యె
జాంబవన్ముఖానీత గంగాంబువులను
గొని వసిష్ఠాదు లభిషేకమును రచింప
ధర్మపత్నీసమేతుఁడై తమ్ము లలర
రామభద్రుండు పట్టాభిరాముఁ డయ్యె. 27



శ్రీ సత్కథామఞ్జరి

అంబరీషచరిత్రము.

క. శ్రీవనితాపతిభక్తిన్
శ్రీ విలసితుఁడగుచు నంబరీషుండు ధరి
త్రీవలయ మేలుచుండె ది
శావర్ణిత కీర్తిచంద్ర సదృశుఁడగుచున్. 1

సీ. నాభాగతనయుండు నయశాస్త్రమునఁ దండ్రి
తల మీఱె ననుపెంపుకలిమిఁ గాంచి
పతిదైవముగఁ గొల్చుపరమ పతివ్రతా
మణి ధర్మపత్ని యన్గణనఁ గాంచి
త్రేతాగ్నులను బోలెఁ దేజరిల్లెడి సుత
త్రితయంబు కల దంచు నుతులు గాంచి
యర్బుదషట్క మైయలరు గోధన మిచ్చి
సవనదీక్షల ద్విజస్తవముఁ గాంచి
సార్వభౌమాగ్రగణ్యప్రశస్తిఁ గాంచి
రాజయోగివరేణ్యుఁడై పూజఁ గాంచి
చిత్త మొకటఁగా శౌరిచింతఁ గాంచి
రక్తితో నంబరీషుండు భక్తిఁ గాంచె. 2

ర్మానుష్ఠానము నకు
ర్మలకీర్తికిని యోగనిష్ఠాదులకున్
ర్మాంబరుఁ డెద మెచ్చుచు
ర్మిలిఁ జక్రాయుధంబు నతనికి నొసఁగెన్. 3

తుకము మీఱ నుండు మఱికొన్నిదినంబులు పోవ సన్ముని
త్రతతి ననుజ్ఞ వేఁడి కులభామ సపర్య లొనర్చి కొల్వఁగా
తులితభక్తితో సురగణార్చితమై తగునట్టి ద్వాదశీ
తమొనరింపఁ గోరుటయు వచ్చెను గార్తికశుక్లపక్షమున్. 4

నాఁడు శ్రీకృష్ణుఁ డిచ్ఛానుసారియై
పాలికడలి నిద్ర మేలుకాంచు
నాఁడు లోకంబు తేలుతలంపుతో
శ్రీలక్ష్మిపతి గొల్చి లీల వచ్చు
నాఁడు బృందావనేందిరామణి హర్ష
పూరితచిత్తయై పేరుఁ గాంచు
నాఁడు బ్రహ్మాదు లెల్లరు భూలోక
గతుఁ డైనహరిని సంస్తుతు లొనర్తు
ట్టి కార్తికైకాదశి నాదియామ
ందుఁ బత్నియుతుండు కాళిందిఁ గ్రుంకి
భువనంబున నుండు రమాధవునకుఁ
సెను మహాభిషేకంబు వాసి మీఱ. 5

సంకల్పించెను ద్వాదశీవ్రతము విష్వక్సేను నర్చించి ని
ంగన్ బ్రాహ్మణపూజయుం జలిపి హర్షస్వాంతుఁ డేకాదశిం

క. ధర్మానుష్ఠానమునకు
నిర్మలకీర్తికిని యోగనిష్ఠాదులకున్
ధర్మాంబరుఁ డెద మెచ్చుచు
నర్మిలిఁ జక్రాయుధంబు నతనికి నొసఁగెన్. 3

వ. కుతుకము మీఱ నేఁడు మఱికొన్ని దినంబులు పోవ సన్ముని
ప్రతతి ననుజ్ఞ వేఁడి కులభామ సపర్య లొనర్చి కొల్వఁగా
నతులితభక్తితో సురగణార్చిత మైతగునట్టి ద్వాదశీ
వ్రత మొనరింపఁ గోరుటయు వచ్చెను గార్తికశుక్లపక్షమున్. 4

సీ. ఏనాఁడు శ్రీకృష్ణుఁ డిచ్ఛానుసారియై
పాలికడలి నిద్ర మేలుకాంచు
నేనాఁడు లోకంబు లేలుతలంపుతో
శ్రీలక్ష్మిపతి గొల్చి లీల వచ్చు
నేనాఁడు బృందావనేందిరామణి హర్ష
పూరితచిత్తయై పేరుఁ గాంచు
నేనాఁడు బ్రహ్మాదు లెల్లరు భూలోక
గతుఁడైనహరిని సంస్తుతు లొనర్తు
రట్టి కార్తికైకాదశి నాదియామ
మందుఁ బత్నియుతుండు కాళిందిఁ గ్రుంకి
మధువనంబున నేఁడు రమాధవునకుఁ
జేసెను మహాభిషేకంబు వాసి మీఱ. 5

•. సంకల్పించెను ద్వాదశీవ్రతము విష్వక్సేను నర్చించి ని
శ్శంకన్ బ్రాహ్మణపూజయుం జలిపి హర్షస్వాంతుఁ డేకాదశిం

బంకేజోదరుఁ గూర్చి జాగరణము న్భక్తి న్సమర్థించె న
ద్యోంకారాత్మకుఁ దత్త్వవేది యగునయ్యుర్వీశుఁ డుప్పొంగ నన్.

శా. క్షీరాన్నంబును జున్ను మేల్మి ఫలము ల్చిత్రాన్నము న్శస్త పా
ల్పూరీ ల్పూరణభక్ష్యముల్ ఘృతనదు ల్పొంగారు శాల్యన్నము
న్నీరంబు ల్మఱునాఁటి ఉపకడఁ జేర్మి న్విప్రసంతర్పణం
దోరంబై కనుపట్ట ద్వాదశిని సంతోషంబు దీపింపఁగన్. 7

శా. ఉర్వీజానియుఁ బారణం జలుపఁగా నుద్యుక్తుఁడై యున్నఁడం
దుర్వాసుండు భుజింప వత్తు నని లోడ్తో నేగె స్నానంబుకై
యుర్వీదేవునిరాకఁ గోరుచు నృపుం డుండె న్భయోత్కంఠుఁడై
సర్వంబు న్గనజొచ్చె ద్వాదశి మనస్సంకోచ ముప్పొంగఁగన్. 8

శా. ఓహో, పండితులార! శాస్త్రనియమం బూహింపుఁడీ ద్వాదశి
న్వాహాటం బగుపారణావిధికి విప్రస్వామి కోపించి నన్
ద్రోహీ యంచు శపించు మానిన వ్రతద్రోహం బగున్ ధర్మనం
దేహంబు న్విడఁదీసి తెల్పుఁ డని ధాత్రీభర్త ప్రార్థించినన్. 9

క. అప్పుడు విద్వన్నికరము
చెప్పెను శ్రీపాదతీర్థసేవను దోషం
బుప్పతిల దనుచు నృపుఁ డా
చొప్పు న్భజియించెఁ దాపసుండు న్వచ్చెన్. 10

అతిథిని గాంచి లేచి వినయంబున మ్రొక్కుచు నంబరీషు న్గ
హుతవహునట్లు మండిపడి హుంకృతితోఁ గను లెఱ్ఱచేసి నీ
వ్రత మన నెంత న న్విలిచి వంచన నెంగిలిగూడు పెట్టెదే
హాత మొనరింతు నిన్నని దురాగ్రహుఁడై ముని భీకరాకృతిన్. 11

శా. కాలాహిప్రభ లీను పెంజడ దిశ ల్లంఘింప దోశ్శక్తితో
నేల న్గొట్టిన నార్పు టెల్లు లొదవ న్నింగి న్విడంబించుచు
న్వాలోగ్రాయుధహస్త కృత్య యెదురై శుంభద్గతిం దాఁకె ఖ
ర్వాలానంబునఁ గట్టువడ్డగజ మయ్యె న్రేఁడు శాంతాత్ముఁడై. 12

మ. హరియాజ్ఞ న్వరచక్రరాజము మహాహంకారకృత్య న్వెసం
దఱిగె న్మూర్తము స్పష్టపుంక్తి ద్రుఞ్చే దిక్కోటి దృ
ష్టి రవం తేనియు లేక యమ్మునివరు న్వేధింపఁగా నెంచుచు
న్నఱుమాడ న్జైల రేఁగి వెంటఁ బడిన న్గాచ్చె న్మునీంద్రుం డెదన్.

శా. సక్రోధోన్నత వహ్నికీల లెగయ న్సర్వంకష ప్రజ్ఞలోఁ
జక్రం బప్పు డనేకచిత్రగతుల న్సంచారముం జేయుచు
న్వక్రోక్తు ల్గలమౌనిపుంగవుని గర్వం బొల్లఁబోవ న్దిశా
చక్రం బెల్ల వడంకఁ జేసె సుర లాశ్చర్యంబునం జూడఁగన్. 14

మ. కలఁగం బాఱును దాఱు ఱిచ్చవడు మైకంపింప వెన్వెన్క నై
నిలుచుం బోరఁ దలఁచు నొంచు ననుచు న్నిర్భిన్నచిత్తంబులోఁ
దల పంకించును దాళఁజాల నను నాతప్పేమి రక్షింప నీ
యిలపై నెవ్వరు లేరె యంచు ముని పెల్లేడ్చు న్దెస ల్జూచుచున్.

క. ఈ తాపము సైరింపఁగ
నేతీరున నేర్తు నంచు నిలఁ గాలూన
న్భీతిఁ గొని డాఁగఁ జనె ముని
పాతాళంబునకు వెంటఁ బడెఁ జక్రంబున్. 16

ఉ. వెనుకం జూచి దిగు ల్గడలొ్కనఁగ విస్వీధి న్వెస న్బ్రాఁటి య
మ్ముని దేవేశ్వర కావవే యనినఁ జేమోడ్పు న్సమర్పించి నే

ననఁగా నెంత సుదర్శనంబునకు మా ఱాడ న్సమర్థుండనే
యనిన న్బ్రహ్మపురంబుఁ జేరఁ జని నెయ్యం బొప్పఁగా నిట్లనున్.

మ. అనలార్చు ల్వెదచల్లెఁ జక్ర మకటా యబ్జోద్భవా సత్కృపన్
మనుపం జిత్తములోఁ దలంపఁగదవే మన్నింప రావే యన
న్ననుఁ బుట్టించినవానిమాటఁ గడవ న్నాచేతఁ గా దంచుఁ బ
ల్కనఁ గైలాసనగంబుఁ జేరి ముని భక్తిం గాంచె సర్వేశ్వరున్. 18

శా. సర్పంబు న్గరుడుండు వోలె నను నీచక్రంబు గారించుచుం
గార్పణ్యంబున వచ్చుచున్న యది సత్కారుణ్యరత్నాకరా
యూర్పైన న్వడనీక మంట లిడె నయ్యో ప్రాణము న్నిల్పరా
కర్పూరాధిక కీర్తి భాస్వర! యన న్గంజోదరాప్తుం డనున్. 19

శా. ఈచక్రంబు త్రిశూల మేనును రమాధీశుండు శక్తిద్వయి
న్భూచక్రావనతత్పరత్వమున సంభూతంబులం జేయఁగా
వీచీలాస్యజలోరుదేశమున నవ్విష్ణ్వాయుధం బత్తఱి
న్నాచేఁ జిక్కె మదాయుధంబు చనియె న్నారాయణుం జేరఁగన్.

క. విను మచ్ఛక్తి జనించియు,
జనార్దనాధీన మగుటఁ జక్రము శాంతిం
గొన దవ్వైకుంఠుని గొ
ల్వ నేగు మనె శూలి ముని కలంగుచుఁ జనియెన్. 21

ఉ. కని తత్పాదతలంబున న్బడి జగత్కల్యాణ సంపత్కరా
మును నీభక్తుని దూఱి దానికి ఫలమ్ముం గంటి నే నయ్యయో
తనువెల్ల న్వడఁకంగఁ జొచ్చె నకటా తాపంబు నొందించె నీ
ఘనచక్రాగ్ని మరల్పవే యనిన భక్తశ్రీకరుం డిట్లనున్. 22

ఉ. పుత్రయుతుండు బంధు జనపూజ్యుఁడు బ్రాహ్మణభక్తుఁ డుత్తమ
క్షత్రియుఁ డార్యసమ్మతుఁడు శాత్రవకుంజర సింహమూర్తి తా
పత్రయదూరుఁ డాదిజనపాలచరిత్రుఁడు తత్త్వవేది స
త్పాత్రుఁడు సత్కృతజ్ఞుఁడు నపాత్రుఁడె నీకు వధింప నర్హుఁడే? 23

క. బ్రతుకు వలతేని సత్వ
స్థితిం బ్రబలు నంబరీషు శ్రీసత్కరుణ
న్నతిఁ జేయ నేగు మనె హరి
యతండుఁ జను దెంచి దీనుఁడై భూస్థలికిన్. 24

మ. అనలజ్వాలలతో వడిం దఱుముచుం డైవచ్చుచక్రంబుతోఁ
బెనుబాము ల్వడి శోష లుప్పతిలఁ బ్రస్వేదాంకురశ్రేణితో
ననయంబు న్నుదలేని త్రిప్పటను వ్రయ్యల్వారు నెమ్మేనుతో
ముని మ్రొక్కన్నని యంబరీషుఁడు కరంబు ల్మోడ్చి సద్భక్తుఁడై.

చ. హరిని భజింతు నేని యనృతాదరణంబు నెఱుంగ నేని భూ
సురులను గొల్తు నేని మధుసూదనచక్రము విప్రరక్షకై
కరుణ వహించుఁగాక యనెఁ గ్రక్కున శాంతిఁ గనె న్సుదర్శనం
బరుదుగ నంబరీషుఁ గొనియాడె మునీంద్రుఁడు హర్షచిత్తుఁడై. 26

క. కార్తిక శుక్లద్వాదశి
మూర్తీభావంబు నొందెఁ బూర్ణవ్రతుఁడై
కీర్తిఖని యతిథిపూజ
న్వర్తించి భుజించి విష్ణుభక్తిఁ జెలంగెన్. 27



శ్రీ సత్కథామఞ్జరి

గజేంద్ర చరిత్రము.



క. శ్రీనారాయణ భక్తి
ధ్యానపరావశాత్ముఁ డైనద్రవిడేశ్వరునిఁ
గానఁ జని యగస్త్యుఁడు స
న్మాన మొనర్పమికిఁ గనలి మత్సరమతి యై. 1

శా. ఔరా రాజ్యమదాంధకారగరిమం బత్యద్భుతం బయ్యె ని
ద్రారాజన్ముఖు నట్లు మ మ్మెఱుఁగ వింద్రద్యుమ్నభూపాల ఘో
రారణ్యోరు విహారమత్తగజ దేహప్రాప్తిచే విప్రవా
క్సారంబుం జవి గాంతుగా కని యథేచ్ఛన్ముని పోయె న్వెసన్.

ఉ. కన్నులు విప్పి నద్దెసలుఁ గన్గొని సంయమి కన్మొఱంగ నం
చన్నర నాథమౌళి వినయంబు భయంబుఁ బెనంగొనంగ ము
న్నున్న తెఱంగున న్సుభటవీరులతో నృపకోటితోఁ ద్రికూ
టోన్నత పర్వతాగ్రముల నుత్తమజాతిగజప్రసూతుఁ డై. 3

. నును పైనముద్దుమేను నాయాఱముగఁ దాల్చి
పుడమిపైఁ గాలూఁపి నడువ నేర్చె
లేఁతతుండము చాఁచి లేఁగొమ్మ లొకకొన్ని
విఱిచి నమలునట్టి వెరవు నేర్చె

గుజ్జు మావులక్రింద గున్న యేనుఁగులతోఁ
గ్రొత్త యాటల నాడుకొనఁగ నేర్చెఁ
గొలఁకుల నీ రెల్లఁ గలఁకలు గావించి
తమ్మితూండ్లు పెకల్చుతలఁపు నేర్చెఁ
గొండలకుఁ బ్రాఁకి తిరుగాడుకోర్కె నేర్చె
జంతువులఁ జీల్చి చెండాడుసరణి నేర్చె
మ్రాకులెల్లను జలరేఁగి మట్ట నేర్చె
సొగసులకు మిన్న యాముటేనుఁగులగున్న. 4

మ. మోదార్హం బగుబాల్య మిట్లు జరుగన్ భోగార్హమౌ యౌవన
ప్రాదుర్భావము నొంది హస్తిచయ సామ్రాజ్యాభిషేకోత్సవం
బొదగ్రేశ గజేంద్రులన్ గెలిచి ప్రఖ్యాతి న్గజేంద్రాఖ్య సం
పాదించె న్విహరించె నక్కరి జలప్రాంతోరు కాంతారముల్. 5

శా. దశకోటిద్విపసేవ్యుఁ డౌచును గజేంద్రస్వామి భూమీధ్రతా
దృశస్థైర్యుం డలబంభరాతిథిగణప్రీత్యర్థదానాంబుసి
క్తశరీరోరు సుగంధలిప్తనవ శృంగారాఢ్య దిగ్భామినీ
విశదప్రాభవ మొప్ప స్వారి వెడలెన్ భీమాటవీ సీమలన్. 6

ఉ. వొక్కస న్మైనచీఁకటుల వెల్లిఁ గనుంగొనుఁ డంచుఁ గావు కా
వొక్కటు కొండ లెల్ల గుమి యై నివసించెను జూడుఁ డంచుఁ గా
వొక్కడి మేఘమాలిక లహీనగతి న్భువిఁ బ్రాఁకె నంచుఁ గా
వొక్కరియూథ మంచును సురావళి కాంచుఁ గ్రమక్రమంబుగన్. 7

మ. వీరాకారముఁ దాల్చి మత్తగజము ల్వీథీ నీక్షించి ఘీం
కారంబు ల్పచరించునప్పుడు భయక్రాంతంబులై గహ్వర

గుజ్జుమావులక్రింద గున్న యేనుఁగులతోఁ
గొత్త యాటల నాడుకొనఁగ నేర్చెఁ
గొలఁకుల నీ రెల్లఁ గలఁకలు గావించి
తమ్మితూండ్లు పెకల్చుతలఁపు నేర్చెఁ
గొండలకుఁ బ్రాఁకి తిరుగాడుకోర్కె నేర్చె
జంతువులఁ జీల్చి చెండాడుసరణి నేర్చె
మ్రాకు లెల్లను జెలరేఁగి మట్ట నేర్చె
సొగసులకు మిన్న యామొటేనుఁగులగున్న. 4

శా. మోదార్హం బగుబాల్య మిట్లు జరుగన్ భోగార్హమౌ యౌవన
ప్రాదుర్భావము నొంది హస్తిచయ సామ్రాజ్యాభిషేకోత్సవం
బై దిగ్దేశగజేంద్రులన్ గెలిచి ప్రఖ్యాతి న్గజేంద్రాఖ్య సం
పాదించె న్విహరించె నక్కరి జలప్రాంతోరు కాంతారముల్. 5

మ. దశకోటిద్విపసేవ్యుఁ డౌచును గజేంద్రస్వామి భూమీధ్రితా
దృశధైర్యుం డలబంభరాతిథిగణప్రీత్యర్థదానాంబుసి
క్తశరీరోరు సుగంధలిప్తనవ శృంగారాఢ్య దిగ్భామినీ
విశదప్రాభవ మొప్ప స్వైరి వెడలెన్ భీమాటవీ సీమలన్. 6

ఉ. వెక్కస మైనచీఁకటులవెల్లిఁ గనుంగొనుఁ డంచుఁ గావుకా
వక్కట కొండ లెల్ల గుమి యై నివసించెను జూడుఁ డంచుఁ గా
నెక్కుడి మేఘమాలిక లహీనగతి న్భువిఁ బ్రాఁకె నంచుఁ గా
వక్కరియూథ మంచును సురావళి కాంచుఁ గ్రమక్రమంబుగన్. 7

శా. వీరాకారముఁ దాల్చి మత్తగజము ల్వీన్వీథి నీక్షించి ఘీం
కారంబు ల్పచరించునప్పుడు భయక్రాంతంబు లై గహ్వర

ద్వారవార్త్రితము లోకఱ్పెట్ట మొరయ న్వారాహశార్దూలజి
ద్భేరుండోరగ సింహ రాజచమరీబృందంబు బిట్టులెఱడున్. 8

క. వనఖేల నావివశతన్
వనేభసామ్రాట్టు త్రోవఁ బాసి పిపాస
న్వనగజములతో సరసీ
వనంబునకు వెడలెఁ బుడమి వడఁక న్నడఁకన్. 9

చ. కనె గజరాజు నవ్యశుభ కాంచన పద్మసుగంధ గౌరవం
బును మధుప ప్రమోదపరిపూరిత గాన విలాసమేదురం
బును గలహంసికానికర భాసిత నాట్యకలాపబంధురం
బును హృదయప్రియంబు ననయంబు నొసంగుసరోవరం బటన్

ఉ. పెన్నిధిఁ గన్న పేదవలెఁ బ్రీతి సరస్సున నీఁదులాడుచు
న్మన్నన నీరుఁ గ్రోలి కరమండలిఁ బీలిచి చల్లులాడుచుం
గొన్నిసరోజనాళము లకుంఠితలీలఁ బెకల్చి మెచ్చుచుం
జెన్నలరార నాడె నలసింధురరాజు కరేణుపఙ్క్తితోన్. 11

శా. నీరం బెల్లఁ గలంచుట న్సరసిలో నిద్రించునక్రంబు దు
ర్వారక్రోధవిఘూర్ణమాన యగుచు న్వాలంబు నల్లార్చుచుం
గ్రూరోగ్రానలకీల లుప్పతిల దిక్కుల్గంప మొంద న్మహా
ధీరుం డైనకరీంద్రుపూర్వపద మర్థి న్బట్టె దంష్ట్రాళిచేన్. 12

. ఇటు నటుఁ జూచి కొంకక మదేభము గ్రాహముగా నెఱింగి హృ
త్స్ఫుట మవియంగ నేయుటయు ముందటిపట్టు నొకింత వీడఁ ద
త్త్రటమున కీడ్చె నమ్మొసలి దారుణభంగి మరల్చె దిక్కరు
లకటకట నొంద జెచ్చవడఁగా దుర మద్భుత మయ్యె నత్తఱిన్.

క. జలచరవనేచరంబులు
లాలంగక గ్రహంబు లనికిఁ దొడరినభంగిన్
నిలిచి చలింపక బిరుసై
బలిష్ఠత న్మెఱసె నుగ్రభండన పరతన్. 14

చ. గుభగుభ నాద ముప్పతిలఁ గ్రూరవిహార్చులు మింట నంటఁగా
నభమునఁ బక్షులు న్బెదరి నల్గడల న్పరువెత్తు నట్లుగా
నిభములు తల్లడిల్లఁగ నహీనరణోత్సవ ముల్లసిల్లఁగా
రభస మెలర్ప నమ్మొసలి రౌద్రవిలాస మొనర్చె నత్తఱిన్. 15

శా. నిర్వేదం బొదవం గరేణువులు దుర్నీతాత్ము ఖండింపఁగా
నుర్వీజప్రతతు ల్పెకల్చి యిడ నత్యుత్సాహి యై హస్తస
ద్గర్వాఖర్వపరాక్రమోగ్రగుఁ డగుచున్ గ్రాహంబు నో నేసె న
య్యుర్వీజావళి చూర్ణమై చనెఁ దదీయోగ్రాసివాలోద్ధతిన్. 16

మ. మఱియు న్బోరిరి నిప్పుక ల్గురియ సామర్థ్యంబు లుప్పొంగఁ ద్రి
క్కిఱియుం గాటు లొడళ్లఁ దూల నమరు ల్గీర్తింప నశ్రాంతమున్
దఱుమై వాలకరప్రహారములు చిత్తస్థైర్య మూటాడఁగా
నెఱకు ల్గ్రాఁడఁగ నక్రనాగములు నిర్నిద్ర న్సహస్రాబ్దముల్. 17

చ. సలిలనివాస మా మొసలి సత్వసమగ్రతఁ గాంచి మించె భూ
స్థలి విహరించుచుండ బలు సామజరాజము మేఁత లేక బి
ట్టలమట నొంది డిందుపడి హా ననుఁ బ్రోవ సమర్థు లెవ్వరో
బలము చలంబుఁ బ్రాణములుఁ బాయునాకో యనుభీతి నిట్లనున్.

మ. అకటా పట్టును వీడ దొల్లదు మదీయాభీలయుద్ధంబుచే
నొకవేళ న్విడెనో మఱింత వడిగా నుంకించిపట్టుం గటో

రకరాశావృత దంత ఘట్టనము నోర్వన్వచ్చునే శ్రీహరీ
వికట గ్రాహమదోద్ధతి న్ధనుమవే వీక్షించి రక్షింపవే 19

శా. రక్తస్రావముచే బలం బెడలె నుగ్రగ్రాహ దంష్ట్రాళి ని
ర్ముక్తింగాంచు టెఁ కెన్నఁడో యెగయఁజిమ్ముం జ్జిల్చి చెండాడు నా
శక్తి న్వెమ్మొనరించు నాంచు నకటా సర్వేశ్వరా కావరా
భక్తారాధన తత్పరా శరణు మద్బాధ న్నివారింపరా. 20

మ. చెదరెన్ హృద్గతధైర్యసంపద నశించెం దాల్మి పెన్బ్రతిచేఁ
బదము ల్బొట్టిలఁ జొచ్చె నంగములు నొవ్వ న్నాగడున్ దప్పి బి
ట్టొదవు న్బాధల కోర్వఁజాల నిఁక నయ్యో దిక్కు నీవే కదే
గదలోడ న్మొసలి న్వధింపఁ గదవే కావంగదే రాఁగదే. 21

శా. ఈపాపం డిఁక నోర్వఁజాలఁ డని నీకెవ్వారలుం దెల్పరో
కాపాడంగఁ దలంపు లేక యకటా కారుణ్యముం జూపవో
నాపాపంబు ఫలించి నీమనసులోన న్నాటవో నామొఱల్
కోపంబో తలపోయఁజాల నిఁక నయ్యో ప్రాణము ల్నిల్పవే. 22

మ. అదె మ్రోసె న్వరపాంచజన్య మని యత్యాసక్తి నాలించు న
ల్లదె దేవావళి గొల్వ వచ్చె నని దివ్యానందముం జెందు న
ల్లదె పక్షీంద్రవిమానరాజ మని పేరాస న్నిరూపించు న
ల్లదె వీతెంచుచు నుండె విష్ణుఁ డని నెయ్యం బొప్ప వీక్షించు దున్.

అమ్మద్గుం డెటు దిక్కుఁ గానక మొఱో యంచు న్విలాపించు నా
దమ్మున్ శ్రీహరి యాలకించి దృఢచిత్తం బుత్తలం బొందఁ జ
క్ర స్మేనిం గొను వేళ లేక తనప్రకర్ణ లక్ష్మి నూతో న్నెత్తరీ
యమ్ము న్వీడక యేగుచుండె సతి చేలాకర్షణ న్దోడరాన్. 24

చ. హరి యిటు లేగుచుండుటయు నద్భుత మొందుచు దేవతాళి త
త్పరికరము ల్వెస న్గొనుచు భక్తిమెయిం జనుదేర దుఃఖని
ర్భరహృదయంబు గల్గు నలభద్రగజంబును బ్రోవనెంచి ని
ష్ఠురతర ఘోరనక్రముకఠోరత మాన్ప సరస్తటి న్గనెన్. 25

ఉ. భీకర మైనచక్రము గుభిల్లున నీరము సొచ్చి గ్రాహము
న్వీఁక నడల్చి తచ్ఛిరము వ్రేటుగొనె న్జయశంఖ మొత్తి ల
క్ష్మీకరుఁ డగ్గజేంద్రుని స్పృశించుట నెప్పటిభాతి నొంది దే
వా కరుణానిధీ యనుచు భక్తి నుతించెను బంధుయుక్తుఁడై. 26

శా. గ్రాహం బప్పటిమేను వీడి నిజశృంగారంబుతో భక్తితో
నూహూనామకుఁడై హరి న్బొగడుచో నుప్పొంగి దేవౌఘ మో
హోహో దేవలశాపమోక్షణమె నా నొప్పె న్మహావిష్ణువు
న్మాహాత్మ్యం బిటు చూపి కన్మఱఁగ బ్రహ్మానందసంధాయియై. 27



శ్రీసత్కథామఞ్జరి.

మార్కండేయ చరిత్ర.





క. శ్రీశంకరు నదితిసుతా
రేశనుతు న్వారణాశి యేగి మృకండుం
డాశించి కొలువ దృప్తుం
డై శంభుం డేగుదెంచి యమ్ముని కనియెన్. 1

మ. ముద మొప్పం జిరజీవి మూర్ఖతముఁ డౌపుత్త్రుం గనం గోరెదో
పది యాఱేండ్లతనూజు సర్వసుగుణప్రఖ్యాతు వాంఛించెదో
యెది నీయిష్ట మన మృకండుముని సర్వేశు న్నుతాపూర్ణుఁ డౌ
పది యాఱేండ్లకుమారుఁ గోరికొని సద్భక్తిం జనె న్వీటికిన్. 2

గీ. గర్భవతి యై మరుద్వతీకాంత మంచి
లగ్నమునఁ బుత్త్రకుని గాంచె లక్షణాఢ్యు
వ్యాసఋషి నామకరణంబుఁ జేసె మాను
తెలమి మీఱ మార్కండేయుఁ డితఁ డనఁగ. 3

ఉ. నారదుఁ డేగుదెంచిన మనం బలర న్ముని పుత్త్రుఁ జూపఁ బె
న్గారవ మొప్ప నెత్తికొని కాంచి చిరాయు రుపేత రూప రే
ఖారమణీయుఁ డౌటను మృకండున కత్తఱిఁ గల్లఁ జెప్పి గౌ
రీరమణాజ్ఞ యుం దలఁచి ప్రీతిఁ జనె న్మునిపూజ లందుచున్. 4

అన్నప్రాశనచౌలము
లున్నతి నొనరించి పిదప నుపనయనాదుల్
మన్నన విద్యాభ్యాసము
గన్నకుమారునకు నమ్మృకండుఁ డొనర్చెన్. 5

వేదవిదు ల్మహాత్ములు వివేకధను ల్చనుదెంచువేళఁ ద
త్పాదయుగప్రణామమును భక్తి నొనర్పఁగఁ బంచెఁ బుత్త్రకున్
సాదరులౌచు దీవన లొసంగుచు నేగద రెల్ల రట్టిచో
నారదమౌనిసప్తకము నచ్చటికిం జనుదెంచె నర్మిలిన్. 6

అమ్మౌనీంద్రుఁడు భక్తిపూర్వకముగా నర్చించె వారి న్సుతుం
డమ్మై మ్రొక్కెను మౌను లాఱ్వురను దీర్ఘాయుష్య మస్తంచుఁ బ్రే
మమ్మం జూప వశిష్ఠుఁ డర్పఁగొనమిం బ్రశ్నార్థుఁడై శూలివా
క్యమ్మాశీస్సునకు న్విరోధ మని నెయ్యమ్మొప్ప వాక్రుచ్చినన్. 7

ఆకారణం బెఱుంగుట
నాకశ్యపముఖ్యు లప్పు డన్యోన్యముఖా
లోకనములతో నన్నృతపు
వాకులు పలికితి మటంచు వాంచిరి శిరముల్ 8

అత్తెఱఁ గెల్ల గాంచుచు రయంబునఁ బల్కె వశిష్ఠమౌని యీ
రిత్తవిచార మేటికి విరించికిఁ దెల్పుద మంచు మౌను ల
య్యుత్తమబాలకున్ సరసిజోద్భవుసత్సభ మ్రొక్కఁ నంపఁ దాఁ
జిత్త మెలర్ప నిచ్చెఁ జిరజీవివి కమ్మని బ్రహ్మ దీవెనన్. 9

కని బ్రహ్మణ్యులు కశ్యపాదులు శిరఃకంపంబు గావింప స
ద్వినయప్రాంజలియై వశిష్ఠముని యీవిప్రాత్మజున్ షోడశా

ప్రనివిష్టాయువుఁ జేసె శూలి యిడె దేవజ్యేష్ఠ దీర్ఘాయుర
స్థని నారార్వ్వరు మాను లీవు నన నయ్యాబ్జోద్భవుం డిట్లనున్. 10

ఉ. తప్పునె బ్రహ్మవాక్యము యథార్థ మటంచును బలుకు వేదముల్
దప్పునె యాదిమానివిదితం బగుసూనృతవాక్యగౌరవం
బిప్పుడు జీవకోటి సృజియించుతలంపునఁ జేసి శూలికిం
దప్పు ఘటించినాఁడ నని తత్పదయుగ్మము నాశ్రయించెదన్. 11

క. అని మార్కండేయుకుమా
రుని గౌఁగిటఁ జేర్చి శంకరుం బ్రార్థింపం
జను మని మూర్ధాఘ్రాణం
బొనరిచి విధి యంపెఁ దండ్రి యున్నెడ కతనిన్. 12

మ. జనకుం గన్గొని భక్తియుక్తుఁ డయి సాష్టాంగంబు గా మ్రొక్కం దం
దనయుం గౌఁగిటఁ జేర్చి ముద్దుఁగొను మూర్ధాఘ్రాణముల్ జేయు నేఁ
డనుచున్ దీవన లిత్తురా యనును విద్యాసాగరుం డైతివే
యను నా నోములపంట రావె యను నత్యంతార్తి మౌనీంద్రుఁడున్.

శా. లోకస్తుత్యులు మీరె ధైర్య మెడలన్ లోలాత్ము లౌటే లోకో
శోకవ్యాకులచిత్తరై జనని యిచ్చో నార్త యౌటే లోకో
నాకుం దెల్పు మటన్న మాని పలుకన్ నాపాప మిట్లుండె దం
డ్రీ, కన్నారఁగ నిన్నుఁ గానక యేరీతిం బ్రవర్తింతురా. 14

క. అని తత్కథ వివరించిన
విని మార్కండేయుఁ డాత్మ వెఱువకఁ దండ్రిం
గని చంద్రజూటుఁ గొల్చెద
ననుజ్ఞఁ దయచేయు మనిన నతఁ డిట్లనియెన్. 15

సీ. తండ్రి నీ వుదయించుతఱిని వ్యాసుఁడు వచ్చి
నామకరణ మిచ్చి ప్రేమ జూపెఁ
బిదప సాముద్రికవేత్త లై పూర్ణాయు
వును గాంతు వని దేవముని వచించెఁ
దరువాత యోగవిద్యాపారగులు విప్రు
లెల్లరు దీవించి రుల్ల మలరఁ
మఱియు సప్తర్షిసన్మానితుండై పద్మ
జుఁడును నాత్మ నాయువు నిడ దలంచెఁ
నిశ్చయముని భక్తి చేయ నీ కిచ్చు వాఁడ మెఁ
గౌతమీతీర్థ మభిమతప్రీతికరము
చేయుము తపంబు నిష్టార్థసిద్ధిఁ గోరి
యనుచు నాం వురుమనె మౌని తనయుఁ గాంచి. 16

ఉ. అగ్గలమైన శోకమున నమ్మునిపత్నియుఁ దాను పుత్రకుణ్
డగ్గఱి కౌగలించి యకటా నిను బాసి భరించు టెట్లొకో
యగ్గిరిజేశుసత్కరుణ నంది మముం గనవచ్చు టెన్నఁడో
యొగ్గతి నోర్చువారము మహీస్థలి నంచుఁ గలంగి రత్తఱిన్. 17

ఉ. తల్లికిఁ దండ్రికిన్ దగువిధంబున ధైర్యముఁ జెప్పి పుత్రకుం
డెల్లరు మెచ్చ గౌతమికి నేగి జలంబుల నాడి వేడ్క భా
సిల్ల శివప్రతిష్ఠ నటఁ జేసి త్రికాలములందు భక్తి ను
త్ఫుల్లసరోజపత్రములఁ బూజ నొనర్చె నభీష్టసిద్ధికై. 18

క. కాలం బాసన్నం బగుట
కైలాసనగంబు నకు మృకండుసుతునకై

ఫాలాక్షుఁ గాంచ నేఁగి కృ
పాలోలుం డైనబ్రహ్మ ప్రస్తుతిజేసెన్. 19

ఉ. దానికి మెచ్చి యీశ్వరుఁడు తామరచూలికి ధైర్య మిచ్చి స
న్మానపుదృష్టితో ననిచె మానికుమారునిగండమాటచేఁ
దానె చనెన్ యముండు నుచితస్థితిమీఱఁ బ్రభాతపూజలన్
భూనుతనిశ్చలత్వమునఁ బొల్చెఁ గుమారుఁడు భక్తియుక్తుఁడై. 20

మ. కని ధర్మప్రభుఁ డవ్వికారరహితుం గాలంబు నాసన్న మ
య్యెను ర మ్మంచును బిల్వ నర్భకుఁడు సర్వేశార్చనాబుద్ధితో
విన నట్లూరక యుండెగాలుఁ డను నో విప్రాత్మజా పూజ చా
లును రారమ్మనె బాలుఁ డీశ్వర! దయాళూ!! యంచుఁ బ్రార్థింపగన్.

చ. పెడచెవిఁ బెట్టిదే పలుకుభీతి జనించెనె కాల మైనచో
గడువఁగ వచ్చునే విధిని గ్రిక్కుఱనఁ బట్టెదఁ గాక నిన్నుఁ బో
విడతునె యీశ్వరార్చనము వేగ విసర్జనఁ జేయు మంచుఁ బే
రడలు జనింపఁ జేయుప్రళయాంతకులో మునిపుత్రుఁ డిట్లనున్.

క. ఈచంద్రార్ధమకుటపూ
జాచరణ మొనర్చునన్ను నవమతిఁ బట్టన్
నీచేత నగునె యనుచున్
వాచాగాంభీర్యసరణి వాక్రుచ్చుటయున్. 23

చ. పెటపెట పండ్లు గీటి తనభీకరరూపముఁ బెంచి యష్టది
క్తటములు కంప మొంద ఘనదండము పాశము నై నమర్చి నిం.
ద్మటి నుపసంహరించెద మదించితె యంచుఁ గరాళవక్త్రుఁ డై
యట నిలువన్ భయం బొదువ నర్భకుఁ డిట్లని వేఁడె నీశ్వరున్

ఉ. ఓనయనాకరా! విడువ నోపను ద్వచ్చరణద్వయార్చనన్
ధీనపాంశహాస్తుఁడు వివేకవిదూరుఁ డదల్పఁ జొచ్చెదన్
హాఁడ తేనిదుఃఖముల నందెదరో తలిదండ్రు లీశ్వరా!
సాకవె యంచుఁ బాలకుఁడు చక్కఁగ గౌఁగిటఁ జేర్చె శ్రీశివున్.

శా. వీక్షన్ సర్వయుగాంతకుండు ప్రళయోద్దీప్తార్కచండంబునన్
వక్షత్వంబునఁ గాలపాశ మిడి నిర్ధాక్షిణ్యుఁడై యర్భకున్
వక్షద్వేషయుతంబుగా దిగిచినన్ దర్పోజ్వలాకారుఁడై
వక్షఃసాటన మాచరించె శివుఁ డవ్వైవశ్వతుం డీల్గఁగన్. 26

సీ. సురదుందుభులు మ్రోయ సుమములు వర్షింప
నమరలోకస్తుతుల్ తుముల మయ్యె
నపుడు మార్కండేయుఁ డంజలిబద్ధుఁడై
పరమేశు వినుతించి వరము వేఁడె
సప్తకల్పాయుఃప్రశస్తి శంకరుఁ డిచ్చె
బ్రహ్మర్షిపట్టంబు బ్రహ్మకతనఁ
మునిసుతుం డాశ్రమంబునఁ దల్లిదండ్రులఁ
గని మ్రొక్కి సంతోషవనధిఁ దేల్చె

గీ. నిట్లు యమునిఁ బ్రోచె మృత్యుంజయుండు
నీనసుండు మార్కండేయ మౌనివరుఁడు
పితృహితుఁడు సత్యసంధుండు వేదరతుఁడు
లోకవినుత మహర్షిసుశ్లోకుఁ డయ్యె. 27



శ్రీసత్కథామఞ్జరి.

కుచేలచరిత్రము.



క. శ్రీరామకృష్ణసఖుఁడై
నేరిచె సాందీపునొద్ద నిఖిలాగమముల్
ధీరుఁడు కుచేల విప్రుఁడు
దారుఁడు గురుతుల్యుఁ డిల సుదామఖ్యాతిన్. 1

మ. తనపెద్ద ల్గడియించుమాన్యముల విత్తంబు న్మహామేరువుం
గని నర్జించి కుటుంబరక్షణ నొగిన్సాధించువాఁ డెన్నఁడున్
ధనకాంక్షం బరు వేఁడఁ బోక నిజవిద్యాగౌరవం బొప్ప స
జ్జను లెల్ల న్వినుతింప సద్గుణగణైశ్వర్యోన్నతిం జేకొనెన్. 2

శా. ప్రాతఃస్నానము సంధ్యయుం జపము నిర్వర్తించి హృద్వీథి స
ర్వాతీతుం బరమేశ్వరుం బరము సర్వాధారభూతుం జగ
న్నేతన్ శ్రీరమణీమనోరమణు నన్నీలాంబుదాంగుం గొల్చునుం
బ్రీతిం ధర్మసతీలలామ గొలువం బెంపొందె నాతం డిలన్. 3

ఉ. ఆత్మజు లష్టపుత్రధనము ల్తనుపల్కు నతిక్రమించి శాం
తాత్ముని కిర్వదొక్కరు జయంతసముల్జనియించి సర్వజీ
వాత్మకుఁడైన శౌరికృప నంచితలీలల నొప్పుచుండి ర
ధ్యాత్మవిదుం డతండును ప్రియంబునఁ జెందుచునుండె నాదటన్.

ఉ. ముచ్చట బాలకుల్గనులముందట నాడుచుఁ బల్కెదం తను
న్వచ్చిన సంతసం బొదవ వారికి నన్నముఁ గూరగాయలు

న్బచ్చడు లూరగాయలును భక్ష్యములుం గలమాన్నము న్గడు
న్మచ్చిక మీఱఁ బెట్టి గరిమంబునఁ బెంచెను గొన్ని నాళ్లొగిన్. 5

క. కూనలు పెరిఁగినఁ గుండయుఁ
దానయి పెరుఁగు ననుసామెత నిజం బనగా
నానాఁటఁ బెరుఁగు బాలుర
తోనవధాన్యావసరము తోరం బయ్యెన్. 6

మ. నెలకూన ల్పసివాండ్రు వీరి నకటా నే నెట్లు పోషింతునో
చలుదు ల్పెట్టుట కైనఁ జాల దిపు డీసంవత్సరగ్రాస మ
న్పలుకు ల్భామిని పల్కఁ బక్కున నగ న్బద్మాక్షభక్తుండు జీ
వులఁ బుట్టించినవాఁడు పూరి నిడునే పొమ్మంచు నూహించుచున్.

ఉ. ఉప్పును బప్పు నిండుకొనె నూరక బాలకు లేడ్తు రంచుఁ దా
నప్పులు చేసి పెట్టె సరి యయ్యెను బియ్యముఁ గూడ నట్టిచో
నెప్పుడు నిల్లె వచ్చు నిక నెన్నఁడు తీర్చు నటంచు సాటివా
రొప్పక యుండి రప్పుడఁగ నుత్తమ రైయెనకుచేలుపత్నికిన్. 8

శా. అమ్మా పప్పులు దెచ్చిపెట్టు మనువా రాఁకొన్నవా రేడ్చువా
రిమ్మీ బొమ్మల నాడుకొందు మనువా రె ల్లెగుమన్నావు మా
తమ్ము న్బాలిడి నిద్రపుచ్చు మని చెంత న్నిల్చువా రెత్తికో
రమ్మీ యం చెగఁబ్రాఁకువారు నయి రారామణిం బుత్రికల్. 9

శా. ఈరీతి న్సతి యోర్పుతోఁ గడపె నయ్యె డప్డు ధాన్యాదులుం
జేర న్వచ్చిన నప్పు దీర్చికొని గంజిం గాచి వడ్డించెఁ గ
న్నీ రొల్కఁ న్సుతులార త్రావుఁ డనుచు న్నిత్యంబు నత్యంతమా
దారిద్ర్యంబున కోర్వలేక తనసంతానంబు నీక్షించుచున్. 10

సీ. పసిబిడ్డఁ డేడ్వంగఁ బ్రక్కలో నెడబిడ్డఁ
డేడ్పించుచుండుఁ బాలి మ్మటంచు
నాఁకొన్నబిడ్డఁ డట్లడల నొక్కం డేడ్చుఁ
బిడికెఁ డన్నముఁ దెచ్చి పెట్టు మనుచు
గంజి ద్రావినబిడ్డ కన్నీ రిడఁగ నొక్కఁ
డడుగును క్షీరాన్న మమ్మ యనుచు
వస్త్రమ్ముల కొకండు వాపోవ నొక్కండు
పోరుపెట్టఁ దొడంగుఁ బొత్తమనుచు
నకట దైనము నిరుపేద లైనవారి
కమితసంతాన మిట్లు లీయంగఁ దగునె
నారుఁ బోసినవాఁ డేల నీరుఁ బోయఁ
డనెడు లోకోక్తి నాచెంత ననృత మగునె. 11

మ. అని కన్నీ రిడుధర్మపత్నికి ముదం బౌనట్లు శ్రీకృష్ణునిం
గనిరా నెంచెఁ గుచేలుఁ డప్పు డడుఁగు ల్గానక న్సమర్పింపుఁ డం
చును జేలంబునఁ గట్టె నామె యతఁ డచ్చో వాసి శ్రీద్వారకం
గని తద్రక్షకుల న్నుతించెఁ దనరాకం గృష్ణుతోఁ దెల్పఁగ౯.

ఉ. వారలు నవ్వికొంచుఁ జని వారిజనాభ కుచేలవిప్రుఁ డీ
ద్వారక కేగుదెంచె మనద్వారముచెంగట నున్నవాఁడు శృం
గార మొకింత లేదు నడికారము సొంపుగలాఁడు మీకుముం
గూరిమిమిత్రుఁ డంచు నిటకుం గొనిరా సెల వౌనె నావుడు౯. 13

చ. పరమకృపం గుచేలు యదుబాలుఁ డెదుర్కొని కౌఁగలించి కే
లక్కరమునఁ బట్టి క్షేమమె సఖా యనుచు న్వరిపాన్పుపై సుఖా

న్వరుసనిడి కూరుచుండెఁ దెరవ ల్గని కొంత తాలంగఁ గన్నులం
బారఁగఁ డ హర్ష భాష్పములతోఁ బులకాంకురము ల్చెలంగఁగన్. 14

మ. తెలివిం జెందినమేనుతోడ హరి నెంతే సమ్మదం బొప్ప భూ
వలయుంబందుచు జితేంద్రియవ్రతపరు ల్వాతాంబుపర్ణాశనుల్
దెలియం జాలని దివ్యతేజ మిది సందేహంబు లేదంచు ని
శ్చలుఁడై కాంచు కుచేలు రాకకతము న్సర్వజ్ఞుఁ డూహించుచున్.

ఉ. చక్కఁగ మేనిపై నిపుడు శల్యము లెన్నఁగ నయ్యె వస్త్రము
[illegible]ంగులం బిగిలి పేలికలై కనుపట్టుచుండె నీ
నెక్కొన మాదరిద్రతను వ్రేఁగడుమానధనుండు వేఁడలేఁ
డక్కట నెచ్చెలిం గనినయంతటనుండి యుజాలి పుట్టెడున్. 16

చ. [illegible]యైన నేరవు గదయ్య సఖా యని మేను రాయుచు
న్మపచినమూట విప్పి కడు ముచ్చటగా నటుకు ల్భుజించుచో
[illegible] యివన న్విసరు నట్టి రమారమణీలలామ మా
[illegible] గోత్రిలకుండ నుడిపె న్పతికేల్తనకేల నాఁపుచున్. 17

ఉ. [illegible] స్వతంత్రమా యనియె నీర్ష్యను సత్య దివేంద్రపుత్రి శ్రీ
[illegible] త్రికాల వేది కనకాంబరుఁ డట్లు కుచేలు చెంత నా
[illegible] పదార్థముం గొని మహేంద్రవిభూతి నొసంగి మార్గొన
[illegible]గ మోక్ష మిచ్చు ననుభీతిఁ బతి న్మరలించె నేఁ డనెన్ .. 18

మ. [illegible] సిరి నెచ్చెలుల్ ద్విజుని బీఠారోహణుం జేసి త
[illegible] తైలముతోడ నంటి కురుల స్నీకాయతో రుద్ది పు
[illegible] గొని మోలలార్చి మృదువస్త్రంబు ల్సమర్పించి క్రొ
[illegible] బూట్టై సరోజనేత్రునికడ న్వెంచేపు గావించినన్. 19

క. రావోయి మిత్రమా యని
మావనితాభర్త రత్నమయభూషణసం
భావితుఁ గావించుచు బల
దేవునిఁ బిలిపింప నతఁ డతిత్వరితగతిన్. 20

ఉ. వచ్చి సరోజనాభుఁ డిడువందన మందుచు మిత్రపుంగవున్
గ్రుచ్చి కవుంగిలించి కనుఁగొంటి సఖా సుదినంబు నేఁ డనె
న్మెచ్చులు గొల్పు భక్ష్యములు మేల్మి రసాన్నములు న్భుజించెఁ దా
నచ్చట వీడెము ల్గొనుచు మువ్వురు మిత్రులు మాటలాడుచున్.

మ. బలదేవుండు వినంగఁ గృష్ణుఁ డలవిప్రగ్రామణిం గాంచి స
త్కులపత్నీమణి సేమమే సుతులు నీకుం గల్గిరే విద్యలం
దెలివిం గాంచిరె బంధు లెల్ల సుఖులే దేశంబు దుర్భిక్షబా
ధలపా ల్గాక చెలంగునే తదధిపుల్ దర్శింతువే నీ వనన్. 22

చ. సకలవిదుండ వీవు త్రిదశస్తవనీయుఁడ వీవు లోకనా
యకుఁడవు నీవెఱుంగవె మహాత్మ దయామయ శ్రీనివేశ నా
సుకృతము కాయ కాచి నినుఁ జూచు నెపంబునఁ బక్వమయ్యె నొం
డొకటియు నీకుఁ దెల్పఁబని యున్నదె యంచుఁ గుచేలుఁ డాడినన్.

ఉ. వెన్నుఁడు పిన్ననవ్వొలయ విప్రునిఁ గన్గొన రాముఁ డిట్లనున్
జిన్నతనంబునం గురుని చెంగట విద్యల నేర్చునాఁడు వి
ద్యోన్నత యాటపాటల సదా ముద మందుట నెన్నికొన్న ని
న్నెన్నఁడు చూతుమా యనుచు నెంచెద మంచు వచించెఁ బ్రీతితోన్.

శా. ఈరీతి న్సుఖ ముండె విప్రుఁ డట లక్ష్మీశేచ్ఛచే దివ్యసౌ
ధారామాదులు వస్త్రభూషణము లత్యర్థధాన్యము ల్గోవ్రజా


గారంబు ల్వారసేవకు ల్గజతురంగవ్రాతము ల్గల్గి శృం
గారోద్భాసి కుచేలగేహ మని పల్కెం జెన్నుమీఱ ధరన్. 25

ఉ. అత్తఱి మిత్రు వీడ్కొలిపి రచ్యుతుఁ డు న్బలభద్రుఁ డు న్సుహృ
త్సత్తములార వత్తు నని సాదరుఁ డై చనుదెంచె వీటికిం
జిత్తము లుల్లసిల్లఁగఁ గుచేలు నెదుర్కొన వచ్చి పుత్రు ల
త్యుత్తమ మైనపత్ని నయనోత్సవముం బచరించి రట్టిచోన్. 26

సీ. ఒకభృత్యుఁ డేతెంచి సకలోపచారము
ల్గావించి మడివల్వఁ గట్ట నిచ్చె
నొకసేవకుఁడు దేవునకు నర్చన మొనర్పఁ
బుష్పగంధాదు లొప్పుగ నమర్చె
నొకపరిచారకుం డొగిఁ బంచభక్ష్యాన్న
మును దెచ్చి తాను వడ్డన యొనర్చె
నొకకింకరుఁడు భక్తియుక్తుఁ డై విరజాజి
వీవన నొప్పుగా విసరఁ జొచ్చె
పుత్రమిత్రకళత్రసంపూర్ణహర్ష
యుక్తుఁ డయి భోజన మొనర్చి యున్నతార్థ
సౌధములఁ గాంచి శ్రీకృష్ణు సంస్తుతించి
ప్రబలె ధరణిఁ గుచేలవిప్రవరుఁడు. 27



శ్రీసత్కథామఞ్జరి.



ప్రహ్లాదచరిత్రము-

శా. శ్రీ లక్ష్మీపతిద్వారపాలురు మునిశ్రేష్ఠాగ్రశాపావృత
త్రైలోక్యప్రళయావహాసురతనుల్ దాల్చి రంధకాయ ల్మహా
వ్యాళాకల్పులు కశ్యపాత్మజులు దుర్వ్యాపారలోలాత్మకుల్
హాళిం బేర్చి రిలన్ హిరణ్యకశిపుం డా కాంచనాక్షుం డొగిన్. 1

ఉ. బాహుబలాఢ్యుఁ డయ్యును దపంబున బ్రహ్మవరంబు లంది ఘో
రాహవభూమి దేవతల నందఱి నోర్చి హిరణ్యనేత్రుఁ డు
త్సాహ మెలర్ప భూగ్రహణతత్పరబుద్ధి ననల్పయజ్ఞవా
రాహ మెదిర్చి యద్దనుజు వ్రచ్చి వసుంధరఁ బ్రోచె నచ్యుతుం డిలన్. 2

చ. అనుజుని నార్తియు న్మరిపరాక్రమము న్విని కోపవహ్నిచే
న్మనమున రోషమూరత ఘుమంఘుమజపంబునఁ దోఁచు మాపన
ద్దనుజవరేణ్యు నగ్రజుఁ డుదగ్రతపంబున వాణిజానుఁ బ్రీ
ణనరుచు నుండె దేవనికరోగ్రవనంబు దహింపు కోరికన్. 3

ఉ. అట్టితఱి న్మహేంద్రుఁడు భయంకరవృత్తిని దాడి వచ్చి త
త్పట్టణము న్వెస న్విడిచి పారఁ దైత్యులఁ జూచి నప్పు డుం
బట్టపురాణి గర్భవతి పాపభయంబును దీర్చి సన్నుతున్
బట్టి పరాభవింపుచు నభంబున నుం గొనిపోవఁ జొచ్చినన్. 4

మ. నను రక్షింప సమర్థుఁ డెవ్వఁడొ సదా నాథా, దయాంభోనిధీ
తను వెల్లన్వడఁకంగఁ జొచ్చె నకటా దైన్యంబు వాటిల్ల నీ

డ్చెను వజ్రాయుధుఁ డయ్యయో, రిపునిచేఁ, జిక్కించితే, హా, విధీ
యని పెల్లేడ్చెను సాధ్వి; నారదుఁడు డాయన్వచ్చి తా నిట్లనున్.

ఉ. దీన పతివ్రతాతిలక దిక్కును గానక యేడ్చుచుండె ని
న్మానినిగర్భజాతుఁ డసమానుఁడు వైష్ణవభక్తుఁ డక్కటా!
స్త్రీనిహతి న్సుకీర్తి చెడు; ధీనిధి వయ్యును నింద గాంచెదే?
మానుము మాను మిప్పునిఁ బ్రమాదము సుమ్మది దేవతాధిపా. 6

చ. అన నతఁ డో మహాత్మ వినుమంతటి దుష్టున కుద్భవించు పు
త్త్రిని దెగటార్పఁ బూనితి హితుం డతఁ డౌట వచించి తీవు మే
లని చనియె న్సతీమణిఁ బ్రియంబునఁ బ్రోవ మునీంద్రుఁ డాశ్రమం
బున నిడి తత్త్వబోధఁ బరిపూర్ణముగా నొనరించి యుంపినన్. 7

ఉ. రాక్షససార్వభౌముఁడు వరంబుల నంది మదించి యాసహ
స్రాక్షముఖామరావళి నిరంతరముం జలపట్టి పోరి త
ద్రక్షితలోకము ల్గొని నిరంకుశవృత్తిని యజ్ఞభోక్త యై
దక్షత మీఱి లోకతతి దగ్ధ మొనర్పఁగఁ జాలి భాసిలెన్. 8

ఉ. సేవ లొనర్చుచుం గఠినశిక్షల కులుకుచుఁ దల్లడిల్లుచు
న్నా వెత వాయు టెన్నడో రమాపతి ప్రోవఁ దలంచు టెన్నడో,
హా, విధి! యంచు దేవగణ మార్తిని జెంద భవిష్య దర్థము
శ్రీ వెలయ న్నభస్స్థలి వచించెఁ; దథాస్తని దేవతాళియున్. 9

క. గర్భస్థుఁ డైన నాఁడు పు
నర్భవ రహితంబు లయిన నారదువాక్కుల్
నిర్భీతి స్మరణ చేయుచు
నర్భకుఁ డుదయించె రాక్షసాగ్రణిసుతుఁ డై. 10

శా. ఆలగ్నంబు శుభగ్రహావళియు శుక్రాచార్యుఁ డీక్షించి గ
క్షోలోకాంతకుఁ డౌ టెఱుంగుటను సంక్షోభిల్లె నాత్మ న్సరల్
మే లంచు న్మద మంది రట్టితతిఁ జేర్మిం బుత్త్రభిక్షాదులం
ద్రైలోక్యప్రజ గాంచెఁ దండ్రి పిలిచెం బ్రహ్లాద యంచు న్సుతున్.

ఉ. మువ్వురు తమ్ము లుద్భవిలి ముచ్చటగాఁ జెనుపొంద నగ్రజుం
డవ్వనజోదరుం దలఁచి యాడుచుఁ బాడుచు నుండెఁ దండ్రి వీఁ
డెవ్విధి శౌర్యసారుఁ డగు నేక్రియ బుద్ధిని గాంచు నంచుఁ దా
నెవ్వగ నొంది విద్యలను నేర్ప నియంచెను శుక్రపుత్త్రులన్. 12

మ. చదివె న్శాస్త్రము లస్త్రశస్త్రసమితి న్సాధించె వేదత్రయిన్
ముద మొప్పం బఠియించె నెయ్యది గురు ల్మోదంబుతోఁ దెల్పి ర
య్యది పె న్వేడ్కఁ గ నప్పగించుఁ గడుఁ బ్రహ్లాదుండు ధీసంపదా
స్పదుఁ డై, తజ్జనకుండు విద్యఁ గను నిచ్చం బిల్వ నంపె న్సుతున్.

చ. గురువులు తోడితెచ్చిరి ముకుందుని బాడుచు నస్సుబాలకుం
గరములఁ గ్రుచ్చి యెత్తి కృపఁ గన్గొని పెంవొడ లందుఁ జేర్చి నే
ర్పరి వనిపించుకొంటె? యొక పద్యము చెప్పుము కన్నతండ్రి నాన్
హరిమయ మెల్లలోకములు నన్యము లే దన దైత్యుఁ డిట్లనున్. 14

శా. ఏ మేమీ, దనుజారివర్ణనలు వీఁ డీరీతి బాగ్రన్నొచ్చె బో
ధామాహాత్మ్యము చూపవచ్చిరె గురు ల్కార్యంబులో నన్న నో
స్వామీ, మా దెస లేదు నేరము భవద్భ్రాత్పాదు లాచార్య చే
ష్టామర్యాదలు చెప్పినార మని రాచార్యాత్మజు ల్భీతు లై. 15

చ. అమరవిరోధియాజ్ఞ గురు లర్భకుని న్గని సామదానభే
దములను బోధ చేయు కులధర్మము లెన త్రివర్గపక్షముల్

విమతులతోఁ బ్రవలంచును వివేకముతో వరవిష్ణుభక్తితోఁ
క్రమమగు మోక్షమార్గమున గాఢవిరక్తిఁ జెలంగ బాలుఁడున్. 16

సీ. దైత్యారి నెఱబంటుతనము మాననిపుత్త్రుఁ
జంపింతు నని కోఁడు తెంపు చేసె
శూలగదాఖడ్గ కుంభ తక్రరాళితోఁ
గసరుచు మూఁగె రాక్షసచయంబు
బడఁ ద్రొక్కికొనుచు దిగ్భయఘీంకృతులతోడఁ
బొంగుచు వచ్చె నేనుంగుగుంపు
క్రూరవిషార్చు లుకుక్కనఁ గ్రక్కి బుసగొట్టి
వీగుచుఁ జనుదెంచె భోగికులము
విసరె సుడిగాలి హోమాగ్ని వెఱచి మండె
నీరనిధి పొంగ ధర క్రుంగ నేల వడకె
వీరు లభిచార హోమంబు వ్రేల్వఁ జనిరి
భానుఁడు వాలంగ శశి మంచు సోన గురిసె. 17

మ. మఱియు న్మారణకర్మము ల్సలుఁగ రమ్మా దుర్మతీ! యంచు నెం
దెఱు నన్నేట్లు లదల్చి పాట్లిడినఁ జిత్తస్థైర్యుఁడై చొచ్చుచు
న్వెఱువ న్బాలిక శ్రీహరిస్మరణతో న్నగ్రెం గుమారుం డెద
న్వెఱ్ఱెం దైత్యుఁడు పుత్త్రవైరమునకు న్నిర్భీతికిన్ శాంతికిన్. 18

చ. నృపులు గృహస్థు లోకథలు నేర్ప విధించెను దైత్యుఁ డగ్గురు
ల్నిపుణత నేర్పిరో విమతనీతులు పొమ్మని వాడి బాలురం
గృపఁ గని బోధ చేసి హరికి న్నిరభక్తులఁ జేసె బాలుఁ డ
య్యపకృతిఁ దప్పి తండ్రికడ నప్పుకు నిల్చిరి శుక్రపుత్త్రకుల్. 19

క. తేజము వెల్గఁగ రాక్షస
రాజు కనలి కటము లదరఁ బ్రహ్లాద సుతా
తాఁ జెడినకోతి వనముం
బోఁ జెఱిచినయట్లు కులముఁ, బొలియించెదవే ? 20

శా. శస్త్రు, ల్వ్యాఘ్రచయంబు, దిగ్గజతతుల్, న్యస్త్రాస్త్రపంక్తు, ల్విషా
రాత్రంబు, ల్సురదేవయక్షనరతిర్యగ్జాతులు న్వీక్షతుల్
పుత్రా, బ్రహ్మవరప్రభావమున న న్నేకాల్పఁగాఁ జాల రిం
కే త్రోవం గనుగొన్న మత్సములు లేరీ రేడు లోకంబులన్. 21

చ. దనుజవిరోధి మున్ను పినతండ్రి వధించినపాపి వాఁడు నే
నని మొనఁ జంపఁ జూచితి భయంపడి డాఁగెనొ, మునిఁగి విడెనో,
జనకవిరోధి వై సహజశౌర్యము వ మ్మొనరించి వంశవ
ర్ధనపదవిం గలంచుచుఁ గృతఘ్నుఁడ వైతివి దుర్మతి యునెన్. 22

ఉ. వేదవిదుండు సత్త్వగుణవిశ్రుతకీర్తి విరాజితుండు లో
కాదరుఁ డార్యసమ్మతుఁ డహింసృతిమానుఁడు భక్తియోగత
త్త్వాదరుఁ డబ్జనాభనిహితోజ్జ్వలశీలుఁడు బాలుఁ డిట్ల ప్ర
హ్లాదుఁడు తండ్రిఁ జూచి వినయాన్వితుఁ డై పలికెన్ ప్రశస్తులన్. 23

సీ. నేను నీ వనెడియజ్ఞానంబు విడనాడి
చక్కఁగఁ జూడు రాక్షసవతంస
యీభూతసంఘంబు నీదిగ్వితానంబు
నీజీవకోటియు నీజగంబు
నెవ్వాఁడు కల్పించు నెవ్వాఁడు రక్షించు
నెవ్వాఁడు హరియించు నెఱిఁగి యుండు

సనకసనందనాయుచే ఋషులు బ్రహ్మాదులు
నైనపవిత్రస్తోత్రిఁ గాన నేర
సృష్టిబ్రహ్మస్వరూపుఁడౌ హరి ప్రపంచ
మయుఁడగు దీనదయాళుండు నయవిదుండు
నమునఁ దేజరుఁడజేయుండు నద్వితీయుఁ
డనుమానఁ గానియాఁడు ప్రహ్లాదుఁ గని విభుండు. 24

శా. సత్యవ్యాప్తవశుఁడైన చో హరి నయస్తంభంబునం జూపు నే
గిత్యం బేటికి కతండు లేనితఱి నిన్ ఖండింతు నన్పలుకులో
దుర్వారాగ్రకరప్రహార మిడె దైత్యుం డాగ్రహోదగ్రుఁడై
నత్యంతుండగు నృసింహరూపధరుఁడై సాక్షాత్కరించె న్స్వనన్. 25

సీ. బ్రహ్మాండభాండంబు పగిలించుగర్జార
వంబుచే స్తంభంబు వ్రక్కలయ్యెఁ
బాసిరజాలంబు భస్మంబుగావించు
నేత్రాగ్నిచే మిన్ను రాజి మండె
గంభీరనాదఘుర్ఘురోల్లోల మొనరింపు
శ్వాసశాలిచే దిశాచక్ర మదరె
నగ్రజుయాఘంబు దెరలించు దంత సం
ఘట్టనచేఁ బృథ్వి కంప మొందె
నాలస్యమి నదల్చి దైత్యేంద్రు నాడిసి పట్టి
యూరువులఁ జేర్చి నఖకరోగ్రధార
నసువులు వ్రచ్చి ప్రేవుల వ్రక్కలించి
హారములుగా దాల్చె నరసింహుఁ డాగ్రహమున. 26

శా. [illegible]ము నాయఁడయ్యె దివిజుల్ త్వేభంగులన్ వేడినం ;
[illegible] లక్ష్మి ; భక్తుండగు నుతించెం ; బ్రీతుఁడై శాంతుఁడై
[illegible]మాయుతుఁడై మహీరమణుగాఁ జేయించి ప్రహ్లాదునిన్
[illegible]జన్నుఁడై దనప్రజలఁ బ్రోచెం జక్రి సంతుష్టుఁడై. 27



శుద్ధపత్రిక.

—:o:—

పఙ్క్తి.	ఉన్నది.	ఉండవలసినది.
6	షు	ష్ణు
17	మూ	మూఁ
2	సు	సుఁ
4	ము	ముఁ
15	నిఁ	ని
22	ర్చి	ఱ్చి
3	యి	న
	త్రై	త్రైఁ
4	కృ	గృ
12	ల్గుకూ	ల్గు కూ
14	టం జెందిరి	రంగా నది
20	రఁ గృ	ర కృ
5	బోవు	బోవ
15	ముక	ముఁగ
1	చు	చ
12	కష్ణృ	కృష్ణ
14	ల్బొ	ల్పొ
6	చ్చె	చ్చెఁ

10	16	ట్టన	ట్టణ
	17	దెప్ప	దిప్ప
11	15	రిౙ	ఱిౙ
	16	రిౙ	ఱిౙ
12	19	ఫుం	వుం
13	1	్రశి	్రశీ
13	18	క్త్ర	క్త్రము
	19	ష్టే	శే
14	21	్రె	్సై
16	12	తోడు	తోరు
	8	ఫు	వు
21	6	మియు	మి
23	7	కికి	కకు
	13	స్ప	స్పఎ
24	7	ఫు	చు
25	1	ద్యూ్బ	ద్యూ్భ
	4	టిఁ	టి
	12	రి	రు
26	22	నర	నఱ
27	14	్రప	్రబ
	16	ష్టా	ష్తా
28	15	టగా	టిగా

29	6	వేం	వే
	10	ఱ	ల
30	5	నాం	నా
31	14	లంచు	లచు
33	12	ల్పో	ల్లో
35	7	్రమా	్రమాం
38	3	శా్రి	సా్రి
41	8	నారద	నాదట
	21	బం	పం
42	2	స్థ	స్త్రి
	12	గాగి	గాంగి
		నేం	నే
	20	ఊ	అ
43	8	ఢ	ఢం
	14	క్షాగ	క్షాంగి
	19	ష్ట	ష్ఠ
44	21	ట్రై	ప్టై
	13	ఢ	డు
45	6	ర్గా	ర్దా
	7	ష	షి
		గా	గాం
	8	శ్వ	స్వ

47	1	ర	రుఁ
	3	రిఁ	రి
	5	నాఁ	నా
	19	తోఁ	తో
48	14	డుగు	టుకు
49	1	ర	ఞ
	2	ఘా	బా
	9	వేఁ	వే
	13	డ	డఁ
	14	కెఁడు	కెడు
	15	వే	నే
	19	ణు	కు
52	12	ను	చు
	14	రె	ఔ
	16	పు	చు
53	10	త్వ	త్రవ
	16	న్న	న్నఁ
55	6	మూ	మూఁ
	17	ఱు	ఱ
56	22	జె	జెఁ

☞ తక్కుంగల తప్పులు చదువరులు దిద్దుకొనఁ బ్రార్థితులు.



ఏతద్గ్రంథకర్త్రిచే రచియింపఁబడిన గ్రంథములు.

		రు-	అ-	పై.
పూజావిధానము (పాటలు, కీర్తనలు)	...	0	3	6
రా[illegible]శాస్త్రి చరిత్ర (నిర్వచనము)	...	0	3	0
శ్రీ కాళ[illegible]శ్వర కల్యాణోత్సవము (వచనము)	...	0	2	6
శ్రీ విక్టోరియా మహారాజ్ఞీ చరిత్ర- (హిందూ భాషాంతరీకరణముతో)	...	0	4	0
స్యమంతకమణి (ఐదంకముల నాటకము)	...	0	8	0
వసంతర్తు వర్షర్తు వర్ణనము; సుఖము; మనీషాపంచకము; ధూమశకటము; మోతీమహాలు; నక్షత్రశాల (నిర్వచనము)	...	0	2	6
శ్రీ సత్కథామఞ్జరి; మొదటి సంపుటము	...	0	4	0

ప్రతులు వలయువారు,

భువనగిరి కోదండపాణి,

డి॥ రిజస్ట్రారుగారి బస,

కాకినాడ.

అని వ్రాసినఁ బడయ గలరు

[illegible]కూలి కొనువారే భరింపవలయును.